
ఆంధ్రమహిళ



జూన్ 1959

విడిప్రతి : 37 న. పై.



ANDHRA MAHILA

BULLETIN : I JUNE '59.

CONTENTS



Family Planning

TRAINING OF SOCIAL WELFARE WORKERS

The Andhra Mahila Sabha Nursing Home has been selected by the Government of India as one of the three Regional Institutes in India for the training of Family Welfare Workers for Family Planning programme. The first session of the training will commence from the second or third week of July 1959.

Candidates from the states of Madras, Andhra Pradesh, Pondicherry, Mysore and Kerala will be admitted for training.

The training will include instructions in Anatomy & Physiology, Hygiene and Nutrition, Elementary Nursing, Domestic Science, Social Science and Family Planning, to equip the trainees to give advice on family planning and Elementary Nursing, Ante-natal and Post-natal care, technique of Social approach and Community Welfare Work.

The persons to be trained should be of age between 20 - 35 years and should possess at least matriculation or equivalent qualifications. Preference will be given to those who have passed Intermediate examination or are graduates. Applications from married women and widows will be given preference.

The training period will be one year and 50 candidates will be admitted to each course. The trainees will be given a stipend of Rs. 75/- per month for the training period and will be required to give an undertaking to work in the Family Planning Clinics in rural areas for at least three years.

Applications in the prescribed form, which can be obtained from the Secretary, Andhra Mahila Sabha Nursing Home, Adyar, Madras-28 by remitting Re. 1/- by M.O., should reach the Secretary on or before 10-6-1959. Candidates selected should appear for interview at Madras at their own cost.

It is compulsory for the selected candidates to stay in the hostel attached to the Nursing Home during the period of training.

ANDHRA MAHILA SABHA

NURSING HOME & NURSES' TRAINING CENTRE

Statistics for the month of April '59.

OUT-PATIENT REGISTER

No. of Surgical cases treated	95
,, ,, Medical ,, ,,	1,201
,, ,, Ante-natal ,, ,,	374
,, ,, Post-natal ,, ,,	107
,, ,, Dental ,, ,,	29
,, ,, Gynaec ,, ,,	186
,, ,, E.E.N.T. ,, ,,	100
Total No. of New patients	2,092
,, ,, ,, Old patients	3,007
Grand total	5,099

IN-PATIENT MATERNITY REGISTER

No. of Normal deliveries	134
,, ,, Abnormal deliveries	6
,, ,, Ante-natal cases with False Pains	55
,, ,, Ante-natal cases with Toxaemias	10
,, ,, Medical cases treated	60
,, ,, Gynaec ,, ,,	19
,, ,, Post-Natal ,, ,,	2
,, ,, Babies admitted as Lodgers	143
Grand total	429

(Sd.) Dr. K. R. AMBUJA,
R. M. O

(Sd.) Dr. M. PAVANA BAI,
Medical S[illegible]

TRAINING OF AUXILIARY NURSE–MIDWIVES

Women candidates possessing at least III Form qualification with Telugu medium and having completed 17 years but below 30 years, who are desirous of undergoing training in Auxiliary Nurse-Midwife course may apply. Printed application forms can be had from the "Medical Superintendent, Andhra Mahila Sabha Nursing Home, Madras-28", on payment of Re. 1/- by M.O. for a form. Last date for receipt of prescribed Application forms from the applicants is 30-6-1959.

♦ ♦ ♦

Number of candidates admitted for training	...	160
„ „ „ trained & passed	...	101
„ „ „ under training	...	59

HEALTH VISITORS FOR ANDHRA

Twentynine Auxiliary Nurse-Midwives who have successfully completed their training in the Andhra Mahila Sabha Nursing Home have been appointed by the Government of Andhra Pradesh as Health Visitors in the Public Health subordinate service in the scale of Rs. 90-150 and are posted to various Development Blocks in Andhra. Orders to this effect have been passed by the Director of public Health, Government of Andhra Prdesh in his communication R. No. 68536-D6/59 dated the 12th May, 1959.

ISWARI PRASAD DATTATREYA ORTHOPAEDIC CENTRE

Sanction has been received from the Government of India for a grant of Rs.1,34,000/-for the construction of an Orthopaedic Centre in the Andhra Mahila Sabha Nursing Home in Madras. It will be recalled that Shri V. Hanumantha Rao a Trustee of the Andhra Mahila Sabha and his wife Smt. Lakshmi Parvathi have given a donation of Rs. One lakh to the Andhra Mahila Sabha for construction of the Centre in the Nursing Home.

* * *

Five cycles have been received as a gift to the Andhra Mahila Sabha Nursing Home from the UNICEF for the use of Nurse-Midwives under training.

* * *

The construction of Operation Theatre and Surgical Ward in the Nursing Home, for which the Government of Madras have kindly given a grant of Rs. one lakh is being completed, and it is expected to be inaugurated in the month of July, 1959.

* * *

The Trust Board of the Andhra Mahila Sabha has undertaken construction of a second floor in the Nurse's Hostel building to accommodate the Family Planning Trainees. This hostel will be ready for occupation in the month of July, 1959.

* * *

With the aid of a grant from the Ministry of Health, Government of India another building is being constructed in the Nursing Home premises for the Regional Institute for the training of Family Planning Workers.

* * *

The seniors of the sixth and seventh batch of the Nurse-Midwife Trainees will appear for the Final and Elementary Nursing Examinations respectively to be held in July, 1959. Fiftynine students are undergoing training as Auxiliary Nurse-Midwives in the Nursing Home.

ANDHRA MAHILA SABHA

Adult Education for Women—Scheme for Condensed Course of Training

A large number of women workers like Primary School Teachers, Midwifes, Dais, Craft Instructors etc., are required for development programmes undertaken by the Central Social Welfare Board and other Government and non-official agencies. Girls with Middle School or S. S. L. C. qualifications are too young for this kind of work. Women of the age group of 20—35 years possessing requisite qualifications are not available. There is therefore need to give a Condensed Course of Training to the women of this age group, who have leisure to study and who are interested in Social Service, but have no requisite qualification, so that their services can be harnessed for implementing the development programmes. This Condensed Course of training will be of the duration of two to three years and will enable them to attain the minimum educational qualification of E. S. L. C. or Matriculation to enable tnem to undergo a further course of specialised training as Midwives, Gram Sevikas or Craft Instructors etc., and to undertake service in the Community Developments or Social Welfare Projects.

With the aid of a grant sanctioned by the Central Social Welfare Board, the Andhra Mahila Sabha has undertaken to admit 25 women, above the age of 20 years as free scholars and boarders, under the scheme of Condensed Course of education, in the classes of our Mahila Vidyalaya. They will be given coaching to appear as private candidates for Madras, Andhra and Banares Universities. The candidates will be admitted into the sub-Junior or Senior Classes of our Matriculation Section according to their standard at the time of education and normally they will be eligible to appear for the final examination in three years in the case of those admitted into the Sub-Junior, two years for Junior Class students and one year for Senior Class.

According to the scheme sanctioned by the Central Social Welfaae Board, the students should give an undertaking to undergo a further specialised course of training after obtaining the minimum educational qualification and also give an undertaking to the effect that they will serve at least for a period of three years in a Project or Welfare Centre run by the Social Welfare Board. During the period of education in Andhra Mahila Sabha a stipend will be given to them to cover their boarding, lodging etc., expenses in Andhra Mahila Sabha Hostel and in the case of students who prefer to stay with their parents or relations in Madras a stipend will be given to cover their conveyance and also their mid-day lunch.

Those wishing to take advantage of this training are requested to apply to the Secretary, Andhra Mahila Sabha, Mylapore, Madras before the 15th June, 1959. Their applications should be supported by poverty and conduct certificates either from a Gazetted Officer or preferably from the President or Secretary of the local women's association.

MAHILA VIDYALAYA

Out of the 37 candidates of ovr eighteenth batch, 29 have passed the Matriculation examination of the Banares Hindu University this year, 18 in second class and the rest in

third class. Besides, out of the 7 students appeared for the Matriculation Examination of the Andhra University this year 6 have passed, 2 in second class and 4 in third class. Sixteen of our students have also passed the Government Technical Examinations in Embroidery, Needle-work and Dress-making. The one student who has appeared the Higher Grade examination of the Madras University in Music has passed in first class.

Classes for the different examinations will commence for the 1959 session in the first week of June. Those intending to take advantage of these classes may apply to the Secretary, Andhra Mahila Sabha, Mylapore, Madras for prospectus with 25 n.P. stamp.

AMBAR VIDYALAYA

Forty-three Craft Teachers who had finished their 6 months training in Ambar Charka in February last are at present undergoing Field Training in the Ambar Centres in the Southern Region.

The second batch of 34 Teachers, who are all workers in the Social Welfare Extension Projects in Madras, Andhra Pradesh, Pondicherry, Mysore and Kerala are now undergoing their training in the Ambar Vidyalaya. A stipend of Rs. 40/- per month is given to each of these trainees with the assistance of a grant from the Khadi Commission to enable them to meet their boarding etc. charges. These Teachers will, after training, go to their Projects and spread the message of Ambar Charka. A Weaving Section is also attached to the Rani Rajyalakshmi Industrtal Institute of the Andra Mahila Sabha for imparting training in weaving and it is proposed to develop this into a production centre in course of time.

VANITHA BALA VIHAR

The Park and playground which, maintained by the Andhra Mahila Sabha, as a common facility service is attracting a large number of women and children. With the lawns and plants growing up and the pargala a new feature, tne Vanitha Bala Vihar has become attractive. A platform and a hall is being constructed in the Vanitha Bala Vihar for use as a reading room and library for the women and to serve as a open-air theatre for cultural programmes.

NAGESWARA SISU VIHAR

The recreation and study centre for the little ones (of the age group 3-6 years) is growing from strength. At the request of the parents, the Primary Classes of the I and II are being added to the Nageswara Sisu Vihar from June next. A Montessori trained Teacher and a Secondary Grade Teacher and an Ayah will look after these little ones; mid-day lunch is also being provided to them. Those wishing to admit their children may apply for particulars to the Secretary of the Andhra Mahila Sabha, Mylapore, Madras.

WELFARE EXTENSION PROJECT

Our Welfare Extension work in the slum areas of Narayanaswamy Thottam in Adyar and Kapali Thottam in Nageswarapuram has begun in right earnest. The health and educational needs of nearly fifty children and their mothers in each of these areas are attended to. Folk songs, story-telling attract the little ones and Craft Instruction and the Health Talks their mothers. The Social Welfare Organiser and a Craft Instructress appointed by the Sabha do also house visiting frequently to establish personal contacts with the mothers and their children.

REGIONAL HANDICRAFTS INSTITUTE– HYDERABAD

The thirtieth meeting of the Executive Committee of our Sabha's branch at Hyderabad was held on the 14th May, 1959 when the statement of accounts for the months of March and April were approved. The Committee reviewed the progress of the Regional Handicrafts Institute and also the scheme of the Condensed Course of education and training to adult women which it is implementing with the assiatance of a grant from the Central Social Welfare Board. At the Regional Handicrafts Institute, 43 teachers from the states of Madras, Andhra Pradesh, Mysore, Kerala and Pondicherry are undergoing training in Handicrafts like Toy-making, Rattan-work, Binding etc. The works of art and craft produced by the Institute are very much appreciated by the visitors to the exhibitions where they are displayed and it is contemplated to attach a production centre also to the Regional Institute.

ఆంధ్రమహిళ

సంపుటి 15 :: జూన్ '59 :: సంచిక 6

వ్యవస్థాపకురాలు :
శ్రీమతి దుర్గాబాయి దేశ్‌ముఖ్

సంపాదకురాలు :
కె. లక్ష్మీరఘురామ్.

★

సంయుక్త సంపాదకురాలు
రామలక్ష్మీఆరుద్ర.

విషయసూచిక

ముఖచిత్రం : ఉత్సాహంతో శ్రమదానం చేస్తున్న యువతీ యువకులు. భావి భారత సౌభాగ్య నేతలు. చిత్రకారుడు : కె. భాగేశ్వరశర్మ.

సవరణ : గతమాసం ఆంధ్రమహిళా నర్సింగ్ హోమ్ లెక్కలలో ఔట్ పేషెంట్ డిపార్టుమెంటు సంఖ్య 6799 కి బదులు 4751 అని చదువుకో ప్రార్థన.

మే 27 వీరేశలింగ వర్ధంతి :

వీరేశలింగం

తెలుగు జాతిని తెరలు తెరలుగ
కారుచీకటి క్రమ్మినప్పుడు
మూఢ ఛాందస గాఢ రుగ్మత
మూలుగుల్లో చొచ్చినప్పుడు

కాంతిఖడ్గం కరుణ వైద్యం
కార్యవాదిగ కావ్యశీలిగ
జాతిజనుల సముద్ధరించగ
జననమొందెను తెనుగు గడ్డను

వెలుగు చదువుల వివిధ శాస్త్రి
లరసి నేర్చెను కవితగూర్చెను,
జ్ఞాననేత్రం తెరచిచూచెను
జాతిదుస్థి చూచి కుమిలెను

ముక్కుపచ్చలె ఆరకుండా
ముద్దుముచ్చటలారిపోతే
పసితనమ్మున నొసటికుంకుమ
పగచిపెద్దలు తుడిచివేస్తే
ఆడపిల్లలు ఆలపించే
ఆర్తగీతుల నాలకించెను.

"లలన నిర్మల లలాటమ్మును
లసద్కాంతులు విసర్జించుట
సంఘజీవితమందు ప్రొద్దుట
సవిత వెంటనె అస్తమించుట॥

అనుచు చిత్తమునందు ఎంచెను
అతడు మంచిని మదిని నించెను
దిక్కుతోచని దీనవనితల
ప్రక్క నిలబడి బాసటాయెను
కొదమ వయసున కోల్పోయిన
కుంకుమార్హత వారికిచ్చెను

దురాచారము సిరాచేసుకు
దుఃఖభాజకమైన బ్రతుకును
పడతి నుదుటను బ్రహ్మవ్రాస్తే
వ్రాలు చెరిపే వీలుచూపెను

మగువ హైన్యత మగువ దైన్యత
మాపి పొందెను తాను ధన్యత-
అభ్యుదయ పంథాకాది పురుషుం
డతని సంస్మృతి కూర్చు సంస్కృతిః

ఆంధ్రమహిళా బాంధవునకీ
ఆంధ్రమహిళా వందనమ్ములు !

కమలాకర కల్యాణి

ఆంధ్రమహిళ

సంపుటి 15 :: జూన్ 59' :: సంచిక 6

చట్టాలు చట్టుబండలవుతుంటే....!

మళ్ళీ దేశములో మొదలుపెట్టారు. కట్నాల బిల్లు సందడి. త్వరలో చట్టము చేయవలయునట. మహిళా సంస్థల ప్రాపు కోరుతూ అనేకమంది రాజకీయవేత్తలు, సంఘ సంస్కర్తలు హడావిడి చేస్తున్నారు.

కట్నాల బిల్లును చట్టముగా చేయుటమువల్ల కలిగే లాభనష్టములు సావకాశముగా పరిశీలించుదాము. ఈ బిల్లు చట్టమయితే కట్నము యివ్వదలుచుకున్నవారు ఇవ్వకుండా మానుతారా? లేక ఇవ్వదలుచుకోనివారు తప్పించుకోటానికి వీలుంటుందా? ఏదీలేదు. పైగా యిచ్చిన కట్నము పిల్లకు లేకుండాపోతుంది. బహిరంగంగా యిచ్చిన కట్నమును ఒకప్పుడు కాకపోతే మరొకప్పుడైనా పిల్లకు చెందే అవకాశమున్నది. రహస్యంగా ఇచ్చినది గప్ చిప్ సాంబారు బుడ్డిగనో చిదంబర రహస్యంగానో వుండిపోతుంది.

ఈ చట్టమునకు మద్య నిషేధ చట్టమునకు పట్టిన గతి పట్టక తప్పదు; అంతేగాక ప్రభుత్వము అపజయము చెందే చట్టములు ఒకటి తరువాత మరియొకటి చేసి అపజయ పరంపరలు పొందుటవలన వారి ప్రతిష్టకు తీవ్రమైన దెబ్బ తగులక తప్పదు. వారు వారి పరపతి ఇటీవల ఇలాంటి దూరాలోచన లేని అనేక చట్టములు తయారుచేసి తమంతట తమనే అపహాస్యులను చేసుకుంటున్నారు. స్త్రీలకేదో మహోత్కృష్టమైన సేవ చేశామని ఆత్మవంచన చేసుకొనుచున్నారు.

నిజంగా వారికి స్త్రీలనుద్ధరించాలనే వూహా వుంటే ఈ చట్టము మాట మరిచిపోవుట మంచిది. ఈ చట్టమూ మద్య నిషేధ చట్టము వలనే చట్టుబండలవక తప్పదు. ఈ కట్నాల పిశాచిని వదిలించుకోవటానికి ఒక్కటే మంత్రము. మొగపిల్లలతో సరిసమానముగా ఆడపిల్లలకు ఆస్తి హక్కును, వివాహానంతరము భర్త ఆస్తిలో సమాన హక్కును కలుగచేయవలయును. భార్యాభర్తల ఆస్తులు వివాహమైన తరువాత వేరుగా నుండుట హాస్యాస్పదముకదా! వివాహమైన వెనువెంటనే ఇద్దరి ఆస్తులలోను ఒండొరులకు సమాన హక్కు కలుగచేసిన కట్నములు దానంతటవే సమసిపోగలవు.

ఈ బిల్లులతో సాంఘిక కీళ్ళను పూర్తిగా నిర్మూలించకలుగుతామని చట్టములు తయారు చేయువారు అనుకొనుట కొంత అహంభావమే. మానసిక పరివర్తన ముఖ్యమూ, అవసరమూ. ఈ మానసిక పరివర్తన కలుగుటకు ప్రప్రథమంగా రాజకీయ వేత్తలు, సాంఘిక సంస్కర్తలు ప్రయత్నము చేయవలయును. మహిళా సంస్థలు చేయూతనివ్వవలెను. సరిగా ఆలోచించకుండా చట్టాలు చేసే ఉబలాటంతో ఏవో చట్టాలు చేసి దేశముమీద పడవేయుటవల్ల కలిగే లాభము సున్న. సావకాశంగా, సావధానంగా బాగా ఆలోచించటము చాలా అవసరము. ★

విజయము : అభినందన

మహిళా విద్యాలయమునుండి బెనారెస్ మెట్రికునకు వెళ్లిన 37 గురిలోనూ. రెండవ తరగతిలో ఉత్తీర్ణులయిన వీరికి మా అభినందనలు

1. అల్లాడి వాగీశ్వరి
2. అశోక మిత్ర
3. శేషలక్ష్మి డి.
4. లక్ష్మీశంకర్ జి.
5. జోత్స్న ఆర్. పింగళి
6. కరుణా రాబట్సు
7. లలితా రాధాకృష్ణన్
8. మీనా ఎం. సి. హెచ్.
9. రాధ ఎన్. సి.
10. పూర్ణిమానాగ్
11. ప్రేమలతా ఢింగ్రా
12. శ్యామలాదేవి. ఆర్.
13. రేణుకా సింగారవేల్
14. రేణుక ఆర్.
15. సేతులక్ష్మి ఎ.
16. కల్పకం. ఎస్.
17. వాసంతిని ఫెలిసియాఫ్రెడ్రిక్.
18. వాసంతికా శ్రీనివాసన్.
19. ఆకెళ్ల రామేశ్వరీ వసుంధర
20. ధనలక్ష్మి షణ్ముగం
21. జయంతి గుప్త
22. కళావతి వెంకట్రామన్
23. పుష్ప కృష్ణమూర్తి
24. పొన్నమ్మ కృష్ణన్
25. ఉషా రామూర్తి
26. సుధా వై. జి.
27. సామ్రాజ్యం శ్రీదేవి
28. రాజకుమారి దేవదాస్
29. విశాలక్షి శ్రీధర్
30. విమల సైఫ్యూస్

రాజకీయాలు

జాతీయ అభివృద్ధి మండలి నిర్ణయాలు

జాతీయ అభివృద్ధి మండలి ఏప్రిలు 3, ౪ వ తేదీలలో న్యూఢిల్లీలో జరిపిన ౧౨ వ సమావేశంలో ఉత్పత్తిని పెంపొందించడానికి ఇతోధికంగా కృషి జరగాలని ఉద్ఘాటించింది.

ఇంతకు పూర్వం అనుకున్న దానికంటె ఎక్కువ రేటునజనాభా పెరుగుతోంది. ద్వితీయ ప్రణాళిక క్రింద జాతీయాదాయం ఏడాదికి నూటికి అయిదువంతుల చొప్పున పెంచాలని సంకల్పించారు. కాని ఆదాయాభివృద్ధిలక్ష్యాన్ని అందుకోలేదు, వ్యవసాయోత్పత్తి కూడా తగినంతగా పెరగలేదు. తృతీయ ప్రణాళిక క్రింద జాతీయాదాయం ఏడాదికి నూటికి 4 లేక 5, వంతుల చొప్పున పెంచాలని సంకల్పించారు. ఈ సంకల్పం నెరవేరాలంటే యితోధికంగాకృషి సాగించడం అవసరం. యంత్రాలను ఉత్పత్తిచేసే కార్ఖానాలను నెలకొల్పి ఆర్థికవ్యవస్థను స్వయంపోషకం చేయడం అవసరమని మండలి నొక్కి చెప్పింది. ప్రణాళిక జయప్రదం కావాలంటే వ్యవసాయోత్పత్తిని ముఖ్యంగా ఆహారధాన్యాల ఉత్పత్తిని పెంపొందించడం అవసరం. తృతీయ ప్రణాళిక నిర్ణయించిన యీ క్రింది తాత్కాలిక లక్ష్యాల దృష్ట్యా వ్యవసాయోత్పత్తి కార్యక్రమాలను పరిశీలించడం జరుగుతుందని మండలి గమనించింది.

గ్రామీణ ప్రాంతాలలో ప్రజల శక్తియుక్తులను సంపూర్ణంగా స్వద్వినియోగపరచ వలసిన అవసరాన్ని మండలి నొక్కి చెప్పింది.

తృతీయ ప్రణాళికలో గ్రామీణ ప్రాంతాలకు మంచినీటి సరఫరా పాఠశాలలు, రోడ్లు వంటి కనీస సౌకర్యాలను కల్పించాలన్నారు. ప్రజల సహకారంతో ఇందునిమిత్తం స్థానిక అభివృద్ధి పథకాలను సాగించాలన్నారు. ప్రాజెక్టులకు అవసరమైన నైపుణ్యంలేని కార్మికులకు నైపుణ్యం కొద్దిగా అవసరమైనటువంటి కార్మికులను స్థానికంగానే సేకరించాలనీ నిరుద్యోగం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో ప్రత్యేక ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలనీ, సూచించారు. వేతనాలలో కొంతభాగం సేవింగ్సు సర్టిఫికేట్ల ద్వారా గాని వాయిదా పద్ధతినిగాని చెల్లించడానికి గల అవకాశాన్ని పరిశీలించాలన్నారు. గ్రామ సమాజం మీద లేదా ప్రయోజనం పొందే ప్రజలపై కొన్ని బాధ్యతలను విధించే అధికారం చట్టం ద్వారా పంచాయితీలకు సంక్రమింపజేయాలని, గ్రామానికి ఉమ్మడిగా చెందే చెరువులు, మత్స్య పరిశ్రమలు, తోటలు పచ్చికబీళ్లు మొదలైన వారిని ఏర్పాటు చేయడంలో ప్రభుత్వం తోడ్పడాలనీ మండలి అభిప్రాయపడింది.

గ్రామీణ ప్రాంతాలనుండి యితోధికంగా డబ్బు సేకరించాడానికి గల కొన్ని అవసరాలను సూచించి, ప్లానింగు కమిషను రాష్ట్రాలు వారిని పరిశీలించాలని మండలి సిఫార్సు చేసింది. స్థానిక సంస్థలకు తగు ఆర్థిక సహాయం కల్పించి, కొన్ని సౌకర్యాల నిర్వహణ బాధ్యతను వాటికి అప్పగించాలి. స్థానిక సంస్థలు ఇతోధికాభి వృద్ధికి తగు నిష్పత్తిలో వనరులను తామే సేకరించాలి. భీమా పథకాలను గ్రామీణ ప్రాంతాలలో

కూడా విస్తరింప చేయవచ్చు, భూమి శిస్తును పెంచడం, భూమి శిస్తుపై క్రమాభివృద్ధి చెందే సర్ చార్జీలను విధించడం. నగదు పంటలు పండించే భూములపై సర్‌చార్జీలు లేదా ప్రత్యేక పన్నులు వేయడం ఆచరణలో జరిపించడం.

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తామైగాని కార్పొరేషన్లు కంపెనీల ద్వారాగాని నిర్వహించే ఇరిగేషను విద్యుత్తు ప్రాజెక్టులు, రోడ్డు రవాణా సంస్థలు, ఇతర సంస్థలవల్ల వీలైనంత ప్రతిఫలం పొందాలని సూత్రప్రాయంగా అంగీకరించబడింది. ఈ సందర్భంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సవివరంగా పరిశీలనలు జరిపి, తగు ప్రతిపాదనలు రూపొందించాలి.

సహకారవిధానం

సహకారాభివృద్ధి కార్యక్రమాలకు గ్రామీణ వ్యవసాయ కార్యక్రమాలే ప్రాతిపదిక అని జాతీయ అభివృద్ధి మండలి నొక్కి చెప్పింది.

సహకార విధానాన్ని అమలు జరపడంలో ముఖ్యంగా ఆదివాసిప్రాంతాలలోను పరిస్థితులకు అనుగుణంగా అవసరమైన మార్పులు చేయాలి. గ్రామ ప్రాతిపదికంగా గ్రామీణ సహకార సంఘాలను ఏర్పాటుచేయాలి. గ్రామాలు చిన్నవైనప్పుడు, మొత్తం 1000 మంది జనాభా ఉండేటట్టు గ్రామ కూటాలను ఏర్పాటు చేసి ఒక్కొక్క కూటానికి ఒక సహకార సంఘాన్ని ఏర్పాటు చేయవచ్చును. ఇది ప్రజల ఆమోదంతో జరపాలి. సహకార సంఘం ముఖ్య లక్షణాలకు భంగం కలగకుండా ఉండేటట్టు చూసుకుంటూ, వారి వ్యవస్థలు తగు మార్పులు చేసుకుంటూ ఉండవచ్చును. గ్రామ స్థాయిలో సహకారంయొక్క ప్రాతిపదిక లక్ష్యాలను ముఖ్యంగా సంయుక్త సహకార సేద్యం అనే లక్ష్యాన్ని దృష్టిలో పెట్టుకోవాలి.

ప్రభుత్వ ధాన్య వ్యాపారం

ప్రాథమిక దశలలో ప్రభుత్వం బియ్యం, గోధుమ వ్యాపారం మాత్రమే సాగించాలని మండలి అంగీకరించింది. ప్రభుత్వం టోకు వ్యాపారాన్ని అదుపులో పెట్టి, చౌక దుకాణాలు, వాడకందార్ల సహకార సంఘాలు ఏర్పాటు చేస్తే, చిల్లర ధరలను అదుపులోపెట్టడానికి వీలవుతుందని మండలి అభిప్రాయపడింది. రాష్ట్ర ప్రభుత్వాలు అవసరమనుకుంటే చిల్లర ధరలను అదుపులో పెట్టడానికి ఇతర చర్యలేమైనా తీసుకోవచ్చును. మామూలుగా ఒకే రాష్ట్రంలో లేదా ఒకే ప్రాంతంలో ధాన్యాలకు ఒకే కొనుగోలు ధర నిర్ణయించబడుతుంది. కాని రవాణా సౌకర్యాలు లేని వెనుకబడిన ప్రాంతాలలోను లోటు ప్రాంతాలలోను వేర్వేరు ధరలను నిర్ణయించడం అవసరం కావచ్చునని మండలి అభిప్రాయపడింది.

♦ ♦ ♦

న్యూఢిల్లీలో ఆచరణ బృంద సమావేశం

తృతీయ పంచవర్ష ప్రణాళికలో సాంఘిక సంక్షేమాన్ని గురించిన ఆచరణ బృందం తొలి సమావేశం ఏప్రెలు 3 వ తేదీన ఇక్కడ జరిగింది. శ్రీమతి దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ అధ్యక్షత వహించారు.

ఈ సమావేశాన్ని ప్రారంభిస్తూ, ప్రణాళికా అధ్యక్షుడు, శ్రీ వి. టి. కృష్ణమాచారి దేశాభివృద్ధి కృషిలో సాంఘిక సంక్షేమ కార్యక్రమాలకు గల ప్రాముఖ్యాన్ని వివరించారు. భారత దేశంలో ఒక సేవాసమాజం రూపొందుతోందనీ అనేక విప్లవాత్మక శక్తులు పనిచేస్తున్నాయనీ ఆయన అన్నారు. ఈ కొత్త శక్తులను సమాజం యిముడ్చుకొనేందుకు వీలుగా ప్రాచీన సాంస్కృతిక సంప్రదాయాలు తోడ్పడాలనీ

ఈ రంగంలో స్త్రీలు ప్రముఖ పాత్ర వహించ వలసి వుందనీ ఆయన చెప్పారు.

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ గత ఏడేళ్ళ లోనూ సాగించిన కృషివలన అభినందనలు తెలియజేస్తూ, యీ నిర్వాహక బృందం మూడు ముఖ్య విషయాలను దృష్టిలో పెట్టుకోవా లన్నారు. మొదటిది:— స్థానిక అభివృద్ధికి తగు ప్రోత్సాహమివ్వాలి. సాంఘిక సంక్షేమ కార్య క్రమాలను అమలు జరిపే బాధ్యత స్థానిక సంస్థలకే అప్పగించాలి. ఇందుకు రాష్ట్రాలూ, స్థానిక సంస్థలూ, కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థల మధ్య సమన్వయం కుదర్చాలి.

రెండవది:— ఈ కార్యక్రమాలను అమలు జరిపే కార్యకర్తల శిక్షణకు అత్యధిక ప్రాధాన్య మివ్వాలి. మూడోది:- వెనుకబడిన రాష్ట్రాల అవసరాలపట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలి.

కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ కార్య కలాపాలకు ప్రణాళికా సమితి గొప్ప విలువ నిస్తోం దనీ, ఈనిర్వాహక బృందం సిఫార్సులు తృతీయ పంచవర్ష ప్రణాళికను రూపొందించడానికి ఎంతో ఉపయోగించగలవని ఆశిస్తున్నాననీ శ్రీ కృష్ణమాచారి అన్నారు.

అంతకుముందు, ప్రసంగిస్తూ శ్రీమతి దుర్గా బాయ్ దేశ్ముఖ్, సాంఘిక సంక్షేమ కార్య క్రమాలు ప్రథమ, ద్వితీయ ప్రణాళికలక్రింద ముఖ్యంగా కేంద్ర సాంఘిక సంక్షేమ సంస్థ అవతరణానంతరం ఎంతగానో విస్తృతమయ్యా యనీ, యీ నిర్వాహక బృందం క్లిష్టమై బాధ్యతను నిర్వహించవలసి వుందనీ అన్నారు. సాంఘిక సంక్షేమ కార్యక్రమలను ప్రణాళికా బద్ధంగా అభివృద్ధి చేయవలసివుందనీ, అందుకు స్వచ్ఛంద సంస్థలూ, యితరులూ సహకరించా లనీ ఆమె ఉద్బోధించారు.

సాంఘిక సాధనాలూ, స్థూలంగా సాంఘిక సంక్షేమ కార్యక్రమం–ఇవి సాంఘిక సంక్షేమంలో రెండు అంశాలని శ్రీమతి దుర్గాబాయ్ అన్నారు. గత ఏడేళ్ళలోనూ ఈ సంస్థ సాగించిన కృషిని కూడా ఆమె సమీక్షించారు. వివిధ సాంఘిక శాసనాలు చేసినందులకు ఆమె రాష్ట్ర ప్రభుత్వాలను అభినందించారు.

వివిధ కార్యక్రమాలను అమలు జరపడంలో స్వచ్ఛంద సంస్థలు సహకారాన్ని సేకరించ వలసిన ఆవస్యకతను గురించి కూడా ఆమె గట్టిగా చెప్పారు.

ఆతరువాత, నిర్వాహక బృందం తమ పనిని గురించి చర్చించారు. ప్రత్యేక సమస్యలను పరిశీలించడానికి ఉపసంఘాలు నియమించారు. ఈ సంవత్సరం ఆఖరుకు యీ బృందం నివేదిక సిద్ధం కాగలదని అనుకుంటున్నారు.

అధికారభాష : పార్లమెంటు సంఘం నివేదిక

అధికార భాషను శాశ్వతం మార్చేటప్పుడు మన అభిప్రాయాలు ఆచరణ యోగ్యంగా వుం డాలని అధికారభాష పార్లమెంటు విచారణ సంఘం సిఫార్సు చేసింది. ౧౯౬౫ తర్వాత రాజ్యాంగాన్నిబట్టి హిందీ ప్రధాన అధికార భాష అయిన తర్వాతకూడ పార్లమెంటు చట్ట రీత్యా నిర్ణయించిన కార్య కలాపాలకు అవసర మైనంత వరకూ ఆంగ్ల భాషను వుపయోగించా లని కూడా ఆ సంఘం సిఫార్సుచేసింది. యూని యను కార్య కలాపాలకు ఆంగ్లభాష స్థానంలో హిందీని ప్రవేశపెట్టడం, రాష్ట్ర ప్రభుత్వ కలా పాలకు ప్రాంతీయ భాషలను వాడుక చేయడ మొక్కటే సురక్షితమైన ఆచరణ యోగ్యమైన మార్గమని ఈ సంఘం ఖచ్చితంగా చెప్పింది.

భారతదేశ సంస్కృతి వైవిధ్యంతో కూడి వున్నదనీ, ఆ వైవిధ్యం వివిధ ప్రాంతీయభాషల ద్వారా వికసిస్తున్నదనీ

ఏక భాష ద్వారా వ్యక్తం కావాలనీ, ప్రాంతీయ భాషలకు ఆయా ప్రాంతాలలో పూర్తి అవకాశాలున్నాయనీ ఆ సంఘం పేర్కొన్నది.

ఈ సంఘం నివేదిక ఏప్రిల్ 22 వ తేదీన పార్లమెంటు ఉభయ సభలకు సమర్పించారు. ఈ సంఘంలో ౨౦ మంది లోక్ సభ్యులు. ౧౦ మంది రాజ్యసభ సభ్యులున్నారు. కేంద్ర దేశీయాంగ మంత్రి శ్రీ జి. బి. పంత్ అధ్యక్షులు.

ఈ నివేదికలో ఆర్గురు సభ్యులు వేర్వేరుగా అభిప్రాయాలు ప్రకటించారు. ఒకరు మాత్రం భిన్నాభిప్రాయాన్ని వెల్లడించారు. డాక్టర్ రఘువీర, శ్రీ హరీష్‌చంద్రశర్మ, శ్రీ ప్రఫుల్లచంద్ర భలదేవ్, పండిట్ ఠాకూర్‌దాస్ భార్గవ, శ్రీ పురుషోత్తమదాస్ టాండన్, సేట్ గోవిందదాస్‌లు త్వరలో హిందీ భాషను ప్రవేశపెట్టాలన్నారు. శ్రీ ఫ్రాంక్ ఆంథోని ఒక్కడే ఈ నివేదికకు వ్యతిరేకంగా భిన్నాభిప్రాయాన్ని ప్రకటించింది.

మామూలు కార్య కలాపాలకు భంగం లేకుండా, సాధ్యమైనంత తక్కువ సిబ్బందితో యూనియను అధికార భాషగా ఇంగ్లీషు స్థానంలో హిందీని ప్రవేశపెట్టాలని ఈ సంఘం కోరింది. హిందీ ఇతర ప్రాంతాలలో హిందీ అభివృద్ధి, ప్రభుత్వోద్యోగుల ప్రాంతీయ భాషా సామర్థ్యమును దృష్టిలో పెట్టుకుని ఈ మార్గును అమలు ప్రభుత్వ సర్వీసులలోకి తీసుకునేటప్పుడు ఏ భాషా వర్గానికి అన్యాయం జరగకుండా చూడాలనికూడ ఆ సంఘం సిఫార్సు చేసింది.

యూనియను అధికార కార్య కలాపాలకు ప్రస్తుతంలో ఆంగ్లభాషా వాడకంపై ఎట్టి అంకుశలు విధించరాదని అధికారభాషా విచారణ సంఘం చేసిన సిఫార్సుతో ఈ సంఘం ఏకీభవించింది. హిందీని తదితర భాషలను క్రమంగా ప్రవేశ పెట్టడమంటే ఆంగ్లంతో తెగతెంపులు చేసుకోవడమని అర్థం కాదనీ, వైజ్ఞానిక రంగంలోనూ, అంతర్జాతీయ కలాపాలలోను ఆంగ్ల భాషకు ప్రత్యేక స్థానమున్నదని ఈ సంఘం పేర్కొన్నది.

భాష విషయంలో స్పష్టత సౌలభ్యాల సాధనే ప్రధానమనీ, అవసరమైనచోట్ల ఉచితమైన అంతర్జాతీయ పదాలను వాడుక చేయవచ్చునీ అధికారభాషా విచారణ సంఘం సిఫార్సుతో ఈ సంఘం ఏకీభవించింది.

వరకట్నాల నిషేధం.

వరకట్నాలు యివ్వడం, పుచ్చుకోడాలను నిషేధిస్తూ ఏప్రిల్ ౨౪ న్యాయమంత్రి శ్రీ ఏ. కె. సేన్ లోక్‌సభలో ఒక బిల్లును ప్రవేశపెట్టారు. ఈచట్టం అమలులోకి వచ్చిన తర్వాత కట్నాలను ప్రత్యక్షంగాగాని పరోక్షంగాగాని కోరినవారికి, కట్నాలు యివ్వడంలోనూ, పుచ్చుకోడంలోనూ సహాయపడేవారికి ఆరునెలలు శిక్ష, లేక ౫,౦౦౦ రూపాయల జరిమానా లేక రెండూ విధిస్తారు. అయితే బట్టల రూపంలో కూడ ౨,౦౦౦ రూపాయలకు మించి యివ్వరాదని ఈ బిల్లులో నిర్దేశించారు. ★



ఆడరి

ఈ మాట అర్థము కొరకు నిఘంటువులు చూస్తే ప్రయోజనముండదు. పండితులనడిగితే నిష్ప్రయోజనము. ఆడరన్న పదము నేను ముచ్చటగా ఫెమనిస్టు (Femanist) అన్న పదానికి పెట్టుకున్న ముద్దుపేరు- ఈ పదము నిజంగా Wireless అన్న ఆంగ్ల పదానికి వితంత్రి అన్న తెలుగు తర్జుమా అంత సమంజసముగా వుండకపోయినా రమారమీ సరిపోతుందనే వుద్దేశముతో నామకరణము చేశాను.

అసలింత కష్టపడాలన్న అవసరము ఏమొచ్చిందంటారేమో. అసలు సంగతులేమిటంటే మొన్న శ్రీ పండిత నెహ్రూగారు అఖిల భారత మహిళా సభా ప్రాంగణములో కీ॥ శే॥ శ్రీమతి సరోజనీనాయుడు, కజన్సు సతులపేర భవనమునకు ప్రారంభోత్సవము చేస్తూ మన దేశములోని మహిళా సంస్థలలో పనిచేసే స్త్రీలు అదృష్టవశాత్తు ఆడరులు కారని తమ సంతోషాన్ని వెలిబుచ్చారు. అప్పుడు ఆయనకు ఆడరులంటే ఇంత భయమెందుకు చెప్మా అనిపించింది- తరువాత వాకబు చేయగా ఈయనకేగాక మన దేశ నాయకులలో చాలమందికి ఆడరులంటే హడలని తెలిసింది. అందుచేతనేనట మన మహిళా సంస్థలు ఆడరుల చేతులలో లేవని మన నాయకులు సంతోషిస్తూ వుంటారట. (—వాళ్ళ క్లబ్బులో విన్నమాట)

ఆడరిలంటే మండోదరివంటి రాక్షసులను కనేరు- కాని యించుమించు అంతటివారే. వారు ఒకానొకప్పుడు ఐరోపా దేశములో పురుషులు తమకు చేస్తున్న అన్యాయములు (పురుషులు అక్కడ కూడా అన్యాయము చేసారులెండి. ఎక్కడ చేయరు గనుక!) భరించలేక ఒక్క ఉమ్మడిగా పురుషులమీద దండయాత్ర చేశారట- అప్పటినుంచీ వాళ్ళంటే పురుషులకు మహా చెడ్డ హడలు. ఉత్తరకుమారుల్లు కొందరు ఘట్టిగా హక్కులకు గురించి మాట్లాడిన ప్రతి స్త్రీని 'ఆడరి' అని అపహాస్యము చేస్తూ నిజంగా తన 'డర్'ను కనబడకుండా (ముఖ్యంగా స్త్రీలకు) దాచుకున్నారట. ఈ ఆడరులు మన దేశములో లేరని అటువంటి వాళ్ళ చేతుల్లో మహిళా సంస్థలు లేవనీ మొన్న నెహ్రూగారు సెలవిచ్చారు- అంతే

కాదు భారతస్త్రీల ఓర్పు, త్యాగము, సహనము స్వార్థరహిత జీవిత విధానాన్ని గూడా గొప్పగా పొగడారు- భారతీయులలో కొందరికైె భారత మహిళలంటే సదభిప్రాయమున్నదని వారిని గౌరవిస్తున్నారని పర్యవసానముగా తేలింది. భారతీయులకందరికీ ఇట్టి అభిప్రాయము లేకపోవటానికి కారణమేమిటి? భారత మహిళలందరూ అట్టి ఆదరాభిమాన గౌరవములకు పాత్రులు కాకపోవచ్చును.

అంతేనా కారణము. కాదనే చెప్పాలి. ఇందులో ఒక చిదంబర రహస్యమున్నట్లున్నది. భారత మహిళల పవిత్రత భారతీయులకు తెలియనిదికాదు- కాని వారికి స్త్రీల పవిత్రను గౌరవించుట ఏమంత సమ్మతమైన పనికాదు- ఇష్టమైన పని అసలేకాదు. కారణము? భయము- ఎక్కడ స్త్రీలకు మర్యాదిస్తే తమకు లోపము వస్తుందోనని. ఇంత భయముండుటచేత వారు అకారణంగా భయపడుతూవుంటే వారికి అభయమిచ్చి భయపడకుండా వుండేటట్లు చేసుకోవలసిన భారము మళ్ళీ భారత మహిళలపై బడుచున్నది-

పతియే దైవమని భారత సతి ఆరాధిస్తుంటుండెను. తన సర్వస్వము ఆతనికి అంకితము చేయుచుండెను. తన సుఖము, తన శాంతి, తన ధనము తన ఆరోగ్యము, తన నిద్రాహారాలు, తన తన వ్యక్తిత్వము వేయేల తన జీవిత సర్వస్వము పతి పాదాలమీద పడవేయుచున్నదే? పతికి శుష్క సాష్టాంగ నమస్కారములు చేయకపోవచ్చును- కాని దానికన్న మిన్నగా హృదయారాధన చేయుటలేదా? పతినే ప్రత్యక్ష దైవముగా చూచుకొనుటలేదా? న్యాయంగా మాట్లాడితే నిజంగా భారత స్త్రీ దేవునికన్నా పతినే భక్తితో కొల్చుచున్నది- పరోక్షంగా వున్న దేవుడికి ఒకరోజు పూజ చెయ్యకపోతే కోపము రాదు; అభిషేకము చెయ్యకపోతే శపించడు; కొబ్బరికాయ కొట్టకపోతే తిట్టడు; కర్పూరము వెలిగించకపోతే కొట్టడు- వరములివ్వకపోవచ్చును- కాని ప్రత్యక్ష దైవములను అనుక్షణము కొలవక తప్పదు. తను సర్వ సుఖాలని త్యాగము చేసి స్వార్థ రహితముగా తమ సమస్త కామితార్థముల కల్పతరువని ఆరాధిస్తున్న ప్రత్యక్ష దైవము ఇంతటి భక్తురాలైె భారత సతీమ తల్లికి వరమివ్వబడేమి?

అదే భారత మహిళ ఖర్మ. ఎంత చేసినా భర్తకు తృప్తిలేదు. చేస్తున్నకొద్ది ఇంకా భార్య అనురాగాలు, భక్తి, సేవ ఆశించుతూనే వుంటాడు- ఒకవేళ భార్యలను మెచ్చి వరమిచ్చిన భర్తలున్నా, "మీ భక్తికి మెచ్చితిమి" అని మాత్రము అనరు- ఏదో జాలి కలిగి ఆ భార్యలకు కనికరముగా చేస్తున్న ప్రశంసార్హమైన కృత్యము వారిది- చిన్నపిల్లలకు గారాము నేర్పి కొందరు తల్లులు చెడగొట్టుచున్నట్లే భర్తలకు ఎక్కువ శ్రద్ధాభక్తులతో నిరంకుశులుగా చేస్తున్నారని కొంతమంది వాదము. అది నిజమే కావచ్చు-

ఈ భారత మహిళల ఓర్పుకి, సహనానికి స్వార్థ త్యాగానికి ఇదేనా బహుమానము? దానివల్ల బాగుపడ్డదెవరు? ఇటు స్త్రీలకు నిత్య సేవా కొరగాని జీవనము, అటు పురుషులకు అడ్డులేని యాజమాన్యము.

భారత మహిళలను గొప్పగా పొగడే శ్రీ నెహ్రూ తదితర సోదరులు ఈ పై సమస్యను తీర్చగలరా? ఎట్లా తీర్చగలరు?

భారత మహిళలు సౌమ్యంగానే కనిపెట్టుకొని పరిశీలించగలరు- ఆడరులగు భయములేదు. ★

ప్రపంచ కార్మిక దినం:

మే డే

ప్రతి జాతికీ ఉత్సవాలుంటాయి– స్వాతంత్ర దినోత్సవం, మహత్తర ఘటనల వార్షికోత్సవాలు, మహా పురుషుల వర్థంతులు, జయంతులు, మత ఉత్సవాలు మొదలైనవుంటాయి.

అయితే ప్రపంచమంతా జరుపుకొనే ఉత్సవ దినాల కోసం తత్వవేత్తలు కన్న కలలు అనేక యుగాల పాటు ఫలించలేదు. దీనికి కారణం జాతి మత తెగ రాజకీయ అవరోధాలు. అయితే క్రమంగా ఉన్న తాశయాలు ఫలించడం ఆరంభమై కోటానుకోట్ల ప్రజల హృదయాలలోకి ప్రవేశించాయి. 19వ శతాబ్దాంతమూ, 20వ శతాబ్దం తొలి అర్థభాగమూ వివిధ ప్రజల సమాఖ్యకు తొలి అడుగులు వేసిన శకంగా మానవజాతి స్మృతిపథంలో నిలిచిపోతాయి. అన్ని జాతులకు తెగలకూ ఒకే ఉత్సవదినం అవతరించింది. ఇంతకంటె ఈ పరిణామానికి మంచి ప్రారంభం యింకేముంటుంది?

మే ఒకటవ తేదీ అటువంటి ఉత్సవదినమే అయింది. 78 ఏళ్ళ క్రితం అమెరికాలో జరిగిన విషాద ఘటనలు దీనికి మూలం. కార్మికుల హక్కుల రక్షణకోసమూ, 8 గంటల పనిరోజుకోసమూ అనేక అమెరికన్ నగరాలలో 1886 మే 1వ తేదీన సమ్మెలు ప్రదర్శనలు తుఫానులా చెలరేగేయి. చికాగోలో ఒక పెద్ద కార్మిక మహాసభ జరిగింది, అందులో ఎవడో కవ్వింపుదారి ఒక బాంబు విసిరేడు. అధికారులీనేరాన్ని కార్మిక నాయకులపై మోపి వారిలో నలుగురిని ఉరి తీశారు. తరువాత కొద్ది సంవత్సరాలకు వారి నిర్దోషిత్వం పూర్తిగా రుజువైనది.

అప్పుడు అనేక దేశాల కార్మిక సంఘాలు, హతులైన ఈ నిర్దోషుల గౌరవార్థమూ, వారు పోరాడిన ఆశయాల రక్షణకోసమూ ప్రతి మే 1వ తేదీన ప్రదర్శనలు జరపడానికి నిర్ణయించాయి.

సకల దేశాల కార్మికుల ఐక్యతా దినోత్సవం

1890లో జర్మనీ, రష్యా, ఫ్రాన్స్, బ్రిటన్, స్వీడన్ తదితర అనేక దేశాలలో తొలిసారిగా మే డే ప్రదర్శనలు జరిగాయి. ఆరోజు అనేక నగరాలలోని వీధులలో ప్రదర్శనలు జరిపిన ప్రజలు ప్రతీకారాన్ని తీసుకోవాలనిగాని రక్తపాతాన్ని గాని వాంఛించలేదు. వర్ణ, భాషా, భేదాల ప్రసక్తి లేకుండా కార్మికులంతా ఏకమవాలని విజ్ఞప్తి చేస్తూ వారు పతాకాలతో పేరేగింపు జరిపారు, నినాదాలు చేశారు, అటువంటి ఐక్యత మాత్రమే ప్రజల హక్కులను సాధించి, చికాగో దుర్ఘటనవంటి దౌర్జన్యాలను అరికట్టి సకల మానవకోటి అభ్యుదయాన్ని సాధిస్తుందనీ యీ నినాదాలు ఉద్ఘటించాయి.

గడచిన 70 సంవత్సరాలలో మే దినోత్సవం, ఎవరి చేతులతో యీ నాగరికత నిర్మించబడిందో ఆ కార్మికుల ఐక్యత సంఘీభావం సౌభ్రాతృత్వాల దినోత్సవంగా ప్రపంచమంతటా పరిగణ పొందింది. కొన్ని ప్రభుత్వాలు, ఉదాహరణకు జారిస్టు రష్యా ప్రభుత్వం, యీ ఉత్సవాన్ని నిషేధించడానికి చేసిన ప్రయత్నాలు విఫలమాయాయి. ఎన్ని నిర్బంధాలున్నప్పటికీ రష్యాలో వేలాది ప్రజలు మే దినోత్సవానికి వచ్చేవారు. ఈనాడు ప్రపంచంలోని ప్రతి దేశంలోనూ కార్మికులు యీ ఉత్సవాన్ని జరుపుతున్నారు.

అక్టోబరు విప్లవానంతరం సోవియట్ దేశంలోనూ ద్వితీయ ప్రపంచ యుద్ధానంతరం తూర్పు యూరప్‌లోనూ ఏర్పడిన అన్ని సామ్యవాద దేశాలలోనూ, మే దినోత్సవం, అత్యంత ప్రేమాస్పదమైనట్టి అత్యంత విస్తృత స్థాయిలో పెరిగేటటువంటి ప్రజా ఉత్సవాలలో ఒకటయింది. సామ్యవాదపథాన్ని అనుసరిస్తున్న దాదాపు 100 కోట్లమంది ప్రజలు యీ ఉత్సవాన్ని

బహిరంగంగా స్వేచ్ఛగా, ఆనందంగా జరుపుకుంటున్నారు.

1919 లో కొత్తగా ఏర్పడిన సోవియట్ రిపబ్లిక్ అన్ని వైపులా శత్రువులుచుట్టుముట్టి వుండగా, ఆధారం ఇంధనంలేక, కఠిన పరీక్షలకు లోనైంది. ఆ సమయంలో జరిగిన మే దినోత్సవం సభలో ప్రసంగిస్తూ లెనిన్, "ఇప్పుడు ప్రజావిముక్తి వుత్సవంలో పాల్గొంటున్న పిల్లలు విప్లవకారుల చేసినకృషి, త్యాగాల ఫలితాలను పూర్తిగా అనుభవిస్తార"ని చెప్పేరు.

ఈ జోశ్యం నిజమయింది. లెనిన్ పేర్కొన్న పిల్లలు పెద్దవాళ్ళయారు, వారు, అపూర్వస్థాయిలో జరుగుతున్న నిర్మాణకృషిలో పాల్గొంటూ దేశ పారిశ్రామిక శక్తినీ, సోవియట్ ప్రజల జీవన ప్రమాణాలనూ పెంపొందిస్తున్నారు.

ఈనాడు సోవియట్ దేశం, అది అవతరించినప్పుడు వుత్పత్తి చేసినధానికంటె దాదాపు 40 రెట్లు ఎక్కువగా వుత్పత్తి చేస్తూంది. కొత్త ప్రణాళిక క్రింద ప్రస్తుత వుత్పత్తిస్థాయి రెండింతలకు పెరుగుతుంది. ఒకనాడు రష్యా ఆకలిలో, చలితో, వినాశనంతో, నిర్బంధంతో కటకటలాండింది. ఈనాటి రేపటిరష్యా అణు విద్యుత్తుకేంద్రాలతో, పొడవాటి కొత్త కాలవలతో, బంజరు భూముల సాగుతో, స్వయంచలిత ఫాక్టరీలతో, స్పుత్నిక్‌లతో, రోదసీ రాకెట్లతో విలసిల్లుతూంది. తత్ఫలితంగా సోవియట్ దేశంలో జీవన పరిస్థితులు క్రమంగా అభివృద్ధి అవుతున్నాయి.

అన్ని రంగాలలో సాధింపబడిన నిరంతరాభి వృద్ధీ, బ్రహ్మాండమైన విజయాలు యిటీవల ఆమోదింపబడిన సప్తవర్ష ఆర్థిక ప్రణాళికలో వ్యక్తమయయి, ఈ ఏడాది సోవియట్ దేశంలో మే దినోత్సవం, అత్యధికంగా ప్రజాదరణ చూరగొన్న యీ ప్రణాళికను గూర్చిన భావం సువ్యక్తమవుతూంది.

ఐక్యత — శాంతి.

అయితే రానున్న ఏడేళ్ళలో యీ బ్రహ్మాండమైన నిర్మాణ కార్యక్రమం అమలు జరగడానికి శాంతితో సన్నిహిత సంబంధం వున్నది. అందువల్లనే సోవియట్ ప్రభుత్వం కోట్లాది సోవియట్ ప్రజల తరపునా, యితర దేశాలలోని కోట్లాది ప్రజల తరపునా అణ్వస్త్రాల పాటవ పరీక్షలకు స్వస్తి జరగాలనీ. అణ్వాయుధాలు నిషేధింప బడాలనీ. జర్మన్ సమస్య, తదితర సమస్యలు పరిష్కరింప బడాలనీ. దేశాలమధ్య సంబంధాలకు ప్రాతిపదికగా బలప్రయోగంచే బెదరింపులూ కాకుండా సద్భావం సౌమనస్యాలు వుండాలనీ, ప్రచ్ఛన్న యుద్ధం అంతమొందాలనీ విజ్ఞప్తి చేస్తూంది. సుస్థిరశాంతి రాజకీయ సాంఘిక వ్యవస్థల ప్రసక్తి లేకుండా అన్ని దేశాల మధ్య శాంతియుత సహజీవనమూ మాత్రమే, శాంతియుత నిర్మాణకృషికి అత్యవసరమైన భవిష్యత్తులో విశ్వాస మన్నది కలిగించ గలవు, సరళమైన మానవత్వంతో కూడిన యీ పదం అన్నిజాతుల తెగల లక్షలాది సామాన్య ప్రజల హృదయాలకు హత్తుకుంటూంది. అది యీ ఏడాది మే దినోత్సవ నినాదాలలో గౌరవప్రదమైన స్థానాన్ని పొందుతుంది.

ఐక్యత శాంతి ! ఈ నినాదంతో లక్షలాది ప్రజలు మాస్కో పెకింగ్, లండన్, జకార్తా, రంగూన్, బెర్లిన్ నగర వీధులలో చౌకులలో మే దినోత్సవాన ప్రదర్శనలు జరుపుతారు.

మానవజాతి వుదాత్తవాంఛలకూ, ఉత్కృష్ట స్వప్నాలకూ ఆశలకూ చిహ్నమె మేదినం. వసంతోత్సవంగా వుంటుంది. ఆరోజు సకల దేశాల శ్రామిక ప్రజలు చేతులు కలిపి, గతకాలపు మహాపురుషుల కలలు నిజమయ్యే సుదినం ఆసన్న మవుతూందన్న దానికి సాక్ష్యంగా నిలబతారు యీ కల నూరేళ్ళ క్రితం యీ దిగువ మాటలలో భవిష్యత్తును సూచించేందుకు రష్యన్ మహాకవి పుష్కిన్‌కు ఉత్తేజాన్నిచ్చాయి.

"వైరాలు అంతరించి కొత్తపూత పూస్తుంది బతుకు
బహుజాతుల ప్రపంచమొక కుటుంబమై వర్ధిల్లగా" ★

కథానిక

పరాజితుడు

డి. వాణి

గడియారం ఒకాదు కొట్టింది. ప్యూన్ టపా తెచ్చి టేబిలు మీద పెట్టాడు. శేఖరం ఒక్కొక్క ఉత్తరం చూడసాగాడు. వాటిలో ఒక కవరు దృష్టినాకర్షించగా గబుక్కునతీశాడు దస్తూరిపోల్చి నిర్లక్ష్యంగా ట్రేలోకి విసిరేశాడు.

మరునాడు ఆ టైముకే అటువంటి కవరే వచ్చింది. ట్రేలో పడేశాడు. కాని నీడలా వెంటాడుతూనే ఉంది.

మూడో కవరు వచ్చింది. ట్రేలోని తనసహచరులను కలుసుకుంది.

శేఖరం హృదయంలో బాధ తొంగి చూచింది.

సాయంత్రం ఐదు గంటలకు శేఖరం డ్రెస్ చేసుకొని సరోజ యింటికి వెళ్ళాడు. ఆమె తీరుబడిగా మేగజైన్ చూస్తూంది.

'పిక్చర్ ప్రోగ్రాం ఉందని గుర్తులేదా సరూ!' అంటూ ఆమెచేతిలోని పుస్తకం అందుకున్నాడు

సరోజ యేదో జ్ఞాపకం తెచ్చుకున్నట్లు చూసి, 'సారీ, మిస్టర్ శేఖర్ !' అన్నది.

"ఏమిటి సరూ? నీవనేది?" అని అడిగాడు.

"నిన్నను అనుకోకుండా నా ఫ్రెండు కమలా, ఆమె బ్రదర్ వచ్చారు. బలవంతం చేస్తే పిక్చర్‌కి వెళ్ళవలసి వచ్చింది" అన్నది అంతలోనే శేఖరానికి చికాకు వేసింది.

"నేను సెలక్టుచేసిన ప్రోగ్రాంకంటె నీఫ్రెండూ బ్రదరూ ఎంచిన ప్రోగ్రాం నీకు యెక్కువన్న మాట" అన్నాడు.

"నేనేం చేయను శేఖర్ ! కాదనలేక పోయాను" అన్నది.

"అబద్ధాలాడే కంటె నాతో రావడం యిష్టం లేదనీ చెప్పరాదూ?" అన్నాడు కొంచెం తీవ్రంగా.

"ఇదివర కెప్పుడూ నీతో రాలేదా శేఖర్? వింతగా మాట్లాడుతున్నా వేమిటి?" అన్నది సరోజ.

"నీ ధోరణికూడ వింతగానే ఉంది. పరాయి వాళ్ళంతా నీకు యెక్కువగా కన్పిస్తున్నారు." అన్నాడు. సరోజకు అర్థమైంది. ఆమె అహం దెబ్బతింది.

"ఎంత చదువుకున్నా, మంచి పొజిషన్‌లో ఉన్నా నీ సంకుచిత తత్వాన్ని పోగొట్టుకోలేక పోయావు శేఖర్ ! నిన్ను చులకనగా చూస్తున్నా రేమోనని అనుమానించి బాధపడే నీవు ఒక్కనాటికీ సుఖపడలేవు. ఒకరిని సుఖపెట్టలేవు. మన జీవితాలు సమానాంతరంగా ఉండిపోవడమే ఉత్తమం" కోపంగా, విసురుగా లేచి పోయింది. శేఖరం తెల్లబోయాడు. సరోజ ప్రవర్తన కోపం తెప్పించింది. కాని దానికి తనే కారణమని స్ఫురించలేదు. గబగబా మెట్లుదిగి వెళ్ళిపోయాడు

ఇంట్లో అడుగు పెడుతున్న శేఖరం, "టెలిగ్రాంసార్" అన్న కేకతో ఆగిపోయాడు. వణికే చేతులతో సంతకం చేసి విప్పాడు.

"మంజు సీరియస్. స్టార్ట్ ఇమీడియట్లీ"

— [illegible]

ట్రేలోకి విసిరేసిన ఉత్తరాలు గుర్తొచ్చాయి మనస్సులోని బాధ తీవ్రమై, ఉపేక్షా భావం నీరసించింది.

ఆరాత్రి ... కాబోయే భార్య సరోజతో "వార్ అండ్ పీస్" చూస్తూఉండవలసిన శేఖరం ఆవేదనతో మెయిల్ యెక్కాడు.

♦ ♦ ♦

శేఖరం చిన్నతనంలోనే తల్లి దండ్రుల్ని కోల్పోయాడు. మేనమామ అయిన శ్రీరామమూర్తి చేరదీశాడు.

శ్రీరామమూర్తి ఉదారస్వభావాన్ని, ఐశ్వర్యాన్ని స్వంతం చేసుకున్న వ్యాపారస్తుడు. అతనికి కూతురు మంజు ఆరవప్రాణం.

శేఖరం ప్రకృతి విచిత్రమైంది. ఎవరితో కలియక ఒంటరిగా ఉండేవాడు.

"నీకెవరూ లేరుకదూ! అందుకే మంజూ వాళ్ళింట్లో ఉంటున్నావు, అని ఎవరైనాకొంటె పిల్లలంటే, తనకేదో లోటు కలిగినట్లు చిన్న బుచ్చుకునే వాడు.

"కారులో స్కూలికి వెళదాం, రా శేఖరం" అని మంజూ పిలిచేది.

"నీవు గొప్పదానివి. నీతో నేను కారులో రాను. నడిచే వెళ్తానులే" అని పరుగెత్తేవాడు.

శేఖరం స్వభావం శ్రీరామమూర్తిని బాధించింది. పన్నెండేళ్ళకే శేఖరంలో యేర్పడిన బేధ భావం ఆశ్చర్యాన్ని కలిగించింది. హాస్టల్లో పెట్టాలని ప్రయత్నించాడు. కాని మంజు ఒప్పుకోలేదు.

♦ ♦ ♦

సంవత్సరాలు గడిచాయి. మంజు బి. ఏ. శేఖరం ఎమ్. ఏ. చదువుతున్నారు.

మంజు అందం, తెలివి తేటలు, మంచి

విద్యార్థినులూ ఆమె స్నేహం కోసం తాపత్రయపడేవారు. ఆమెకూడ అందరితో సరదాగానే ఉండేది. కాని అది శేఖరానికి సహించరానిదిగా ఉండేది.

"మంజూ! మీకు వ్యాసరచన పోటీలో మొదటి బహుమతి వచ్చింది. మైహార్టీ కంగ్రాచ్యులేషన్స్ అంటూ ఒకరోజు ఆమె సహపాఠి. ప్రభాకర్ అభినందించాడు. మంజు నవ్వుతూ "థ్యాంక్సు" అన్నది, ఆ దృశ్యం చూసిన శేఖరం మండిపోయాడు.

'ఆ బ్రూట్‌తో నీకు స్నేహమేమిటి మంజూ?' అన్నాడు అధికార పూర్వకంగా. మంజు తెల్లబోయింది.

'ప్రభాకర్ చాల మంచివాడు శేఖరం! అయినా అభినందించినప్పుడు సమాధానం చెప్పకపోతే యేం బాగుంటుంది?' అన్నది.

'అవునులే! డబ్బున్న వాళ్ళంతా నీకు మంచి వాళ్ళుగానే కనబడతారు. అయినా యీ నిర్భాగ్యుడి సలహా లక్ష్యపెట్టవలసిన అవసరం యేముందిలే', అన్నాడు. మంజు బాధ పడింది. నిజానికి ఆమెకు అతన్ని లక్ష్యపెట్ట వలసిన అవసరం లేదు. కాని యెదిరించలేక పోయింది.

'నేనూ-మీరూ' అని మన మధ్య అగాధాన్ని యెందుకు సృష్టిస్తావు శేఖరం? డబ్బుకీ, మనస్తత్వానికీ సంబంధమేముంది?' అన్నది.

'ఆ సంబంధ మేమిటో నీకే బాగా తెలియాలి', కోపంగా అన్నాడు.

చదువుకుంటూ, నాగరిక ప్రపంచంలో మెలగుతున్నా సంకుచిత మనస్తత్వంతో బాధ పడే శేఖరం తనకు దూరమైతే యెటువంటి భయంకర పరిస్థితుల నెదుర్కోవలసి వస్తుందోనని ఊహించేసరికి మంజు కంపించింది.

ఒక్కొక్కసారి శేఖరాన్ని తనకు

తనకు అర్థమైన శేఖరం సౌఖ్యం తన మీదనే ఆధార పడుతుందని ఆలోచించినప్పుడు గర్వంతో కూడిన ఆనందాన్ని పొందేది.

తననంటిటి పెట్టుకొని తిరిగే మంజు అంటే శేఖరానికీ మధుర భావనలు లేకపోలేదు. కాని 'ఇన్‌ఫీరియారిటీ కాంప్లెక్సు' దాన్ని కప్పేసేది. అందుచేత నిర్మల హృదయంతో తన ప్రేమను వెల్లడి చేయలేకపోయాడు.

◆ ◆ ◆

రిజల్ట్సు చూసుకున్న మంజు, శేఖరం ఒకరి నొకరు చిరు నవ్వులతో అభినందించుకున్నారు.

ఒక నాటి మధ్యాహ్నం ఎక్సు ప్రెస్‌లో ఇంజనీరు రాము దిగాడు. చాల సంవత్సరాల తర్వాత మేనత్త కూతురైన మంజును, శ్రీరామమూర్తిని చూడటానికి వచ్చాడు.

'హల్లో రామూ', అంటూ మంజు సంతో షంతో యెదురు వెళ్ళింది.

'చాల పెద్దదానివై పోయావే', హాస్యంగా నవ్వుతూ వీపు తట్టాడు.

తెల్లబోతూన్న శేఖరానికి రామును పరిచయం చేసింది మంజు.

సాయంత్రం రాము పిక్చర్ ప్రోగ్రాం వేశాడు. మంజు తన రూములో జడ వేసుకుంటూ ఉంటే శేఖరం వెళ్లి కుర్చీలో కూర్చున్నాడు.

'ఎక్కడికైనా ప్రయాణమా మంజూ?' తెలియనట్లు అడిగాడు.

"అందరం పిక్చర్‌కి వెళ్ళబోతున్నాం", మంజు నవ్వింది.

'మధ్య నేనెందుకూ? మీరు సరదాగా వెళ్ళండి', అన్నాడు నిష్ఠూరంగా.

'నీవుంటే సరదాకి లోటా? నాన్నగారు కూడా వస్తున్నారు', అన్నది

'లోటు కావచ్చు కనుకనే అన్నాను',

'ప్రతి మాటకు విపరీతార్థాలు తీస్తావేం శేఖరం?' అన్నది బాధగా.

'ఎదురుగా కన్పిస్తూన్న దృశ్యాన్ని అర్థం చేసుకొని చెప్పిన మాటలు విపరీతా లెందుకవుతాయి. మంజూ!' విసురుగా వెళ్లిపోయాడు. మంజు కళ్ళు నీళ్లతో నిండాయి. శేఖరం తన్నెంత ఘోరంగా అర్థం చేసుకున్నాడు?

రాము బలవంత పెట్టినా శేఖరం రానని నిష్కర్షగా చెప్పాడు.

"నీవు గాని పోట్లాడావా మంజూ?" అన్నాడు రాము నవ్వుతూ. ఆ మాటల్లోని మధుర భావాన్ని శేఖరం మూర్ఖ హృదయం గ్రహించలేక పోయింది. మంజు వెల వెల పోయింది

నాలుగు రోజులు హాయిగా గడిచాయి. శ్రీరామమూర్తి కూడ ఉత్సాహవంతుడై వారితో కలిశాడు. కాని శేఖరం ముభావంగా ప్రవర్తించాడు.

స్నేహితుడిని చూడటానికి ఊటీ వెళ్ళి తిరిగి వచిన రాముకి హాల్లో దిగులుగా కూర్చున్న మంజు కన్పించింది. విసురుగా, కోపంతో మేడ మెట్లెక్కుతున్న శేఖరాన్ని కూడ చూశాడు. రాము విషయాన్ని సరిగానే ఊహించాడు. మంజును చూసేసరికి జాలివేసింది.

'నా రాక మీ మధ్య విరోధాన్ని కలిగిస్తుందను కోలేదు మంజూ! నేనేమైనా యెక్కువ చనువుతో నడచుకొని ఉంటే మన్నించు', అన్నాడు.

మరునాడు శ్రీరామమూర్తి యెంత బలవంతం చేసినా రాము వినక పనుందని వెళ్ళి

"రాము వెళ్లి పోయాడు. నీకేమీ తోచడం లేదు కదూ! " అన్నాడు శేఖరం నిగూఢంగా నవ్వుతూ. మంజు మౌనంగా ఉండిపోయింది.

"బీచ్ కి వెళ్దాం వస్తావా?" అని అడిగాడు.

"నా ఒంట్లో బాగులేదు. నేనెక్కడికీ రాలేను", అన్నది మంజు. అంతలోనే శేఖరానికి కోపం వచ్చింది.

"నీ హోదాకి నేను తగను. రాము అయితే ఇంజనీరు కాబట్టి నీకు అభ్యంతరం ఉండదు. ఈ నిరుద్యోగితో రావడం నీకు నామోషి కదూ,'

"నీ యెడల తిరస్కార భావంతో ఉన్నట్లు అనుమానించి బాధ పడతావేం శేఖరం? రాము నాకు అన్నయ్య లాంటి వాడు. చిన్న తనం నించి కలిసి పెరిగినా నన్ను అర్థం చేసుకోలేదు. అన్నది గాద్గదికంగా.

"మాటలకూ, చేతలకూ చాలా భేధంఉంది మంజూ!" శేఖరం కంఠంలో ద్వేషం, అసూయ తొణికిస లాడాయి. మంజు సోఫాలో వాలి పోయి వెక్కి వెక్కి యేడవ సాగింది. తను రాముతో యెన్నడూ మితిమీరి తిరగలేదు. శేఖరాన్ని తను వివాహం చేసుకోబోతున్నదని గ్రహించిన రాము యెన్నోసార్లు అందరిలోనూ హాస్యం చేశాడు! అవన్నీ శేఖరానికి అర్థమే కాలేదా?

రాత్రి యెనిమిదైంది. మంజు కిటికీ దగ్గర నిల్చుని ఉంది.

"నాకీ యింట్లో స్థానంలేదు మంజూ! నేను వెళ్ళి పోతున్నాను," అన్నాడు శేఖరం గది గుమ్మంలో నుల్చుని.

'ఆత్మీయులను యెవరూ యెన్నడూ హీనంగా చూడరు శేఖరం. అటువంటి ఘోరమైన అపోహతో వెళ్ళి పోతాననడం నేను సహించలేను."

"మాటలతో మధ్య పెట్టాలని ప్రయత్నించకు మంజూ? మనుష్యుల మనస్తత్వాలు అర్థమైపోయి నతరువాత ఇంకా దేన్నో పొందుతానని ఆశించడం తెలివి తక్కువ. నా ఉనికి మీాకు కూడ అయిష్టంగా తోచవచ్చు. అన్నాడు. ఎన్ని విధాలా శేఖరంలో మార్పు తేద్దామని ప్రయత్నించినా, మూర్ఖంగా తన అభి ప్రాయాలనే బలపరచుకో చూస్తున్న అతనితో మంజు యిక మాట్లాడలేక పోయింది.

నల్లని కళ్ళతో మెరుస్తున్న నీటిబిందువులతో మలచిన శిల్పంలా ఉన్న మంజును క్షణంసేపు చూసి శేఖరం ముగ్ధుడయాడు. ఆ సౌందర్య రాశిని తన చేతుల్లో యిముడ్చుకొని, "నన్ను మన్నించు మంజూ! నేను నీవాడినే" అంటూ లాలించాలనిపించింది. కాని కరుడుకట్టిన ద్వేషం వెనక్కు లాగింది.

'గుడ్ బై మంజూ!' మెట్లు దిగాడు.

'వెళ్లిపోకు బావా! నా సర్వస్వం నీవే' అంటూ మంజు అతని వెనుకనే పరుగెత్తింది. కాని అతను తిరిగిచూడలేదు. మంజు కాలుజారి మెట్లపైనించి పడిపోయింది. స్పృహ వచ్చేసరికి తండ్రి మంచం ప్రక్కన కనబడ్డాడు.

"శేఖరం వెళ్లిపోయాడు నాన్నా!' అన్నది కన్నీళ్ళతో.

"ఆ మూర్ఖుడి కోసం బాధ పడకమ్మా!" అన్నాడు శ్రీరామమూర్తి.

'శేఖరాన్నిరప్పించునాన్నా! నేనే అతనికినచ్చ చెప్పలేకనొప్పించాను, అని ముఖంత్రిప్పుకుంది.

మంజు ఆవేదన శ్రీరామమూర్తిని కలవర పరచింది. చిన్నతనంనించి ప్రేమతో ఆదరించినా గౌరవాన్ని చూపకుండా, ప్రేమమూర్తి మంజును కాదని వెళ్ళి పోయిన శేఖరం మూర్ఖత్వానికి

మంజు శేఖరం ఉత్తరం వ్రాస్తాడేమోననే ఆశతో చాల రోజులు నిరీక్షించింది. కాని ఆమెకు నిరాశ ఎదురైంది.

సంవత్సరంగడిచింది.నిరుత్సాహమూ,బాధా పేరుకోగా మంజు మనోవ్యాధితో మంచంపట్టింది.

ఒకరోజు శ్రీరామమూర్తి పేపరు చూస్తున్నాడు. ఐ. ఏ. యస్ లో విజయం పొందిన శేఖరం చిత్తూరులో అసిస్టెంటు కలెక్టరు నియమింప బడినట్లు ప్రకటించారు. తండ్రీ కూతురు ఎంతో ఆనందించారు.

శ్రీరామమూర్తి అభినందిస్తూ ఉత్తరం వ్రాశాడు.

♦ ♦ ♦

మేనమామ ఉత్తరం చూచుకొని శేఖరం తిరస్కార భావంతో నవ్వుకున్నాడు. కాని మనస్సులో అర్థంకాని బాధ తొంగిచూచింది.

అక్కడే మరొకపెద్ద ఆఫీసర్ కూతురైన సరోజతో స్నేహమేర్పడింది. ఆమెతో ఎంత సరదాగా తిరిగినా మంజు దీనస్వరూపం కళ్ళ ఎదుట్నే ఉండేది. సరోజ గర్వంగా, హుందాగా మాట్లాడితే, నిరాడంబరంగా, అణకువతో మసిలే మంజును తల్చుకొని తెలియని బాధను పొందేవాడు.

సరోజను వివాహం చేసుకోవాలని నిశ్చయించుకున్న శేఖరం. గతజీవిత స్మృతులను మనస్సులోంచిచెరుపుకొందుకు వ్యర్థప్రయత్నంచేశాడు.

♦ ♦ ♦

కాని....! పర్యవసానం !

సరోజ తిరస్కృతి. దానికికూడ తనే కారణం సహనంలేని సరోజ చిన్న సంఘటనతోనే తనను దూరం చేసుకుంది. మంజు తన యెడలగల అనురాగాన్ని వ్యక్త పరచినా తను అపార్థం చేసుకొని దూరమయాడు. మంజు ఎలా ఉన్నదో? మానవత్వంలేని తను మంజు మరణానికి కారకుడైతే! ఏ శిక్షా తన పాపానికి చాలదు!!

ట్రెయిన్ వాల్తేరులో ఆగింది. ఆలోచనల్లోంచి తేరుకున్న శేఖరం గబ గబా బైటికి నడిచాడు.

శేఖరం నేరస్థునివలె గదిగుమ్మంలో అడుగు పెట్టాడు. పాలిపోయి మంచాన్ని అంటుకుపోయిన మంజు ఆయాసంతో మూల్గుతూంది. శ్రీరామమూర్తి తలచేతులలో పెట్టుకొని ప్రక్కనేకూర్చున్నాడు.

'నేనొచ్చాను. మంజు!' అంటూ శేఖరం ఆమె మంచం వద్దకు వెళ్ళాడు.

'బావా!' కాంతి తరిగిపోతున్న ఆమె కళ్ళు ఒక్కసారి నైరాశ్యంతో కూడిన ఆనందంతో మెరిశాయి.

'నీకు తీరని ద్రోహం చేశాను మంజు! క్షమింపబడటానికి అనర్హుణ్ణి!

"ధనవంతులు మనిషి విలువను రూపాయి అణా పైసలలో లెక్కిస్తారని భావించి పొరపడ్డాను. అందుచేత చులకనగా చూస్తున్నావేమోననే అనుమానంతో, నీయెడలగల అనురాగాన్ని ప్రకటించుకోలేక నిన్నుచాల బాధ పెట్టాను. ప్రేమైకహృదయాన్ని కాలదన్ని ఓడిపోయాను" శేఖరం ఆవేదన అంచులుదాటింది.

"ఈ నాటికైనా నన్ను అర్థం చేసుకొని వచ్చావు. నాకదే యెంతో సంతోషంగా ఉంది శేఖరం!" మంజు ఆయాసంతో కళ్ళుమూసుకుంది.

'మంజు! మంజు!' అంటూ ఆమె మంచం మీదకూర్చొని ప్రేమతో నుదురుస్పృశించాడు.

వాలిపోయే కళ్ళను తండ్రివైపు త్రిప్పి రెండు చేతులూ జోడించింది. అంతే! ఆమె జీవితం అంతమై పోయింది.

మూర్ఖంతో తనను ప్రేమించే వ్యక్తులను పోగొట్టుకుని పరాజితుడైన శేఖరం తీరని వ్యథతో భారంగా బైటికి నడిచాడు. ★

జన్మదిన సందర్భంలో :

హెలెన్ కెల్లర్ ఉద్యమం

దేశ దేశాల సంఘాల సహాయార్థం స్థాపింపబడిన అమెరికన్ ఫౌన్‌డేషన్ అధ్వర్యాన ఇక్కడ హెలెన్ కెల్లర్ ప్రపంచ అంధుల సహాయోద్యమానికి లాంఛనంగా అంకురార్పణ చేసింది. జూన్‌లో జరగబోయే హెలెన్ కెల్లర్ 80 వ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమెను సమ్మానించే నిమిత్తం జరిపే ఈ ఉద్యమం ద్వారా మొత్తం ప్రపంచంలోని అంధులకు శిక్షణనిచ్చి, జీవనోపాధి కల్పించే కార్యక్రమాలు ఇతోధికంగా సాగవచ్చును.

ఈ సమావేశంలో సమితిలోని అమెరికా, ఇండోనేషియా ప్రతినిధులు ఉపన్యసించారు. ఇతర దేశాల ప్రతినిధులు చాలామంది ఇందు పాల్గొన్నారు. ప్రఖ్యాత బధిర అంధ రచయిత్రి విద్యావేత్త మిస్ హెలెన్ కెల్లర్ ఈ సమావేశానికి హాజరు కాలేకపోయింది. ఆమె సహాయకురాలు మిస్ పాలీ థాంప్సన్ అనారోగ్య కారణంగా తాను రాలేకపోయానని తెలిపింది. సంతోష పూర్వకమైన ఈ ప్రత్యేక అవకాశం కల్పించి నన్ను ఆశీర్వదించారు. అని మిస్ హెలెన్‌కెల్లర్ తను సతీమణి కాథరైన్ కార్నెల్‌కు వ్రాసిన లేఖలో తెలియజేసింది.

ఈ సమావేశంలో అమెరికా రాయబారి హెన్రీ కాబట్ లాడ్జి ఇట్లా ప్రసంగిస్తూ.

"మన దేశంలోనూ, ప్రపంచంలో పలు తావులలోనూ ప్రయివేటు పౌరులు తలపెట్టిన సత్కార్యాలు మన జాతీయతత్వ ఉన్నత భావాలను వేనోళ్ళ చాటుతవి.

"మానవులందరినీ స్నేహ సౌహార్ధాలతో బంధించే ఒక తత్వం ఉన్నది. ఇది ప్రతి దేశంలోనూ, ప్రతి నగరంలోనూ కనిపిస్తున్నది. బాధ పడుతున్న తోటి మానవులకు జాలితో సహాయం చేయటమే దీని లక్ష్యం."

మిస్ హెలెన్ కెల్లర్ మహాత్మురాలు. అత్యుత్తమురాలు. ఆమె బాధలు ఆమెను దుఃఖంలో ముంచివేయక ఆమె హృదయాన్ని కరుణారసంలోనింపివేసినవి. ప్రథమ ప్రపంచ మహా యుద్ధంలో అంధులైన ఫ్రెంచి సైనికుల సహాయార్థం ఈ ఫౌండేషన్ 40 ఏళ్ల క్రితం స్థాపింపబడింది. ఈనాడు ఈ సంస్థ ఆసియా, మధ్య ప్రాచ్యం, లాటిన్ అమెరికాలకు విస్తరించింది. అంధుల సహాయార్థం స్థాపింపబడిన సోదరసంస్థలతో సమైక్యమైంది.

"ఏజాతిబలమైనా దానితత్వంమీద ఆధారపడుతుంది."

"ఈ విధంగా ఆలోచినట్లయితే హెలెన్‌కెల్లర్ ప్రపంచోద్యమం మూలంగా జరుగుతున్న కరుణా పూరితమైన కార్యక్రమాల వల్ల అనేక దేశాలు ఎలా బలీయమవుతున్నవో అవగాహన అవుతుంది" అన్నారు లాడ్జి.

ఇండోనేసియా రాయబారి అలీ శాస్త్రమి జోజో ప్రసంగిస్తూ హెలెన్‌కెల్లర్‌ను తమ దేశ ప్రజలు బాగా ఎరిగి ఉన్నారనీ, ఆమెను వారు ఎంతో గౌరవిస్తారనీ అన్నారు. జకార్తాలో బ్రెయిలీ ముద్రాక్షర శాల స్థాపించటంలో హెలెన్ కెల్లర్ వహించిన ప్రముఖ పాత్ర జ్ఞప్తికి తెచ్చారాయన. ఖండాంతర అంధుల అమెరికన్ ఫౌండేషను స్కాలర్‌షిప్ సహాయంతో పాఠశాల డైరెక్టరుకు శిక్షణ, అంధులకు సహాయం చేసేటయుకు కావలసిన పరికరాలు లభించినవనీ, ప్రత్యేక టీచర్ల ట్రైనింగ్‌వల్ల చాలా మంది ఇండోనీసియన్లకు జీవనోపాధి కలిగిందన్నారు.

సామాన్య అంధులకు, రాజకీయాలకు అతీతమైన మానవ కారుణ్య ధ్యేయాన్ని ఈ ఫౌండేషనూ, హెలెన్ కెల్లర్ ఉద్యమం ప్రతిబింబిస్తుంది, అన్నారు డాక్టర్ శాస్త్రోమిజోజో.

నర్సు - మిడ్‌వైఫ్‌లకు శిక్షణ

తెలుగు మీడియంలో కనీసము 8 వ తరగతి అర్హత కలిగి, 17 సం॥ లకు పైన 30 సం॥ ల లోపు వయస్సు కలిగివుండి, ఆక్సిలియర్ నర్స్— మిడ్‌వైఫ్ కోర్సులో శిక్షణ పొందదలచిన అభ్యర్థులు తమ దరఖాస్తులను మద్రాసు— 28, ఆంధ్ర మహిళా సభ నర్సింగుహోమ్, మెడికల్ సూపరింటెండెంటుకు పంపుకొనవచ్చును. ఒక రూపాయి మణిఆర్డరు ద్వారా పంపి పూర్తి వివరములు తెలుసుకొన వచ్చును. నిర్ణీత ఫారములో దరఖాస్తులు 30-6-59 లోగా తీసుకొనబడును.

తీయగా తీయగా రాగం!

మూలగ్గా మూలగ్గా రోగం!!

శ్రీమతి పవని నిర్మలప్రభావతి

రాత్రి పదీ —పదకొండు గంటల ప్రాంతంలో —సుమారుగా నిద్ర పట్టుందే సమయంలో హఠాత్తుగా ఇల్లుగలాయన కంఠం హై ట్యూనులో వినిపిస్తోంది కేకల రూపంలో. ఇదేమిటా అనుకుని ఆశ్చర్య పోయాం మా దంపతులం. పోను పోను ఆ కేకలు మూలుగుగా మారడం— మళ్ళీ కేకలు ఇలా వుంది, కనుక్కొద్దామనుకుని మేడదిగి వచ్చాం. మంచంమీద ఆయనా, కింద కూచుని విసురుతూ ఆవిడా పక్కనే చిన్న స్టూలుమీద ఒకటి రెండు మందు సీసాలు, ఔన్సుగ్లాసు వున్నాయి. సరే ఇక అడగట మేముందీ? పాపం ఎలా వుందోననే గాభరాతో మావారు గబగబ మంచం దగ్గరసావెళ్ళి మూలిగే మనిషిని ఆపాదమస్తకం పరిశీలనగాచూస్తూ నుదుటిమీదచెయ్యి వేశారు. "ఓయ్‌బాబోయ్—చచ్చిపోతున్నానే!" అని కేకేశారాయన. మావారిచెయ్యి ఎలక్ట్రిక్‌షాక్ తిన్నట్టు ఇవతలికొచ్చింది.

'ఏమిటి జబ్బు?' అన్నాను ఆవిడతో,

"జ్వరం!" అంది నిర్లిప్తంగా.

"ఎంతవుందేమిటి?" మావారు కంగారుగా అడిగారు.

"హుఁ తొంభై ఎనిమిదీ పాయింట్ తొమ్మిదీ!" మూలుగుతూ హీనస్వరంతో జవాబిచ్చారాయన.

మా ఇద్దరి ముఖాలు ఏ కవిగానీ ఆ సమయంలో చూచుంటే- ఆ తెలుపును కొత్తగా వెల్లవేయించిన గోడతోనో పోల్చేవాడేమో! మాట్లాడకుండా వచ్చేశాం.

ఆయన్ను గురించి ఆలోచించే కొద్దీ నాకు నవ్వూ, కోపమూ, చిరాకూ ఒకదాని తర్వాత ఒకటిగా వచ్చాయి తొంభై ఎనిమిది పాయింట్ ఏడు ఓ టెంపరేచరేనా? మామూలు వాళ్ళది జ్వరంగా అనుకుంటారా? అనుకుంటారే అనుకోండి—అంత అఘాయిత్యమా? ఇక ఏనూరు డిగ్రీలో వుంటే ఆ ఇల్లాలు బ్రతగ్గలదాఅని, అలవాటయి పోయిన ప్రాణి కాబట్టి తట్టుకుంది— అదే మరొకరైతే ఎంత బేజారెత్తిపోతారాయన కొండకేకలకూ!

పై రకంవాళ్ళు నాకు తెలిసినంతలో చాలా మంది వున్నారు. వాళ్ళకు జబ్బురావడం ఒకఎత్తు. సేవచేయించుకోడం మరోఎత్తు. ఆ చేసిన మనిషి బ్రతికి బయటపడగల్గడం మాత్రం అనూహ్యం. దురూహ్యంగావుంటుంది. ఇకపైవారికి మొండితనం, బద్ధకం, సమాన పాళ్ళలో వుంటాయి. ఖర్మంచాలక ఏజ్వరమో వస్తుందనుకుందాం చచ్చీచెడి మందూ మాకూ తెప్పించి పెడ్తామా! ఉహూ దాన్ని గొంతులో పోసుకోటానిక్కూడా కష్టమే! ఇంట్లో సర్వచాకిరీ చేసుకు వచ్చినఇల్లాలో, అమ్మో, ఆ సమయానికి బ్రతిమాలుతూ వచ్చి మందు గొంతులో పోయ్యాలి. పోనీ అంత లేవలేని మహావ్యాధా? అంటే కాదు. మంచంమీద దర్జాగాకూచుని పథ్యంనాడు తనక్కావలసిన భోజనపదార్థాలను గురించీ, తమకిష్టమైన పిండి వంటలను గురించీ. వాటిని తయారు చేసే పద్ధతితోసహా గంటన్నర లెక్చర్లిస్తుంటారు. మరి మందు దగ్గరికొచ్చే సరికి ఓపికే నశించిపోతుంది అదేం తమాషో!

పై తెగలో స్త్రీలు పురుషులూ అనే జాతిభేదం లేదు లెండి. ఇద్దరూ ఒకర్నొకరు తీసిపోరా విషయంలో కొందర్ని చూస్తుంటే.

. పిన్ని ఎప్పుడేనా జలుబూ దగ్గును గురించి లెక్చరిచ్చిందంటే - ఆవిడా సమయంలో ఆ తీవ్ర వ్యాధితో, బాధతో అవస్థపడ్తునట్టు శ్రోతలు గ్రహించాలన్నమాట. మరో అరగంటలో ఆవిడ మంచంమీద వుంటుంది. కోడలుగానీ, అక్కయ్యగానీ, కషాయంతెస్తే నోరుకూడా తెరవదు. రొంప తగ్గిన వారంరోజుల తర్వాత, పెరట్లో చెప్పులువేసుకు వదిన తెచ్చిచ్చిన వేన్నీళ్ళతో ముఖం కడుక్కుంటుంది. జరిగిన వారం పదిరోజులూ ఇంట్లో వాళ్ళబాధ దేవుడిక్కూడ అర్థంకాదు. పనంతా చూచుకు మంచం దగ్గర్నుంచీ భోజనం వరకూ. అలా అందరికీ జరుగుతుందని అనటంలేదుగానీ - పిన్నిలాంటి వాళ్ళలా జరిపించు కుంటారు.

సరే జబ్బు రావడం - మందుతాగడం, సేవచేయించుకోడం, అన్నీ సక్రమమైన పద్ధతులలో జరిపించుకునే మరో తెగవాళ్ళున్నారు. వాళ్ళ పలవరింతలూ, సంధి మాటలూ వింటూంటే మొదట్లో తమాషాగా వున్నా తర్వాత మాచెడ్డ చిరాకేస్తుంది. అలాటివాళ్ళలో బాబాయి అగ్రగణ్యుడు. కాళ్లోముల్లు గుచ్చుకున్నా, కంట్లోనలుసు పడ్డా, చేతివేలు గీచుకున్నా, చేతిలోకొద్దిగా దురదపుట్టినా ఆయనచేసే రామంధాళీ చూస్తే, పలవరింతలూ, పిచ్చి

మాటలూ వింటూంటే నయంకాని ఏ వ్యాధోవచ్చి, హతెలీనివాళ్ళుకూడా బలాదూర్ అని పిలుస్తారు!

కళ్ళు మూసుకుని పడుకోవచ్చునా? ఉహూ అలా పడుకోడు. "ఇదుగో అమ్మాయ్! కట్టెలు తెప్పించారేమో కనుక్కో- (తగలపెట్టడానికి,) నాకింద వుండే పరుపు తీసేయ్యండి. వృధాగా అవతల పారెయ్యాలి (ముందు చూపు!) మన పక్కింటి రామనాధంగారూ, ఎదురింటి మల్లయ్యగారు, వెనకింటి శేషయ్యగారూ వున్నారేమో కనుక్కోమను అన్నయ్యను, ఆ తర్వాత ఇబ్బంది పడ్తారు. మీ పిన్నికి ధైర్యం చెప్పండి. వుట్టి సత్తికాల మ్మనిషి– ఏ అఘాయిత్యం చేస్తుందో!" ...ఇలా ప్రాయాలంటే ఎన్నో వున్నాయి, రొంప పట్టినప్పుడల్లా, ఒళ్ళు వెచ్చపడ్డప్పుడల్లా ఇలాంటి బోధలు- అప్ప గింతలూ వింటుంటాం కనుక మా కంత కష్టమని పించదు. ఏ కొత్తవాళ్లో వింటే నిజంగా హడలెత్తి పోతారు. అలాగే అప్పగింతలు చెప్పే సమయంలో పిన్ని వస్తేగానీ బాబాయికా సంధి కుదరదు. ఆ సామర్థ్యం ఆమెలో మాత్రం వుంది.

ఇది ఇలా వుంటే జబ్బొస్తే అవతలి వాళ్ళను ఎంత ఎక్కువగా ఏడిపిద్దామా అనే మెంటాలిటీ వాళ్ళుకొంచరు. తెల్లవార్లూ, కాళ్ళు పట్టడమో, తల ఒత్తడమో చేస్తుం డాలి. విసనకర్ర ఆడ్తుండాలి. ఇక మళ్ళీ తెల్లవారి లేచి తమ సపర్యతోపాటు ఇంటి పనులు వుంటాయనే జ్ఞానం వాళ్లకుండదు. ఇలాంటి వాళ్ళు ఆడవాళ్లల్లో కూడా వున్నారుగానీ, అట్టె జరుగుబాటు వుండదు గాబట్టి అది ప్రదర్శితం కాదనుకుంటాను. అయినప్పటికి మా ఫ్రెండ్ జలజను చూస్తే నాది దురభిప్రాయమేమో ననిపిస్తుంది.

దానికప్పుడప్పుడూ తలనొప్పి పాలుమాలిగా వస్తుం టుందట. ఆ రోజు సాయంత్రం ఐదున్నర గంటలకు నేను వాళ్ళింటి కెళ్లేసరికి ఆసీన్ చూచి ఆశ్చర్య పోయాను.

"చచ్చీచెడీ ఆఫీసు నుండి వచ్చానా? నీ మందూ మాకూ కూడా నేనే చేతికివ్వాలా? టేబిల్ మీద వున్న టాబ్లెట్స్ మింగలేవా? నేనెవచ్చి ఇవ్వాలా? నీదేం పోయిందీ? అల్లాగే మింగవ్! రేపు మళ్లీ ఆ డాక్టర్ల దగ్గరికి తీసుకెళ్ళలేక నా. వూపిరి పోతుంది..." జలజ ఆమెను శ్రీవారు కేకలేస్తున్నారు. ఓపిగ్గా సోఫాలో కూచుని ముక్కూమొహం ఏకం చేసుకొంటోంది అది. నన్ను చూచి ఆయనలా వెళ్ళిపోయారు. ఏమిటే సంగ తంటే? ఎక్కిళ్ళు పెడుతూ చెప్పింది. "నాకేమిటో ఆ వెధవ మాత్రలు మింగాలంటే అసహ్యం, ఓపికాలేదు, ఓరెండు టేబ్లెట్స్ తీసిచ్చారో లేదో ఎంత కేకలేశారో!"

తాత్కాలికంగా ఓదార్చి తిన్నగా దులిపి వచ్చాను. కొనితెచ్చిన మాత్రలు మింగటానికి బద్ధకం, అసహ్యం- జబ్బు తగ్గిపోవాలి: ఇదెలా కుదుర్తుంది? పోనీ మనిషి స్పృహలో లేకుండా వుందా అంటే లేదు. లక్షణంగా స్నానంచేసి జడవేసుక, పూలు పెట్టుకున్న తనకు రెండు మాత్రలు మింగటానికి ఓపికలేదూ? ఎందుకుండదూ? అవతలి వాళ్ళెలాగేనా ఇస్తారు లెమ్మనే ధీమా నాకుంటే!

ఇలా రాసుకుంటూ పోతూంటే ఎంతేనా వుంది– ఇంతకూ చెప్పొచ్చిందేమిటంటే, జబ్బులు రాకూడదని గాదు. వచ్చినంత మాత్రాన ఎదుటి వాళ్ళ ప్రాణాలు మాత్రం తియ్యకూడదు. మనలో శక్తి వున్నవరకు పక్కన వున్న మందు మనంతట మనం టైం ప్రకారం నసుకుంటే చాలు– ఎదుటి వాళ్ళ నెత్తిన పాలు పోసి తీట్లు, జబ్బు మనుషులతోపాటు మంచి వాళ్ళు మేలుకో గలరా? అనే ఆలోచన కాస్త రానిచ్చి. మన నిద్రతో పాటు ఎదుటివాళ్ళ నిద్ర పాడుచెయ్యకుండా వుండాలి. నిజంగానే ఎక్కువ బాధగావుంటే ఎవరు కాదంటారూ! కానీ చీటికీ మాటికీ అఘాయిత్యం ఎలా భరించగలరు చెప్పండి ఎవరేనా.?

ఇక బాబాయిలా పలవరించేవాళ్ళు (స్పృహలో వుండి) కాస్తయినా అవతలివాళ్ళ కష్టసుఖాలు ఆలోచించాలి. అందరికీ వుట్టినేచావు వస్తుందా? వచ్చినా వార్నింగ్ ఇచ్చి మరీ వస్తుందా? పోనీ అలా ఏదేనా ప్రమాదం జరుగు తుందే అనుకోండి ఆ తర్వాత కార్యక్రమం బ్రతికుండే వాళ్ళు చూసుకోలేరూ? ఎన్నని చెప్పగలరు? ముందు వుట్టినే ఇంట్లోవాళ్ళని హడలగొడితే ఎలా? పై తరహా వాళ్ళతో వీళ్ళజబ్బుమాట దేవుడెరుగును గానీ, సేవచేసే వాళ్ళకు మాత్రం రెండురోజులలో జబ్బుచేసేది ఖాయం. జబ్బుతో బాధపడ్డం లేవలేని శక్తిలేని స్థితిలో అవతలి వాళ్ళచేత చేయించుకోడం తప్పని నేనను కానీ, జబ్బు సాకులో ఎదుటి వాళ్ళ ప్రాణాలు తోడెయ్యడం మాత్రం భావ్యంకాదు. శక్తివున్నంత వరకూ, స్పృహ వున్నంత వరకూ. టైంకు మందు తీసుకోడం కేకలువేసి ఒళ్ళు అలపించు కోకుండా వుంటం, అఘాయిత్యాలు చెయ్య కుండా వుండటంలాటి వాటితో మంచంలో పడుకుని ఓ బర్డన్‌లా తయారవకుండా సర్దుకు పోగలిగితే సంతోషించ దగ్గవిషయం. జబ్బుచేసిన ప్రతి ఒక్కరూ అలా వుంటా రని రాయటంలేదు సుమండీ- కొందరుమాత్రమే! ★

కొత్త పుస్తకాలు

నాజీవితకథ - నవ్యాంధ్రము
శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు.
ప్రాప్తిస్థానం :
ఆదర్శ గ్రంథ మండలి, విజయవాడ.
[512 పుటలు రూ. 7-50,]

"సామ్రాజ్యపు దండయాత్రలో
సామాన్యుని సాహస మెట్టిది?"
"ప్రభు వెక్కిన పల్లకి కాదోయ్
అది మోసిన బోయీ లెవ్వరు?"

ఇదీ ఆధునిక దృక్పథంగలవాళ్ళు, ఏ దేశచరిత్రనైనా చదువు కున్నప్పుడు అడిగే ప్రశ్న. దీనికి జవాబు రాజకీయ సంస్థల అధికార చరిత్రలలో కాక ఆ సంస్థలకి జీవితాల్ని అర్పించిన వ్యక్తుల చరిత్రల్లో దొరుకుతుంది.

నవ్యాంధ్ర చరిత్ర, దురదృష్టవశాత్తు, సమగ్రం కాదు. నాలుగు దశాబ్దాలుగా ఆంధ్రలో అనేక ఉద్యమాలు సాగాయి. అశేషమైన త్యాగాలు జరిగాయి. అయితే వాటి నన్నిటినీ క్రోడీకరించడానికి ప్రయత్నాలుకూడా, చాలా నిరుత్సాహకరమైన పద్ధతుల్లో సైతం, జరుగ లేదనడం అసత్యంకాదు.

జాతీయోద్యమంలోగాని, కమ్యూనిస్టు ఉద్యమంలోగాని మరే విషయంలోగాని ఆంధ్రుల పాత్ర చిన్నదేం కాదు. స్వరాజ్య సంపాదనలో గాంధీజీ ఆంధ్రుల మీాద ఎక్కువ ఆశలు పెట్టుకున్నారు. ఇక కమ్యూనిస్టుల జయాపజయాలు ఇటీవలిచరిత్రే ! అయితే అఖిలభారత స్థాయిలో వీటిప్రాముఖ్యం ఎందుకో అందరూ తగ్గిస్తారు. "భోగరాజు పట్టాభి సీతా రామయ్యగారు రచించిన కాంగ్రెసు చరిత్ర ... లో ఆంధ్రులు నడిపిన యుద్యమముల గూర్చి గాని, చేసిన త్యాగముల గూర్చిగాని ఎట్టి తబిసీళ్లులేవు."

ఈ లోపాన్ని అఖిలభారత స్థాయిలో కాకపోయినా కనీసం ఆంధ్రస్థాయిలో తొలగించడానికి స్వర్గీయ దేశభక్త కొండా వెంకటప్పయ్యగారు తమ స్వీయచరిత్రలో ప్రయత్నించి కృత కృత్యులయ్యారు. కాని దురదృష్టవశాత్తు వారి జీవిత చరిత్ర రచన సగంపూర్తవకముందే నిండు జీవితం ముగిసింది. అలాగే ఆంధ్ర కేసరి స్వీయ చరిత్రకూడా అసమగ్రంగానే మిగిలి పోయింది.

గత శతాబ్దంలో పుట్టి, జాతీయాభిమానం వొంట బట్టి, ఈ శతాబ్దంలో అడుగు పెట్టి సంస్కరణ ఖడ్గాన్ని సానబట్టి, ప్రగతి పతాకచేత బట్టి, అనేక ఉద్యమాలు తలబెట్టి, ఊడ లేసిన మూఢాచారాలని పడగొట్టి, అభివృద్ధి నిరోధకులను అరికట్టి, గట్టి సత్సంప్రదాయాలను నిల బెట్టిన అగ్ర శ్రేణి ఆంధ్ర జాతీయ నాయకుల కోవకి చెందిన శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావు గారు ఇప్పుడు తమ స్వీయచరిత్ర ప్రథమభాగం వెలువ రించారు. దీనిని ఉప్పు సత్యాగ్రహం రోజుల వరకు కథనం చేశారు. అయితే వారు కేవలం తారీఖువారీగా ఏదీ కథనం చేయలేదు. సందర్భోచితంగా పూర్వాపరాలు చర్చిస్తూ సమగ్రంగా ప్రతీ సంగతీ చెప్పడానికి ప్రయత్నించారు. ఉదాహరణకి ఆంధ్రోద్యమంగురించి ఒక ప్రకరణం రాస్తూ దాని పుట్టుక, వృద్ధి, ఇష్టసిద్ధి కూడా మొదటి ప్రకరణాలలో చెప్పేశారు. తరువాత మరో విషయం తీసుకొని మళ్ళా ఎక్కడ మొదలెట్టాలో అక్కడ ప్రారంభించి కథనం చేశారు. సజీవమైన వ్యక్తి సహజ ధోరణిలో ప్రజల చరిత్రతో జోడించి తన చరిత్ర ఎలాగ చెప్పుకోవాలో అలాగే చెప్పారు.

ఆదిలో బ్రహ్మసమాజం లేదా అటువంటి సంస్కరణ, ఆతరవాత వందేమాతరం, కాంగ్రెసు కంకణం ధరించడం. ఆంధ్ర [illegible]

హోంరూలు, మునిసిపల్ రాజకీయాలూ, వృత్తి విసర్జన, సహాయ నిరాకరణోద్యమం, ఎసంబ్లి సభ్యత్వం, రాజీనామా, ఉప్పు సత్యాగ్రహం, ఈ ఘట్టాలన్నీ గణన కొచ్చిన ప్రతీ కాంగ్రెసు నాయకుడి జీవిత చరిత్రలోనూ, కనిష్టసామాన్య గుణేజమో, గరిష్ట సామాన్య భాగ్యమో అవక తప్పదు. శ్రీ కాళేశ్వరరావుగారి జీవితం కూడా ఇన్ని ఘట్టాలలోనూ, ప్రతీమెట్టూ ఎక్కినదే. అయితే వీరు సాంస్కృతిక రంగాలలో కూడా కృషి చేశారు. విజ్ఞాన చంద్రికామండలి స్థాపన లోనూ ప్రముఖ పాత్ర వహించారు. గ్రంథాలయోద్యమ నాందీ ప్రస్తావనలలోనే కాక కొన్ని అంకాలలో కూడా పాల్గొన్నారు. ఇంతే కాక, ఒక్క మాటలో చెప్పాలంటే, ఆంధ్రలో సాగిన అన్ని ఉద్యమాలతోనూ సంబంధం పెట్టుకొన్నారు. ఆంధ్ర కాంగ్రెసు నాయకులలో చాలా మందికి తెలంగాణాతో సంబంధ బాంధవ్యాలు లేవు. అయితే అయ్యదేవర వారికి అన్ని విధాలగానూ ఆలోటు లేదు. అందుకే ఆయన జీవిత చరిత్రలో ప్రతీఘట్టం ప్రస్ఫుటంగా విశాలాంధ్ర చరిత్రని ప్రతి ఫలిస్తుంది. ఈ ప్రతిబింబాలని ప్రకరణాలలో చక్కగా చూపెట్టాలంటే ప్రతి విషయాన్ని వివరంగా విశదీకరించడం అవసరం.

శ్రీ అయ్యదేవర వారు నిష్పక్షపాతంగా, నిస్సంకోచంగా ప్రతీ విషయం గురించీ వ్రాయడానికి ప్రయత్నించి కృతకృత్యులయ్యారు. ఇందుకు వీరిని అభినందించాలి. సహాయ నిరాకరణోద్యమానికి పూర్వమే ఆంధ్రులలో మొలకెత్తిన పరప్రభుత్వ విద్వేషాన్ని స్థానిక పోరాటాలనీ విపులంగానే చర్చించారు. మాటవరసకి చెన్నప్పరెడ్డి ఉదంతాన్ని ఏ రాజకీయ చరిత్రకారుడూ యింతవరకూ జాతీయ పోరాటంలో ఒక మెట్టుగా భావించినట్టులేదుగాని శ్రీ కాళేశ్వరరావుగారు అదెంత పాత్ర నిర్వహించిందో విశదం చేశారు. ఈలాగే పల్నాటి వీరహనుమంతు ఉదంతం గుండెలు కలచేటంత విపులంగా చెప్పారు. అల్లూరి సీతారామరాజు గెరిల్లా సమరం అన్ని వివరాలతోనూ కథనం చేశారు. దార్జన్య వాదుల దేశభక్తిని సహితం కొనియాడారు. ఇంగ్లీషు నానుడి ప్రకారం దెయ్యానికివ్వవలసినదికూడా న్యాయంగా ఇచ్చారు. వాస్తవానికి శ్రీ అయ్యదేవరవారు కథనం చేసినవన్నీ ఒక చక్కని కాలంనాటి సంగతులు. "అది త్యాగము చేయుటకు ఉత్సాహ పడుచున్న కాలము. అధికారాన్ని ద్రవ్యార్జనను పంచుకుందామన్న కాలముకాదు" ఆరోజులలో సంగతులని ఆరోజులలోని పవిత్రావేశంతోనే కాళేశ్వర గారు విశదం చేశారు. ఇందుకువారు అభినందనీయులు.

శ్రీ కాళేశ్వరరావుగారు తమ స్వీయ చరిత్రకి "నా జీవిత కథ – నవ్యాంధ్రము" అని పేరుపెట్టారు. పేరుకుతగ్గట్టే నవ్యాంధ్రం గురించి అంతా, మూడు ప్రాంతాలలో సాగిన ఉద్యమాలని చెప్పుకుంటూ వచ్చారు. ముందుతరాల వారికి గుణపాఠం కాదగ్గ విషయాలు ఇందులో ఉన్నాయి. సాధారణంగా ఏ కాంగ్రెసువాదీ బయట పెట్టడానికి ప్రయత్నించని లోపాలను కూడా శ్రీ అయ్యదేవవారు ధైర్యంగా బహిరంగ పర్చారు.

ఉదాహరణకి "1952 నాటికి ఆంధ్ర ప్రజలు ఎసెంబ్లీ ఎన్నికలలో, కమ్యూనిస్టులు ఘోర హత్యలు చేసినను వారికే ఓట్లునిచ్చి బాగా దెబ్బకొట్టుటకు కారణమేమి?" అని ప్రశ్నించి అసలు కారణం బయటపెట్టారు. "1942 క్విట్ ఇండియా యుద్యమకాలమున, ఆంధ్రకాంగ్రెసు వాదులలో రానున్న అధికార పంపిణి కొరకు జైళ్ళలోనే ప్రారంభమై, వారందరు బయటకు వచ్చిన పిమ్మట బాగుగ హెచ్చి, టంగుటూరు ప్రకాశంగారి ప్రభుత్వ స్థాపనలోను, అది పడి

పోవుటలోను, పిమ్మట ఇంకను తీవ్రరూపము దాల్చి, కులతత్వమూ, లంచగొండి తనము మొదలగు గొప్ప చెడుగులలోనికొచ్చిన ఆంధ్ర కాంగ్రెసు గ్రూపులు, అంతఃకలహము ప్రజలలో కాంగ్రెసునందు హేయభావమును కలుగ జేసినవి.'' పదేళ్ళ వెనుక దాక వెళ్ళి కారణాలు చర్చించారు. ఈ దుస్థితిలోంచి కాంగ్రెసు ఇప్పటికీ బయటపడ్డదని ఎవరూ చెప్పలేరు. వీరు చెప్పిన మంచిమాటలు కాంగ్రెసు వాదులు మరచిపోక త్వరగా మారితే దేశానికి మంచిది.

ఇలాగే శ్రీ అయ్యదేవరవారు చేసినకొన్ని సూచనలు గమనించ తగ్గవి. కన్నెగంటి హనుమంతుగారి విషయంలో వీరు ఇలా అన్నారు. "స్వతంత్ర పోరాటములో ఒక గొప్ప పాత్ర వహించి బలిదానము చేసిన మహా వీరుడతడు. దానిని ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వము వారు గుర్తించి (అతని) సమాధిని పెద్ద స్మారకచిహ్నముగా నిర్మించడము అవసరము'' ఇందులో అభిప్రాయ భేదం ఉండక్కర్లేదు.

వారు చేసిన మరొక సూచన మన వృద్ధ నాయకులందరూ పాటించి "ఈ మహోదయ యుగపు ఆంధ్ర దేశ చరిత్రను సమగ్రముగ తెలుపుటకు ... తమ తమ అనుభవములు వ్రాయుట అవసరమని''నేనూ తలచుచున్నాను.

ఒకేఒక్క విషయంలో, అదే చాలాముఖ్య విషయం, నేను శ్రీ కాళేశ్వరరావు గారితో ఏకీభవించలేక పోతున్నాను. "మతము వేరు, రాజకీయము వేరు అను నమ్మువాడను గాను. జీవయాత్ర మత ధర్మముగానే సాగించవలెను. దీనికంతకు ఆదర్శ పురుషులు మహాత్మాగాంధీ'' అని వారి అకుంఠిత విశ్వాసం. ఈ నమ్మకంతో పూర్వ నాయకులు ఉద్యమాలని నడప బట్టి, ఎన్ని లాభాలొచ్చాయో, అన్ని అనర్థకాలూ వచ్చాయి. అందుకే మన రాజ్యాంగం మత ప్రసక్తి లేనిదానిగా రూపొందించ వలసివచ్చింది. అయితే చట్టంలో చక్కని అక్షరాలతో ముద్రించినంత మాత్రాన విషయాలు చక్కబడవు. తొలి దగ్గర్నుంచీ మతాన్ని రాజకీయాలను జోడించబట్టే చివరకి మతావేశ పరుడి మారణాయుధానికి మహాత్ముడు నేలకొరిగాడు. ఆయన నిర్యాణంతో మతావేశపరుల దురహంకారం, దౌర్జన్యం, దురావేశం, పూర్తిగా నిష్క్రమించాయని చెప్పలేం. కులతత్వం, కుళ్ళు కుత్సితం పీటవేసుకు కూర్చున్నాయి. పదవీ వ్యామోహంలో పడ్డ అగ్రనాయకులు కమ్యూనల్ జీవోని ఇంకా "జీవో'' అని ఆశీర్వదిస్తున్నారు. దేవుడు లేడని నమ్మే పార్టీలుకూడా కులతత్వపు అడుసుతొక్కి ఆ కాళ్ళతోనే ముందడుగేస్తున్నారు. "జ్యూడీషియల్, అడ్మినిస్ట్రేటివ్'' అధికారాల విడదీసినట్టే మతాన్నీ రాజకీయాలనీ విడ్జోడిచేస్తేనేగాని విధిగా మనం బాగుపడం. అయితే తమ విశ్వాసాలన్నీ అనుసరించి ఉద్యమాలు నడిపిన వాళ్ళచరిత్రలు యథాతథంగా రచించడం ఎంత అవసరమో వాటిని ప్రజలు పఠించడం అంత అవసరం. ఈ విషయంలో ఏకీభవించ లేకపోయినా శ్రీ అయ్యదేవరవారి చిత్తశుద్ధిని మెచ్చుకోవాలి.

శ్రీ కాళేశ్వరరావుగారు త్వరలో తమ స్వీయ కథ రెండవ భాగంకూడా రచించి ప్రకటిస్తారని ఆశిస్తున్నాను. అయితే వారు'దాని'కిని మొదటి భాగము కంటె చిన్నదిగా వ్రాయుటకు ప్రయత్నించెదను'' అంటున్నారు గాని ఆ విధంగా చేయకూడదని మనవి చేస్తున్నాను. ఎంత వివరంగా రచించాలో అంత వివరంగా వ్రాయమని ప్రార్థిస్తున్నాను.

ఈ పెద్ద పుస్తకాన్ని అందముగా ముద్రించి ప్రకటించిన ఆదర్శ గ్రంథమండలివారు ప్రత్యేకంగా అభివందనీయులు.

అంగవికలులకు ఆదరణ

ఈ సంవత్సరం 'ప్రపంచ బాలల దినం' యొక్క ముఖ్యోద్దేశ్యం శారీరకంగానూ, మానసికంగానూ బాధపడే బాలలకు పునర్జీవనం కల్పించడమే.

పిల్లల మానసిక శారీరక బాధల్ని తొలగించడానికి, రోగాలతో బాధపడే పిల్లలకి సేవాశుశ్రూషలు చేయడంకోసమే మా దృష్టి కేంద్రీకరించడం. వాళ్ళ కోసం కృషి చెయ్యడమే మా ఆశయం.

పిల్లల క్షేమానికి అంతర్రాష్ట్రీయ సంఘటన, కుంటి వాళ్ళ క్షేమానికై అంతర్రాష్ట్రీయ సమితి, సంఘటనలు, బాధితులకి సేవ సరైన పద్ధతులలో సరిగ్గా చేయ్యాలని నిర్దేశించబడ్డాయి. ఈ సమస్యను అన్ని వేపులనుండి విశాల దృష్టితో చూడవలసిన పనుంది. కేవల శరీర రక్షణ పునర్వాసమే కాకుండా, వాళ్ళని భావనాత్మకంగానూ, విద్యావికాసాల దృష్ట్యా కూడా ఆ బాధిత బాలలకి తమ కుటుంబంలోనూ, సంఘంలోనూ కూడా కలసి మెలసి ఉండి తేడాలేకుండా చేయాలి.

ఎంతైనా ఉందని నిర్దేశింస్తుందని ఆశ కన్పిస్తూంది. పిల్లల అంగవికలత్వానికి వారి పుట్టుక పూర్వపు స్థితే కారణం అని ప్రత్యేక పరిశోధన చేసిన విజ్ఞానవేత్తలు చెబుతున్నారు. కుంటి వాళ్ళు పాపం తమ కుంటిని గురించి పడే బాధతో సమానంగా, సంఘం కుంటివాడని ఎంచుతూ దూర దూరంగా ఉంచడం చేత బాధ పడుతున్నారు, ప్రతి మనుష్యుడు ముందు వాళ్ళని మనుష్యులుగానే భావించి, తరువాత అతని బాధను గురించి చూడాలి. కుంటివాడు కూడా మానవుడే కాని బాధితుడు. అందుచేతే ప్రతీ మానవుడూ కుంటివాడు కూడా ఒక తోటి సామాన్య మానవుడేనని గుర్తించాలి. వాడికి కూడా శారీరికంగానూ, మానసికంగానూ, సాంఘికంగానూ, ఆలోచనారీత్యా అన్ని విధాలా కూడా ఆశయాలు, అవసరాలు ఉన్నా ఉంటాయి.

కుంటివాడు కూడా తమతోటి వాడేననే సత్యాన్ని గ్రహించి వాళ్ళని ఉద్ధరించడానికి తగిన ప్రయత్నాలు

మూలం : డోనాల్డ్. వి. విల్సన్. అనువాదం : కె. సీతాదేవి

ఈ బాధితుల బాధా నివారణకోసమే చేసేవని ప్రతి మానవుడి మనస్సును ప్రథమంగా ఆకర్షిస్తుంది. ఇళ్ళల్లోనూ, రోడ్లమీదా జరిగే ప్రమాదాల కారణంగా పిల్లలు శాశ్వతంగా అంగవైకల్యులవడం తటస్థిస్తూంది. ఇల్లాంటి వారిని రక్షించడంకోసమే మాకృషి. ఇటువంటి ప్రమాదాలని జరగకుండా వీలయినంత ఆపడానికి చూపవలసిన మెలకువ, తరువాత ప్రమాదాల వల్ల గాయపడ్డ వాళ్ళ బాధల్ని తగ్గించడానికి రచనాత్మకంగా కార్యక్రమాన్ని నడపడానికి నిశ్చయించాము. ఈ పరిస్థితిలోనే 'ప్రపంచ ఆరోగ్య సంఘము' లాంటి అంతర్రాష్ట్రీయ సంఘటనలు ఈ సమస్యకి పూర్తి ప్రధానం ఇస్తున్నాయి.

మళ్ళీ తిరిగి 'ప్రపంచ బాలల దినము' పిల్లల ఆ జన్మవైకల్యము మొదలయిన విషయాలని గురించి అంతా సరిగా పరిశోధన చేసి తెలుసుకోవలసిన అవసరం

మొదలుపెట్టారు. వారిచేత ,వైద్యం, సాంఘికం విద్యావిషయం, ఏమైన సామాన్యమైన పనులు, మొదలైన విషయాలలో ఉంచుతూ వారి అయోగ్యతను తక్కువ చేస్తూ, క్రమంగా నిర్మూలం చెయ్యగలిగి వాళ్ళని సరైన మనుష్యులుగా గుర్తించేలా తయారు చేయడానికి కృషి చేస్తున్నారు. యోగ్యత, అయోగ్యత అనే విచారం లేకుండా అందరూ శరీరశ్రమే పడనవసరంలేదు. ఆ విధంగా పూర్తిగా బాధపడే అవసరం కూడా లేదు. కేవలం కుంటివాళ్ళమని బాధపడేవాళ్ళే అల్లాగ విచారపడకుండా, సామాన్య మనుష్యుల్లాగే తామును అని అనుకునే లాగ సంఘం పరిస్థితి కల్పిస్తే ఇది చాలా సహాయకారి అవుతుంది.

సంఘంలో కుంటివాడికి తన బాధ కన్న సంఘం చూసే చెడుగు చే [illegible]

మానసికంగానూ, ఆర్థికంగానూ కూడా ఒంటరివాడై నిస్సహాయుడై పోతాడు. ఇప్పుడిప్పుడే సంఘం ఈ సత్యాన్ని తెలుసుకుంటూంది. కుంటివాడు కూడా మన లాంటిప్రాణే. పని చేయగల ఊహలు వాడిలో కూడా ఉన్నాయి. అంగవికలత్వం వేరే సంగతి అనీ, కుంటి వాళ్లతో కూడా ఉంటూ, వారి కోసం పని చేయించేవాళ్ల ప్రత్యేక పరిశోధన శాస్త్రజ్ఞులు, చేయవలసిన పని, ఇల్లాంటి వాడు కూడా ఒక ప్రముఖ ప్రతిష్టగల వాడు అని అనిపించేలాంటి ఉత్సాహం, ఉత్తేజం, వారికి కలిగించి వారిలో హెచ్చరిక కలిగించాలి. అనేక మార్లు ఈలాంటి బాధితుల సహాయంకోసం వాళ్ళని మానవులుగా గుర్తించి, వారిని పైకి తేవాలనే దృక్పథంతో సంస్థలు బయలుదేరుతున్నాయి. వీలంత చిన్న చిన్నమాటలతో మొదలుపెట్టిన పనే అది చివరకి పెద్ద పనిగా రూపొందు తుంది. ఇది చాలా సహించవలసిన విషయం.

ఏ మతానికి సంబంధించిన వాడైన సరే బాధితుల సహాయానికి మాత్రం అందరూ కలుస్తారు?

ఒక జాతీయ సంఘం పని చేస్తూంది. అది బాధితుల కష్ట సమస్యలు సులభంగా చేయ సంకల్పించి ఒక సమితిని స్థాపించింది బాధపడే పిల్లవాడి తల్లిదండ్రులు ఇటువంటి తమపిల్లలు కూడా సంఘానికి ఉపయోగపడే వారవుతారని తెలుసుకోగలుగుతారు, అదృష్టవంతులైన వారి ముందు తమ అవధ్యపు పిల్లను ఉంచడానికి సిగ్గుపడి సంకోచింప వలసిన పనేమీలేదు. వారేతమ కల్పనాబుద్ధి, సాధనాశక్తి నిదానంగా సంపాదించుకుని అల్లాంటి భాగ్యవంతులనే ఉత్సాహంతో తిరగ్గలిగే ఆశ కన్పిస్తూంది. ★

వివరాలు

హిందీ ప్రాథమికకు వెళ్ళిన కుమారి ఎల్. లీలారాణి ద్వితీయ శ్రేణిలో ఉత్తీర్ణురాలైంది.

♦ ♦ ♦

హిందీ మధ్యమకు వెళ్ళిన ఇద్దరూ - శరత్ కుమారి, ఆర్. లక్ష్మి – ద్వితీయ శ్రేణిలో పాసయారు.

♦ ♦ ♦

కుట్టు పరీక్షకు వెళ్ళినది	– 26 గురు.
ఉత్తీర్ణులైనది	– 25 ,,
కట్టింగ్ లోయరుకు వెళ్ళినది	– 10 ,,

వారిలో 6 గురు - ఆంథోనియమ్మ, వి. యమ్. లక్ష్మి, కె. జయ, ఎస్. సత్యవతి, ఎమ్. మీనాక్షి, జి. వసంతకుమారి ఉత్తీర్ణులయారు.

♦ ♦ ♦

కట్టింగ్ హైయరుకు వెళ్ళిన 8 మందిలో 6 గురు – ఎల్. నిర్మల, సి. రుక్మిణి, ఎస్. సరోజిని, ఎన్. సావిత్రి, ఎన్. సీత, బి. కమలాబాయి పాసయారు.

♦ ♦ ♦

ఎంబ్రాయిడరీ పరీక్షకు వెళ్ళిన 8 మందిలో ముగ్గురు - ఎం. మీనాక్షి, జి. సరస్వతి, బి. కమలాబాయి పాసయారు.

మహిళా సమాజాలు

మచిలీపట్నం

మే 3 న మహిళా సేవా మండలి 19 వ వార్షికోత్సవము కవయిత్రి. శ్రీమతి గుడిపూడి ఇందుమతిదేవి గారి అధ్యక్షతను జరిగినది. శ్రీమతి పిన్నమనేని సీతారామమ్మగారు బహుమతులను పంచిరి.

"గీతోపదేశము" "పరువు పోయేనేని" నాటికలు సభ్యురాండ్రు ప్రదర్శించిరి. కార్యదర్శిని శ్రీమతి దుల్ల వెంకటరమణమ్మగారు నివేదికను సమర్పించిరి.

అధ్యక్షుల వారు రామాయణములోని రసపత్తరమైన కొన్ని ఘట్టములను వినిపించిరి. స్త్రీలు బాగా విద్య నభ్యసించి వృద్ధిలోకి రావలసిన అవసరము ఎంతేనా ఉన్నదని చెప్పిరి. మండలిని కొనియాడుతూ ఊరూరా ఈలాంటి సమాజాలు స్థాపించి సంఘ సేవ చేయవలెనని ఉద్బోధించిరి, సీతారామమ్మగారు మండలి సభ్యురాండ్రు, కార్యదర్శిని శ్రీమతి దుల్ల వెంకటరమణమ్మగారు అధ్యక్షురాలు శ్రీమతి ఆవటపల్లె. రాజ్యలక్ష్మమ్మగారు చేయుచున్న సేవను ప్రశంసించిరి— వందన సమర్పణతో సభ ముగిసినది.

మద్రాసు

క్రీ॥శే॥ డాక్టరు కే. యన్. కేసరిగారి జన్మదిన సందర్భమున యీ గత 26 వ తేదీన కేసరి కుటీరంలో కార్యాలయోద్యోగులకు, పరివారమునకు అన్న వస్త్ర దానములు. గృహలక్ష్మి స్వర్ణకంకణ ప్రదానము జరిగెను.

గృహలక్ష్మి సంపాదకుడు శ్రీ సి. సి. వున్నయ్యా కంకణ గృహీతను ఉత్తమ కవయిత్రిగా అభినందిస్తూ ఆధ్యాత్మిక, పారమార్థికచింతలను ప్రోత్సహించు ఆమె కవి ప్రజ్ఞోప యుక్తమే కాక భవిష్యత్తులో మార్గదర్శకము కాగలట్టిదనియు, ఉత్తమ లక్ష్యాలతో రూపొందిన ఏ సాహిత్యమైనా సుస్థిరమై ఒప్పుననియు చెప్పిరి.

శ్రీమతి ఇందుమతీదేవిగారు తమకీ సన్మానము జరిపినందుకు కృతజ్ఞతను తెలుపుచు, రామాయణాదులలోని కొన్ని ఉపదేశములకు, కవితా సంపతి ని వివరించిరి.

కేసరి కుటీరం ప్రైవేటు లిమిటెడు మేనేజింగ్ డైరెక్టరు శ్రీ కె శారదాదేవిగారు శ్రీమతి ఇందుమతీ దేవిగారి కంకణమును అలంకరింప జేసిరి.

విశాఖపట్నం

ప్రేమ సమాజ సర్వసభ్య సమావేశం శ్రీ కె. యస్ దత్‌గారి అధ్యక్షతను జరిగింది.

1958 వ సంవత్సరం నివేదిక ఆడిటు రిపోర్టు ఆమోదించబడిన పిదప 1959–60 సంవత్సరానికి శ్రీయుతులు కె. యస్, దత్, అప్పన సూర్యనారాయణ మూర్తి. బి. రమణ. గోపి సన్యాసయ్య, కొల్లూరు. హనుమంతరావు, చావల శ్రీరామమూర్తి, అద్దేపల్లి నరసింగరావు, మారెడ్ల సత్యరాజు, నడిమింటి వెంకట సూర్యనారాయణ స్వామి, గెడ్డం సన్యాశిరావు, జి. పి. అప్పారావు. శ్రీ రాణీసాహెబా ఆఫ్ గంగ్‌పూర్, కె. కోదండం, వై. రామస్వామి, యం. యన్. ప్రకాశరావు, కే. ఆర్. పాఠక్, జి. రమణ, యస్. రామారావు కంచర్ల శ్రీరామమూర్తి, అప్పన సూర్యనారాయణరావు, పూసర్ల వెంకటరత్నంగార్లు కార్యవర్గ సభ్యులుగా ఎన్నికైనారు.

1958 లో వచ్చిన మొత్తం ఆదాయం, ఖర్చులు పోను అదనపు సొమ్ము లెప్రసీల్లేనిక్ బ్లాక్ నిర్మాణార్థము. వివిధ కార్యక్రమాల విస్తృతికి కేటాయించ బడింది. అదే సంవత్సరం అనాథ బాల బాలికల వసతిలో 45 గురు పోషించ బడ్డారు. బేసిక్ స్కూలులో 500/- మందికి విద్యగరప బడింది. శరణాలయములో 193గురికి కుష్టురోగుల వసతిలో 103గురికి ఆశ్రయమివ్వబడింది. భోజన కేంద్రంలో 12,000 మందికి అన్నం, 35,000 మందికి అంబలి 13 126గురు[illegible] సంవత్సరం పొడుగునా పాలు పంచిపెట్టబడింది. 200 మందికి బట్టలు, 281 గురికి భత్యం యివ్వడమైంది. 157 అనాథ ప్రేతాలకు భూస్థాపన చేయడం జరిగింది. 12 పారిశుద్ధ్య ప్రచారాలు, 11 బందోబస్తు సేవలు, 7 అహింసా ప్రచారాలు, 5 [illegible]

వారిని గవర్నమెంటు మెంటల్ హాస్పిటల్‌లో చేర్పించడం జరిగింది. విశాఖ జిల్లాలో వరద ప్రమాదానికి గురియైన 19 255 గురికి భత్యం. 33,700 మందికి అన్నం. 9, 774 గురికి పాలు 4, 744గురికి వస్త్రం 726 గురికి మందులు పంచిపెట్ట బడినవి.

శ్రీకాకుళం

మురపాకా గ్రామములో ప్రథమదశ బ్లాకును నూతనముగా స్థాపించు సందర్భములో అచ్చట వివిధ ప్రభుత్వ శాఖల ప్రదర్శనములు ఏర్పాటుగావించిరి. అందు మా సమాజ సంక్షేమ సమితి'యు పాల్గొనినది. తే॥ 1-5-59 సాయంకాలము మురపాకా గ్రామమందలి ప్రథమదశ బ్లాకును, గౌ॥ శ్రీ నీలం సంజీరెడ్డి, ఆంధ్ర ప్రదేశ్ ముఖ్య మంత్రిగారు మా కల్యాణ యోజన సమితి ప్రథమ వస్తుప్రదర్శనశాల ముందు ప్రారంభోత్సవము గావించిరి. శ్రీ సంజీవరెడ్డిగారిని ఎన్. ఎస్. బేగమ్, నౌపాడా గ్రామ సేవిక పుష్పమాలా లంకృతులం జేసినది. నేను (పి. భానుమతి, ముఖ్యసేవిక) కర్పూరహారతి నిడితిని. మేము తదితర గ్రామసేవికలు, క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టర్లు ఏక కంఠమున జయజయ ధ్వనులతో మంత్రిగారిని మా ప్రదర్శన శాలలోనికి ఆహ్వానించితిమి. శాలయందు ప్రదర్శితములయిన వివిధరకములు వస్తువులను గురించి మా గ్రాసేవికలు ఎన్. ఎస్. బేగమ్. పి. శేషమ్మలు వారికి వివరముగ విశదపఱచిరి. మా ఛైర్మను. బి. యస్. శాస్త్రిగారు నేను (పి. భానుమతి] ముఖ్య సేవికను, గ్రామ సేవికలు ఎన్. ఎస్. బేగమ్, పి. శేషమ్మలను, క్రాఫ్టు ఇన్‌స్ట్రక్టరు ఎస్. లలితాంబగారిని మంత్రిగారికి పరిచయముగావించిరి. ఎల్లరము తిరుగ పరిచయముగ వందన మొనరించితిమి. మంత్రిగారు గ్రామ కేంద్రములలో జరుగు పనిని గురించి ప్రశ్నలు వేసిరి. మా గ్రామసేవికలు ఉచిత రీతిని సమాధానముల నొసంగి వారిని మెప్పించిరి సంక్షేమ కేంద్రములలో తయారయిన చేతిపనులను, చిత్ర పటములను చూచి వారు చాల ఆనందించిరి. శ్రీకాకుళం జిల్లాలోగల దశ కేంద్రములు, అందలి కార్యక్రమములు క్రమముగ సుబోధపఱచు చిత్ర పటమును గాంచి, నిముషములో సంక్షేమ కేంద్రములను సమూలముగ నర్థము జేసి కొనునట్లు పటమున నిమిడ్చి వేయుటకు నొకింత ఆశ్చర్యమొంది నిలచి చూచిరి. మా కేంద్రములందు తయారయిన బిస్కత్తులు చూపితిమి. బాగున్నవని తలూచి నవ్విరి. 'మహిళల సహాయార్థం' మేమీడిన 'మీ అదృష్టము'(Lucky Dip)ను ఒక రూపాయి వేసి తీసిరి. చుట్టునున్న పది మంది పెద్దలు మంత్రిగారి ప్రోత్సాహముతో ఇందు (Lucky Dip) పాల్గొని మా సమితికి సహాయ మొనరించిరి. ఇట్లు పది నిముషములు మా శాలలోనే గౌ॥ శ్రీ రెడ్డిగారు నిలచి, మా ప్రదర్శిత వస్తువులను తిలకించుచు ప్రసంశించుట, మా 'సాంఘిక సంక్షేమ కల్యాణ సమితి'కి (Social Welfare Centre) ఎంతయు గర్వకారణము మరియు సంతోష జనకము. ప్రదర్శనముల సందర్శనానంతరము మురపాకా గ్రామీణులు పెద్దసభ నేర్పాటు గావించిరి. అందు మంత్రిగారు గ్రామీణులకు మిగుల ప్రోత్సాహకరమగునట్లు ఉపన్యసించి, ఎల్లరను ఉత్తేజపఱచిరి. వస్తుప్రదర్శనములను జూచుటకు ప్రజలు తండోపతండములుగ విచ్చేసిరి. మా శాస్త్రిగారి ప్రోత్సాహముతో మేమెంతో ఉత్సాహముగా పని జేసితిమి. మంత్రిగారి సందర్శనము మా ఉత్సాహమును ఇనుమడింప జేసినది. ఆ రోజు పర్వదినము వలెనున్నది. ★

కృతజ్ఞత

ఈ క్రింది భూరి విరాళముల నిచ్చిన ఉదారులకు ఆంధ్ర మహిళా సభ కృతజ్ఞత.

శ్రీ పి. ఎస్. ప్రసాద్‌గారు (వరల్డు బ్యాంకు ఎకనామిక్ సర్వేయిమను, లిబియా) 1959-60 లో ఒక బెడ్ పోషణార్థం 250 రూ – విరాళం యిచ్చారు.

పొరయూరు శ్రీ సతీవిలాస్ బస్సు సర్వీసువారు – 1,000 రూ ;

శ్రీ రామావిలాస్ (ప్రై) లిమిటెడ్ కుంభకోణంవారు – 1,000 రూ ;

రామన్ అండ్ రామన్ కుంభకోణంవారు – 1,000 రూ.

సుందరం మోటార్సు (ప్రై) లిమిటెడ్ మద్రాసువారు- 5,000 రూ - ఈశ్వరీప్రసాద్

కన్నా, తేజా ఆర్థోపెడిక్ సెంటరువారు విరాళంగా యిచ్చారు.

ఒక్క వ్యక్తి చొరవ ఫలితం :

గల్తీ గ్రామ వైభవం

అజ్మీరుకు 11 మైళ్ళ దూరనలో వున్న "గల్తీ" అంటే తప్పులని అర్థం, గ్రామ ప్రజలు ఇంకా వాళ్ళ గ్రామాని కాని పేరుండటం చూచి సిగ్గు పడ్తున్నారు. కారణం ఇకపై వారెలాంటితప్పులు చేయరు. ఎవరో దానికి దేవపుర మని పేరు పెడ్తామన్నారు కాని సరైన పేరుకుదర్లేదు.

కొద్ది సంవత్సరాలుగా యీ గ్రామం బ్లాక్ డెవలవ్ మెంటు ఆధీనంలో వున్నా వెనుకబడే వుండేది. కాని ప్రస్తుతం చుట్టుప్రక్కల 12 గ్రామాల్లోకి పేరుపడ్డ గ్రామంగా వుంటోంది. 1956 ఫిబ్రవరిలో 'గనడ' గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామ సహాయక శిబిరంలో ఘాన్ చేరాడు. తనతోటివారు వారి వారి గ్రామాలు ఎలా అభివృద్ధిలోకి వచ్చిందీ చెప్పుతోంటేవిని తన గ్రామం ఏమాత్రం కూడా అభివృద్ధిలోకి రాలేదు. సరికదా కనీసం వ్యవసాయంలోకూడా ఆధునిక పరికరాలూ అవీ ప్రవేశ పెట్టలేదని చాలా సిగ్గుపడ్డాడు. క్యాంపులో అతను చాల ఉత్సాహాన్ని చూపాడు.

తర్వాత తన గ్రామానికి చేరిన వెంటనే తోటి వారి నంతా చేరదీసి-

ముప్ఫయిఅయిదుగురు విద్యార్థులు చెట్టుక్రింద చదువు కోటానిక్కారణం బడి మరీ శిథిలావస్థలో నుండి కూలి పోతుందేమోనని భయపట్టమే!

దొరువులోని నీళ్ళు, ఆకు అలముపడి మరీ అధ్వాన్నంగా తయారైంది.

గ్రామంలో వీధులు అసహ్యంగా వున్నాయి.

వీటికంతటికీ కారణం ఎవరు? గ్రామస్థులే.

బట్టచినిగిపో తేకుట్టి బాగుచేసుకుంటాం. అలాగే వెనుక పడిపోయిందని గ్రామాన్ని మాత్రం చూచుకోకుంటే ఎలాగ అని చిన్న ఉపన్యాసం ఇచ్చాడు.

ఇది విన్న గ్రామస్థులంతా అతని అడుగుజాడల్లో నడవ టానికి కంకణం కట్టారు. అంతే. వికాస మండలి ఎన్నికల్లో ఘాన్ ఏకగ్రీవంగా అధ్యక్షుడుగా ఎన్నుకోబడ్డాడు. ఘాన్ సాయంతో తయారైన పథకాన్ని లక్ష్యంలో పెట్టుకుని కార్యం సాధించటానికి పూనుకున్నారు గ్రామస్థులంతా. ఒక ఏణ్ణర్థంలో పెట్టుకున్న లక్ష్యాలను సాధించాడు కూడా.


వారి పథకంలో మొట్ట మొదట పని నూతన పాఠశాల నిర్మాణం. దీనికి గ్రామ ప్రజలంతా శక్తి కొలదీ విరాళాలిచ్చారు. చేత కాని వారు శ్రమదాన రూపంలో సాయం చేశారు. గ్రామంలోని ఒంటె బళ్లు ఒంటెలు జయపూర్ నుండి రాళ్ళు అవీ తేవటాని కుపయోగించారు. పని చకచకాసాగింది. బ్లాకు డెవలెప్ మెంటు వారు రూ. ౧, ౮౦౦ లు|| గ్రామస్థుల విరాళాలు రూ. 30 00 లు|| కలిసి గామస్థుల సాయంతో కట్టటం పూర్తయింది. నిరుడు బళ్ళో విద్యార్థుల సంఖ్య 3౫ నుంచి ౧౦3కి పెరిగింది. ఇందులో ౧౨ నుంచి బాలికలు కూడా చదువుతున్నారు.

ఇంకా గ్రామంలో వసూలైన రూ. ౧౮౦౦ లు|| బ్లాకు వారిచ్చిన రూ. ౧౦౦౦ లు|| కలిసి పంచాయితీ మందిరాన్ని— చావడి- కట్టించారు. గ్రామంలో గోపాల మహారాజు అనే ఒక బ్రాహ్మణుడు దానిక్కావలసిన పరికరాలు చేకూర్చడానికి కావలసిన ధనాన్ని వడ్డీ లేకుండా సాయం చేశారు. ఆయనకు ఘాన్ శక్తి సామర్థ్యాలు బాగా తెలుసు. అంతే గాక ప్రజలను సరైన పంథాలో నడిపి వుత్కృష్ఠదశకు తేవడమే బ్రాహ్మణుల కర్తవ్యమని ఆయన వుద్దేశ్యం. ఇలాంటి సాయం చేయటం వేదాలు పురాణాలు చదివినట్లేనని అతని నమ్మకం.

ఇప్పుడు పూర్వం వుండే మురికి గుంట అదృశ్యమై ఆస్థలంలో చక్కటి చిన్న మంచినీటి బావి వెలసింది. బావి చుట్టూ పూల మొక్కలు నాటించారు. గ్రామ పెద్దలు కూర్చోటానికి రచ్చ ఏర్పాటు చేయించారు. ప్రస్తుతం మిగిలిందల్లా అక్కడ ఒక అశోక వృక్షాన్ని పాతించటమే. బావిని సర్వ జాతులవారు ఉపయోగించుకోవచ్చు.

మొత్తం మీద ప్రజలు ఎక్కువ వుత్సాహంతో నూతన వ్యవసాయ పరికరాలు విధానాలు ప్రవేశ పెట్టి చెఱకు లాంటి వెంటనే లాభదాయకమైన పంటలనను పడించంటం ప్రారంభించారు.

పూరి గుడిసెలు మట్టి యిళ్ళు మాయమయ్యాయి. నూతన పద్ధతులలో, సౌకర్యాలతో యిళ్ళు కట్టించారు. ఇంకా కూడా సుమారు పన్నెండు యిళ్ళు కట్టిస్తున్నారు. గ్రామం ఆర్థికంగా కూడా ఎంతో అభివృద్ధిలోకి వచ్చింది. ఇలా ఒక్క మనిషి చొరవతో గల్తీ గ్రామంలో నూతనోత్సాహం తొణికిసలాడుతోంది. ★



పరంపరాను గతమైన కళలు

బ్రహ్మాండమైన నాగళ్లకు ఒక్కొక్క దానికి ఇరవయినాలుగేసి ఎడ్లను పూన్చి ఆ నాటి మనవారు పొలాలు దున్నేవారని 'కృషిసంహిత' చెబుతున్నది. ఏనాటికీ తుప్పుపట్టకుండా నిలువగల పద్ధతిలో తయారుచేయబడిన ఇనుప స్తంభ మొకటి కుతుబ్‌మీనార్ (ఢిల్లీ) సమీపంలో ఉన్నది. బ్రహ్మాండమైన ఏక శిలలను బహు దూరప్రదేశాలనుండి తరలించి అతి సుందరంగా, తళుక్కున మెరసిపోయే లాగు తయారుచేసిన తీరు, అశోకుని నాటి చారిత్రక చిహ్నాలలో మనకు గోచరిస్తుంది. ఇవీ, ఇంకెన్నో ఈలాంటి అత్యద్భుతమైన కళా ప్రజ్ఞావిశేషాలు ఈ నాటి మనకు లుప్తమయిపోయాయి. అయితే చేనేత కళమాత్రం శతాబ్దాలుగా ఆర్జించుకొనిన తన కీర్తిని నిలుపుకొని, ఈ నాటికీ మనకు ఆనందాన్ని చేకూరుస్తూనే ఉన్నది.

- మన్నికకూ
- అందానికీ
- ఎన్నికైనవి

చేనేత వస్త్రాలు

మన విశిష్ట సంప్రదాయం

DA 59/32

చేనేత వస్త్రాలపై నాణ్యపు గుర్తులు వేయడానికీ, ఎగుమతికిగాను ముద్రలు వేయడానికీ త్వరలోనే ఏర్పాట్లు చేయబడుతాయి, వివరాలకు ఈ క్రింది వారికి వ్రాయండి:

ఆల్ ఇండియా హేండ్‌లూమ్ బోర్డు

పెహవాగ్ భవనం, విట్టెట్ రోడ్, బొంబాయి-1

నాటిక :

పచ్చ తోరణం

శ్రీమతి కె. రామలక్ష్మి

ఇందులో వచ్చే పాత్రలు

ప్రసాదరావు : విశాల దృక్పథంకల తండ్రి.
లక్ష్మీదేవమ్మ : మారే కాలాన్ని చూచి అచ్చెరువందే — తల్లి
వేణు : అభ్యుదయవాది, ఉత్సాహి అయిన యువకుడు.
దుర్గ : ఊహాలుఉత్సాహం కల్గి, దానికి జతగా పంతంగా పనిచేయకల్గిన యీ కాలపు ఆడపిల్ల.
రామారావు : అభ్యుదయ భావాలుగల యువకుడు.
ఇద్దరు పెద్దమనుషులు : ఉత్సాహము శక్తిగల యువకులచేత పెత్తనం పడాలన్న అభిలాష కలవారు.

1

(పల్లెటూళ్ళో సంపన్నులగృహం. అంతా ప్రశాంతంగా వుంటుంది. లోపల కూర్చుని ఏదో పుస్తకం చూసుకుంటూ వుంటుంది దుర్గ. పదహారేళ్ళ కన్యపిల్ల. చేటలో బియ్యం పోసుకుని ఏరుతూ కూర్చుని వుంటుంది లక్ష్మీదేవమ్మ—దుర్గతల్లి.)

లక్ష్మి : ఏందుర్గా ఎన్ని పిలుపులు పిలిచినా నల్లరాయిలా బదులు చెప్పవేం? అంతా ఆ తండ్రి పోలిక!

దు ! (చదువుకుంటూనే తల్లి మాటలకి నవ్వుకుంటుంది)

లక్ష్మి : (బియ్యం ఏరుకుంటూనే) నా గొంతు చించుకోవడంనాదే గాని నాగోల ఎవరు పట్టించుకుంటారు యీ కొంపలో ! అయినా, ఏం రోజులొచ్చాయమ్మా ! యీ యీడుకి నాకు పెళ్ళయి నాలుగేళ్ళయింది ! నువ్వు చూడు, ఏమిటో సమితులంటావు సమావేశాలంటావు ! యింటిపట్టునకూడా వుండవు. నలుగురూ ఏమనుకుంటారే పెళ్ళికాని పిల్లవుకూడ కదా !

దు : (పుస్తకంమూసి ఒళ్ళో పడేసుకుని గెడ్డానికి చేతులాన్చి తల్లికేసి చూస్తూ) ఎవరమ్మా ఆ అనుకునేదీ ! ఆఎదురింటి గమ్మణమ్మా, గోవిందమ్మా ఏనా? వాళ్ళు అదే వృత్తిగా బ్రతికేవాళ్ళు - అనుకోనీ పోయిందేముంది !

లక్ష్మి : పోయిందా? అవ్వ ! పరువూ ప్రతిష్టా కాస్తా గంగలో కలిసాక ! బాగుందేవ్ నీవరస. సమితులంటూ వూరి ఆడపిల్లల్ని చేరేసి యేమిటే యీ వేషాలు. వారానికోరోజు నాటకాలా? పాటలా? రామరామ ! ఎవడేనా పెళ్ళాడ్తాట్టే నిన్ను?

దు : అమ్మా, యీ శుక్రవారంలేదూ సాయంత్రం పక్కపల్లె సభ్యులకీ మాకూ బుర్రకథ పోటీవుంది. నే ఉట్టి వంతపాడ్డానికే ఒప్పుకున్నానే.

లక్ష్మి : అఘోరించలేక పోయావు ! చూడు దుర్గా యీ వ్యవహారం నాకేంనచ్చలేదు. వాళ్ళకేం మీ నాన్నా అన్నా. నువ్వాడింది ఆటగానూ పాడింది పాటగానూ ఒదిలేస్తున్నారు. ఆడదాన్ని కనుక చెప్తున్నాను. నా మాట విను యివన్నీ పట్నం చదువుల వాళ్ళకిగాని మనకి కాదు. ఏదో భగవంతుడింత యిచ్చాడు, తింటున్నాం. చక్కని సంబంధం ఖాయం అయి ఆ మూడుముళ్ళు పడేదాకానే కదా అమ్మా.

దు : అమ్మా, మూడుముళ్ళు వేయించుకుని, వీధి తలుపు గడియ వేసుకుని వంటింట్లో వంట పొయ్యిలో తల

పెట్టుకుని హాయిగా కునుకుతీయ మంటావు అంతేనా?

లక్ష్మి : అవ్వ! అదేం మాటలే, ఆడదానికి వంటింటి పెత్తనం కంటె యింకేం కావాలే!

ప్ర : ఆ పెత్తనం పందికొక్కులకీ కావాలి, నువ్వు మరీ అన్యాయం అమ్మా. తప్పేంచేశాం చెప్పు! యిదివరకు ఆ సుందరమ్మ కూతురు మొద్దు అని మీరే వేళాకోళం చేసేవారు, దానికిప్పుడు చదవనూ రాయనూ వచ్చింది. వాళ్ళింటి చుట్టుపక్కల వాళ్ళకి ఉత్తరాలు రాసిపెడు తూంది. అది మేం చేసినపని. అది తప్పా? కుంటి కూనమ్మ అంటూ వాళ్ళ కామేశ్వరిని తోటివాళ్ళూ పెద్దలూ అందరూ చిన్నచూపు చూసేవారు. దానికి పట్నం నుంచి వూత కర్రలు తెప్పించాం. కుట్టుపని నేర్పించాం. హాయిగావుంది యిప్పుడు. అడిగిన వాళ్ళకి బట్టలు కుట్టి పెడుతోంది. సంపాదించు కుంటూంది. చీటికిమాటికీ ఆడిపోసుకునే వాళ్ళ మేనమామే, మా కావి ఎంత సమర్ధురాలూ! అంటూ ఆశ్చర్య పోతు న్నాడు. యిదితప్పా, అమ్మా నువ్వింకా పూర్వకాలం దానివి....

లక్ష్మి : ఏమోనమ్మా, నాకేం తెలియడంలేదు. నీ పెళ్ళి కాస్తా అయితేగాని నాకు కంటి నిండా నిద్దర పట్టదు.

(వీధిలోంచి అప్పుడేవస్తూ వేణు)

వేణు : ఏవిటమ్మా అంత బాధ పెడుతూన్నది (నవ్వుతూ) మన దుర్గకాదు కాదుకద!

లక్ష్మి : ఆ, వచ్చావా నాయనా. యింకేం, యిద్దరూకలిసి తాటాకులు కట్టండి నాకు.

వే : తప్పమ్మా. నీకెందుకూకట్టడం. దుర్గంత ప్రయోజకు రాలైన కూతుర్నికన్నావు. కడుపులో చల్ల కదలకుండా మమ్మల్ని కాపాడుకు వస్తున్నావు-

లక్ష్మి : అనండి నాయనా, అనండి.

దు : అన్నాయి, అమ్మకి చాలా కోపంగా వుందిరా, యిప్పుడేం మాట్లాడించకు.

వే : సరేలే దుర్గా కొంచెంమంచినీళ్ళు తెచ్చిపెట్టు (హాల్లో తనూ కూర్చుంటాడు)

(దుర్గ మంచినీళ్ళు తెచ్చియిస్తుంది తాగేశాక గ్లాసు తీసుకుని వెళ్ళి పోతుంది)

లక్ష్మి : ఒరే వేణూ నాన్నగారు రాలేదేంరా యింకా,

వే : వస్తారనుకుంటానమ్మా రచ్చబండ దగ్గిర చూశాను

లక్ష్మి : (అనుమానిస్తున్నట్లుగానే) నీతో అని ఏం ప్రయో జనంగాని, ఒరేవేణూ. దుర్గమ్మ పెళ్ళి సంగతి ఎవరూ ఆలోచించరేంరా? నే తలదిమ్మెత్తిపోయేలా అనుకుని మాత్రం ఏం ప్రయోజనంరా? యీ సంవత్సరానికి పద హారువెళ్ళి పోయాయి. దీన్ని ఒకింటిదాన్ని చేసేసి, యింటికో కోడల్ని తెచ్చేసుకుంటే-నాకింక హాయిరా-

వే : (వేళాకోళంగా నవ్వుతూ) అప్పుడే రామా కృష్ణా అనుకుంటూ ఎలాకూర్చుంటావమ్మా, పట్టుమని నలభై ఐదేలైనా రాలేదు! అయినా దుర్గ పెళ్ళికి కంగారేం దుకూ?

లక్ష్మి : నీకేం తెలుస్తుందిరా, ఆడదిలా బరితెగించి తిరు గుతే ఆ తరవాత సంబంధాలు ఒస్తాయా? ఎవడేనా డబ్బుకాశపడి చేసుకున్నా బాగా చూసుకుంటాడా? రామ! రామ! ఏంతంద్రో! ఏం పిల్లలో!

దు : (నవ్వుతూ) అదిగో నాన్నగారూ వస్తున్నారు- ఆయన చెవిలోకూడావెయ్యి యీవార్త-నే వంటింట్లో ఆకులూ అవీవేసి నీళ్ళు పెడతాను. (లోపలికి వెళ్ళి పోతుంది)

ప్రసాదరావు : ఏమిట్రా,తల్లీ పిల్లలేదో గూడుపుఠానీలా వుందే!

లక్ష్మి : అయ్యో రామ! నాతో అంత పొందిక కూడనా యీ పిల్లలకి!

వే : (నవ్వుతూ) ఏంలేదు నాన్నా, అమ్మఅంటుందికదా, దుర్గకి యీ పళంగా పెళ్ళి చేసేయమంటుంది.

ప్ర : (గట్టిగా నవ్వుతూ) ఒరేయ్ వేణూ మీఅమ్మ సత్తె కాలం మనిషి. దానికేం తెలుసులే గాని, దుర్గ ఊరి అమ్మలక్కల భరతం పడుతోందిరా? ... విన్నావుటే మీ గోవిందమ్మ లేదూ!

ల : మధ్యని నాగోవిందమ్మేవిటీ- ఎదురింటి గోవిందమ్మ అనండి.

ప్ర : అదేలే. నీ ఫ్రెండుకదా అని....ఆవిడ లేదూ ప్రెసిడెంటు గారింటికి వెళ్ళి ఆయన భార్యతో చెవి కొరకడం ప్రారంభించిందిట. యీ 'గ్రామీణ వనితా సమితే'ంటి మీ వారితో చెప్పి ఎలాగేనా మూయించేయి అందిట'

ల : (ఎంతో ఉత్సాహంతో) మంచిమాటచెప్పింది: లేకుంటే ఏమిటీ ఆడపిల్లలు! నాటకాలూ, ఆటలూ పాటలూ అంటూ.... తరువాత—

ప్ర : (వేళాకోళంగా) ఆ. ఆతరువాతదే నువ్వు వినాలి మరి. ఆ మటున ప్రెసిడెంటుగారి భార్య, ముఖం వాచేలా చివాట్లు వేసి, యింట్లో కప్పెట్టి చంపేకంటే మీ కామాక్షిని కూడా దుర్గతో కలిసి కట్టుగా పని చెయ్యమనండి, మావారు వచ్చే మీటింగులో పెట్టి ఆ సమితి ఖర్చుకి డబ్బిద్దాం అనుకుంటున్నారండిటే.

ల : ఆ, నిజంగానా?

ప్ర : నిజమే- మన దుర్గేం తెలివితక్కువ దద్దమ్మ అనా నీ ఉద్దేశం. యిన్నాళ్ళయింది ఎవరికేనా తోచిందా ఆ కుంటి కూనమ్మకి దారి చూపిద్దామని! నువ్వు గర్వ పడాలిగాని యిలా సిగ్గుపడ కూడదే లక్ష్మీ.

ల : సరే, కానివ్వండి. ముందు భోజనాలకి రండి. (లోపలికి వెడుతుంది.)

వే : నాన్నా మీరూ అలాగే అనేసరికి అమ్మకి కోపం వచ్చేసింది.

ప్ర : ఫరవాలేదురా. కొన్నాళ్ళు పోతే అదీ మీ పడవే ఎక్కుతుంది. (తండ్రీ కొడుకూ నవ్వుకుంటారు)

♦ ♦ ♦

(క్షణం విరామం తరువాత భోజనాలై చేతులు తుడుచుకుంటూ యివతలికి వస్తాడు. వేణు. వీధి తలుపు చప్పుడవుతుంది)

వే : దుర్గా ఎవరో పిలుస్తున్నారు తలుపుతీసి చూడు. నాన్నగారి కోసం అయితే నన్నుపిలు యిప్పుడే ఆయన నడుం వాల్చారు.

(దుర్గ వెడుతుంది)

(వేణు పేపరుతీసి తిరగేస్తూ వుంటాడు)

దు : అన్నాయి, మెంబర్లు. దిగుడుబావిలో రెండు గేదెలు పడిపోయాయిట. నాన్నగారికి చెప్పిపోదామని వచ్చారట పాపం!

వే : అరె, పాపం, ఆ దిగుడుబావి ఎందర్ని మింగుతుంతో దానిచుట్టూ దడికట్టించే దాతేనా లేడు.

దు : పాపం.

వే : పాపం ఏమిటి దుర్గా, మనిషి ప్రయత్నం లేకుండా చెడ్డ జరిగితే పాపం అనుకుని బాధపడ్డం, మంచి జరిగితే అదృష్టం అనుకోవడం.

దు : వాళ్ళకేదో సమాధానం చెప్పన్నాయి, నిల్చుని వున్నారు.

వే : సరేలే, వెళ్ళు నే మాట్లాడి పంపేస్తాను.

(కుడివైపు స్టేజి కొసకివెళ్ళి రండి. లోపలికి అని అక్కడ వున్న బల్ల చూపిస్తాడు వేణు. యిద్దరు పెద్ద తరహా మనుషులు వచ్చి కూర్చుంటారు)

వే : ఏమటండీ పాపం గేదెలు దిగుడుబావిలో పడ్డాయిట

1. పె. మ : అవునోయ్, ఎప్పటికప్పుడే తరవాత అనుకొంటూంటే కాలం జరిగిపోతూంది. పంచాయితీ డబ్బు పెట్టుబడికి వెనక తీస్తూందని........

వే : డబ్బుకి వెనకాడితే ఎలాగండీ. యిటు వంటి వాటికి ముందు పెట్టుబడి పెట్టక తప్పదుగా?

2. పె. మ : నిజమే వేణూ, కాని. అదే యిన్నాళ్ళనుంచి సాధించలేక పోతున్నాం, మనలో మాటగా చెప్తున్నాను విను. వున్న తొమ్మండుగురులోనూ సరిగ్గా టైముకి అటు జారిపోతున్నాడో మెంబరు. దాంతో యీ సారి చూద్దాం అనేస్తున్నారు.

వే : దీనికో దారి కనిపెట్టాలండీ, చెప్తాను నాన్నగారితో కూడా మాట్లాడి ఏదో ఒక నిర్మాణాత్మకం అయిన నిర్ణయం చేసుకోవాలి.

ఇద్దరు పె. మ : వెళ్ళొస్తామోయి, ఏదోకుర్రవాళ్ళు శక్తి వున్నవాళ్ళూను చూడండి.

(నిష్క్రమణ) తెర

2

సాయంత్రం వేళ : హరికేను లాంతరు చిన్న ముక్కాలి పీటమీద పెట్టి అన్నా చెల్లెలూ కూర్చుని వుంటారు. రెండుమూడు దినపత్రికలు పెట్టుకుని చూస్తూ వుంటారు.)

దుర్గ : నాన్నగారే మన్నారన్నాయి?

వేణు : అండానికేముందే. వాళ్ళ కలవాటేగా. 'అంతా కలిసి రావాలి కదరా? ఏ యిద్దరో ముగ్గురో పట్టు పడితే అయేపనా? అంటారు.

దుర్గ : నాకో ఆలోచన వుందన్నాయి. గట్టిగా ప్రయత్నం చేస్తే తప్పకుండా జయించుతాం అనే నా నమ్మకం.

వేణు : ఏమిటే అది.

దుర్గ : ఏం లేదన్నాయ్. మీ లాంటి వాళ్ళంతా కలిసి చెరువు గట్టున కూర్చుని బాతాఖానీ కొట్టేకంటె, అంతా ఒక సంఘం క్రింద తయారవండి. మీరూ మేం శ్రమదానం చేద్దాం. రాళ్ళూ సున్నం వూళ్ళో పోగు చేద్దాం. నూతికి గట్టు పదిరోజుల్లో అమిరిపోతుంది- ఏం అన్నాయి?

వే: (ఆలోచిస్తూ కూర్చుండి పోతాడు.)

దుర్గ: ఏమిటన్నాయి అంత ఆలోచన. దిగితేగాని లోతు తెలియదు. ఆలోచిస్తూ కూర్చుంటే అసంభవంగానే తోస్తుంది.

వే: అదీ నిజమే దుర్గా. కాని.

దుర్గ: కానీ లేదు ఏంలేదు. మేం చూడు, ఎవరేమన్నా సమితి మొదలుపెట్టాం, ఆర్నెల్లు తిరగకుండా అందర్నీ కూడా గట్టుకోకల్గాం.

వే: నిజమే చూడు దుర్గా ఎవరో పిలుస్తున్నారు.

(దుర్గ లోపలిగా వెళ్లి చూసి వస్తుంది.)

దుర్గ: ప్రెసిడెంటు గారబ్బాయి. రామారావు. వస్తున్నాడన్నాయి-

(ఇంతట్లోనే-రామారావు-వేణు వయస్సువాడే-వస్తాడు వచ్చి వేణు పక్కని కూర్చుంటూ,)

రా: ఏమిటోయ్ వేణూ, సాయంత్రం చాలాసేపు నీ కోసం చూశాం. రాలేదేం?

వే: ఏం లేదోయ్, ఏమిటో యిలా యింట్లోనే కూర్చుండి పోయాను.

దుర్గ: అన్నాయ్ రామానికి చెప్పు.

రా: (నవ్వుతూ) ఏమిటీ? నువ్వే చెప్పు దుర్గా నీ నోటి మీదుగా ఎవర్నైనా హత్య చెయ్యమన్నా చేసేస్తాను. నన్నే కాలవలో పడమన్నా పడేస్తాను.

దుర్గ: (నవ్వుతూ) ఆ గేదెలు పడ్డాయిగాని పాపం, ఆ దిగుడు బావిలో నువ్వు పడవలసింది.

రా: (సీరియస్‌గా) అరె, గేదెలు పడ్డాయా?

దుర్గ: ఇంకా మీదాకా రాలేదా? ఆ వెధవ నుయ్యి! నోరులేని జీవాలని పొట్టపెట్టుకుంటూంది. చూడండి రామారావుగారూ; మీ నాన్నగారితో చెప్పి ఏమైనా పని జరిగేలా చూడకూడదూ?

రా: (ఆవేశంతో) దుర్గా, నీకు తెలియదు. యీ వయస్సు మళ్ళిన వాళ్ళంతా చేరి ఏ ఒక్క నిర్ణయం ధైర్యంగా చెయ్యరు. డబ్బు! డబ్బు! డబ్బు! అస్తమానూ దాని ధ్యాసే, అంతేగాని, ఆ డబ్బుతో ఉపయోగించే పని ఏ ఒక్కటీ తలపెట్టరు.

వే: (నవ్వుతూ) అంత ఆవేశం ఎందుకురా! డబ్బు కానీ లేకుండా దుర్గ ఆధ్వర్యంవహించి వనితాసమితి స్థాపించింది. యీరోజు ఆ సమితి అక్కర్లేదన్నా కూడ ఎలాగో ఒకలాగ డబ్బు వస్తూంది. గౌరవం వచ్చింది.

రా: నిజంరా వేణూ, దుర్గ పేరులోనే అది వుంది మనం చూడూ.

దు: (నవ్వుతూ) బఘుద్ధాయిల్లాగ చెట్లకింద కూర్చుని బాతాఖానీ వెయ్యకపోతే మీరూ ఓ సంఘం స్థాపించండి, మంచి పనులు సాధించండి. ఎవరడ్డు వస్తారు?

రా: అయితే దుర్గా ఆ కిటుకులు చెప్పు చూద్దాం.

దు: కిటుకుల కేం వుంటాయి. ముందు ఆరంభించగానే సరికాదు. అదే గుర్తుంచుకోవాలి.

రా: (వేళాకోళంగా) చిత్తం.

దు: అయితే నే చెప్పను.

వే: అదికాదు దుర్గా, నిజంగా తలపెడితే కార్యం కొనసాగుతుందా అని.

దు: ఎందుకవదన్నాయి. పట్టు పట్టామంటే యిక విడవకూడదు. అంతే. ఇక తలపెట్టినపని కొనసాగకుండా ఎలా వుంటుందీ?

రా: భేష్ దుర్గమ్మా, గట్టిదానివిలే మొత్తానికి! ఒరేయ్ వేణూ, రేపీపాటికి ఊళ్ళో కుర్రాళ్ళంతా మన చెరువు గట్టున కలుసుకుని మనమూ స్థాపిద్దాం ఒకసంఘం. ఆడపిల్లలు చేసి జయించగాలేంది మహా మనం చెయ్యలేం కనక నా ఏం దుర్గా?

దు: అదీ అలా పట్టండి పంతాలు.

రా: సరే యిక తరవాత కార్యక్రమం?

దు: దానికేముందీ, ఊళ్ళోతిరిగితట్టలూ బుట్టలూ, తాళ్ళూ సున్నం గునపాలూ పారలూ అన్నీ సంపాయిద్దాం. రాళ్ళూ మ్మోసెత్తుదాం. తరవాత మీరు తవ్వి అందిస్తూ వుంటే మేం మన్ను పారపోస్తాం. (రామారావు కేసి చూసినవ్వుతూ) అది మీకు చేతకాదంటే, మేం తవ్వుతాం, మీరు తట్టలెత్తి మన్ను పారపోయండి, సరేనా?

వే: సరేగాని దుర్గా మీ అమ్మాయి లందరూ, వచ్చి కూలివాళ్ళలా పనిచేస్తారా అని.

దు: (ధీమాగా) ఆ అనుమానం అక్కర్లేదన్నా, మీకంటే ముందు మేమే వుంటాము. చూస్తారుగా.

రా: బాగుంది వేణూ, యిలాంటి ఆడపిల్ల మా యింట్లో కూడా వుంటే ఎంత బాగుండునూ!

వే: దానికేం అదే వస్తుందిలే! యిక గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుని అమ్మాయిలని గురించి కలలు కనడంకాదు. పంచెలు బిగించి పారలు చేతపట్టాలి. బొబ్బలెక్కుతాయేమో అంటే కుదరదు.

దు: (నవ్వుతూ వెళ్ళిపోతుంది లోపలికి)

రా: వేణూ నిజంరా, మనంచేసి చూపెడితేనేగాని లాభం లేదురా యీ పంచాయితీవాళ్ళతో. కష్పలతక్కడలా ఒక్కపనీ సవ్యంగా త్వరగా అవసరం వున్నప్పుడు అవనీయరు. పదిరోజులు కష్టపడ్డాం అంటే చూసుకోమరి!

వే: (ఉత్సాహంగా) అవునురామం, చేద్దాం. చేసి చూపెడుదాం. మెంబర్లు మటుకు ఏంచేస్తారు చెప్పు. అంతా కలిసిరావాలి నిర్ణయాలు చెయ్యాలి, అది మంజూరు కావాలి. యిలా అని సంవత్సరాలే దాటిపోతున్నాయి అందుకే మనం పూనుకుందాం. తరువాత చేతనైతే వాళ్ళే ఏదైనా చేస్తారు.

రా: సరేరా. రేపు సాయంత్రం నాలుగులోగానే అందరం కూడదాం, ఎల్లుండే పని ప్రారంభించాలి మరినే రానా?

వే: మీ నాన్నగారితో కూడ సంప్రదిద్దాం. బాగుంటుందేమో?

రా: ఏం వద్దురా? పని ప్రారంభించేద్దాం. వద్దని ఎవరూ అనరులే. సరి పోతానురా రేపు మరిచేవు గనక!

వే: రామ! రామ! నేనూ దుర్గానా మరిచి పోవడం.

రా: (నవ్వుతూ) నువ్వు మరచిపోయినా దుర్గ మరిచి పోనివ్వదులే. అమ్మగార్ని అడిగానని చెప్పు వెడతాను మరి-

(నిష్క్రమణ)
తెర

3

వారం రోజుల అనంతరం. మధ్యాహ్నంవేళ లక్ష్మీదేవమ్మ బొంతకుడుతూ కూర్చుని వుంటుంది. వాలు కుర్చీలో పడుకుని చుట్టకాలుస్తూ పేపరుచూస్తూవుంటాడు ప్రసాదరావుగారు)

లక్ష్మి: ఏవండీ?

ప్ర: ఏమిటే?

లక్ష్మి: ఇంత యిల్లు పట్టుకుండా ఆడపిల్ల తిరగడం ఏం బాగుందండీ? మీకెలా నచ్చిందోగాని లోకులంతా అవ్వ! అని నోరు నొక్కుకుంటున్నారు.

ప్ర: నీ పిచ్చిగాని. లక్ష్మి ఒక్క ఆడపిల్ల యింత యిదిగా నిర్మాణాత్మకంగా పని చేయించ కల్గడం చూసి ఆశ్చర్యపడుతున్నారు. అంతేగాని అది నోరు నొక్కుకోవడం కాదు.

ల: బాగానే వుంది. వేణు పక్కతాళం వేస్తాడు. మీరు సరేసరి. యింక అది నే చెప్పినమాట వింటుందా? యిదంతా నారాత! దానికామూడు ముళ్ళూ వేయించే దాకానే యీ ఆరాటం. (అనునయంగా) ఏమండీ, నామాట వినండి. ఒక్కగానొక్క ఆడపిల్ల. దాని సంసారం చల్లగా మనకళ్ళకి పండుగగా సాగిపోవాలని నాబాధంతా. యిలా తెగించినదానిలా అది తిరుగుతూ సభలనీ శ్రమలనీ అంటూ వుంటే. ఏం చక్కటి సంబంధం ఒస్తుంది? మీరే ఆలోచించి చూడండి.

ప్ర: (నవ్వుతూ) వెర్రిదానా, నిన్న ప్రెసిడెంటుగారు మాటవరసకి ఏమన్నారో తెలుసా?

ల: నేనేం వినక్కర్లేదు, మీ కొడుకు చేసిన ఘనకార్యానికి మన వూరంతా పొగడుతూంది. యిక కూతురి ఘనతకి దానికదేసాటి. అంతేగా. నా బాధ ఎవరికేనా అర్థం అయేడుస్తుంది కనక నా?

ప్ర: లక్ష్మి నువ్విలా వెర్రి బాగులదానిలా బాధ పడ్డం బాగులేదోయ్. నీకేం లోటుచెప్పు. ముత్యాల్లాంటి పిల్లలు. దుర్గకేం లోటు? కళ్ళ కద్దుకుని పెళ్ళి చేసుకుంటారు ఎవరైనా. ప్రెసిడెంటుగారబ్బాయి నీకు నచ్చాడా?

ల: నాకు నచ్చడానికేం? ఆ అబ్బాయికి మనమ్మాయి నచ్చాలిగా.

ప్ర: నచ్చిందో లేదో యింకా తెలియలేదూ నీకు? (నవ్వుతూ) దుర్గంటే రామారావుకి చాలా యిష్టం. దానిమాట ఆజ్ఞగా తీసుకుంటాడు.

ల: ఆఁ అదంతా ఎన్నాళ్ళు? తీరాచేసి పెళ్ళిమాటలనేసరికి యీ యిష్టాలెక్కడికి పోతాయో మీరే చూస్తారుగా.

ప్ర: దానికేంలేగాని, మంచిపని చేస్తూంటే స్వార్థంకోసం వద్దనడం నా ధర్మంకాదు లక్ష్మి. ఇన్నేళ్ళుగా పంచాయితీ కూడ బలుక్కుని చేయలేని పని కుర్రవాళ్ళు అంతాచేరి చక్కగా పూర్తిచేశారు. నీకు తెలుసా లక్ష్మి దిగుడు బావి శుభ్రంచేశారు. చుట్టూ అప్పుడే గోడ కట్టడం దాకా వచ్చింది.

ల: (హేళనగా) ఆ, అదంతాదుర్గ ఘనతే. మీ అబ్బాయి ఘనతే. కాదని ఎవరంటారు? అన్నం పానం మాని పాలేళ్ళ కంటే, కూలీనాలీల కంటే ఎక్కువ కష్టపడి పని చేస్తూంటే!

ప్ర: యిప్పుడు నీ కర్థంకాదు లక్ష్మి, కొన్ని రోజులు పోనీ అప్పుడు నీ మాతృ హృదయం గర్వంతో పులక

రిస్తుంది. మనపల్లె యావత్తూ నీ కొడుక్కి నీరాంజనం పడుతుంది.

ల: సరే. అప్పటిదాకా, వాళ్ళాడింది ఆటగా వూరుకో మంటారు అంతేగా. అదిగో, దుర్గమ్మ వస్తూంది చూడండి ఆ అవతారం.

(అక్కడక్కడ బురద మట్టి అంటుకున్న బట్టలు. జుట్టు బిగించిన కొప్పుగా అమర్చి వుంటుంది. ముఖం అలసి వుంటుంది. వస్తూనే)

దు: నాన్నా, యింక రెండురోజులు మా శ్రమకి ఫలితం పూర్తిగా దక్కుతుంది. చూశావా నాన్నా, మననోరు మంచిదైతే వూరు మంచిదవుతుంది. రెండు రోజులు రాత్రిళ్ళు అక్కడ కాపులేక గేదెలూ అవీ తొక్కేశాయి. మన వెంకన్న కాపులేమో, మొన్నట్నుంచీ దీపం పెట్టుకుని రాత్రి అక్కడే పడుకుంటున్నారు నాన్నా.

ప్ర: అవునమ్మా నిజంగా మననోరు మంచిదైతే వూరు మంచిదవుతుంది. చూడు ఆ రత్తమ్మా గోవిందమ్మా కూడా యీ రోజు నోరు మంచి చేసుకుంటున్నారు. కాని మీ అమ్మ ఉట్టినే నీమీద నోరు పారేసు కుంటూంది. (నవ్వుతాడు)

దు: అమ్మ పైకెంత నోరు పారేసుకుంటే లోపల అంత అభిమానం గూడు కట్టుకుంటూందన్న మాట. అంతేకదే అమ్మా?

ల: మీరేమంటే అదేనే. అవును కాని దుర్గా, అన్నం తినడం ఎప్పుడే? యీ అవతారం ఏ పెళ్ళికొడుకైనా చూస్తే! రామ రామ!

రా: (నవ్వుతూ లోపలికి పోతుంది)

ల: చూశారా? సమాధానమేనా చెప్పరు.

ప్ర: ఏం చెప్ప మంటావే?

ల: సరే కానివ్వండి. (లోపలికి పోతుంది)

ప్ర: (నవ్వుకుంటూ పడేసిన పత్రిక తిరిగి తీస్తాడు చదవడానికి.)

(ఇంతట్లో వేణు వస్తాడు)

వే: ఏం నాన్న మీరైనా భోజనం చేశారా?

ప్ర: యింకాలేదురా! నువ్వు కూడా వస్తావు అందరం కలిసి కూర్చోవచ్చు నని చూస్తున్నాను రా. త్వరగా స్నానం చెయ్యి.

(వేణు లోపలికి పోతాడు. దుర్గ స్నానంచేసి బట్టలు మార్చుకొని వస్తుంది.)

దు: నాన్నా, యీ నుయ్యి పూర్తిఅవడంతో అన్న రాజకీయాల్లోకి వచ్చినట్టే. మధ్యాహ్నంవేళ మేం వస్తూంటే రచ్చబండ దగ్గిర అందరూ అను కుంటున్నారు నాన్నా.

ప్ర: ఏమంటున్నా రమ్మాయి?

దు: ఆ, కొడుకంటే అలా వుండాలిరా. పట్నం చదువు చదివాడు. చిన్న మెత్తు గర్వంలేదు. ఎదుటివాడు ఎంత మొద్దు అయినా చిన్న చూపు చూడ్డు. అలాంటివాడు కావాలి మనకి. పట్నానికి వెళ్ళేసరికి నిండు దొరలం అయిపోయాం అనుకుంటారు! అంటున్నాడు పెద్ద కాపు. మరి పెద్దకాపు మాటకి తిరుగులేదుగా.

ప్ర: అంతేలే అమ్మా నా చెవినీ వేశారు ఆమాట. ఎలాగైనా వేణూని యీ పంచాయితీ ఎన్నికలకి నిలబెట్ట మని.

ల: (ప్రవేశిస్తూ) పట్నం చదువులు చదివితే కలక్టర్లవుతారు, జడ్జీలవుతారు. యింతోటి పంచాయితీ ఉద్యోగానికీ అన్ని వేలెందుకు గుమ్మరిస్త!

ప్ర: (నవ్వుతూ) అంత కంతా వసూలు చేద్దువుగానిలేవే!

ల: అన్నిటా నా మాట విన్నారు. యిక కట్నాల విషయంలో వింటారు.

ప్ర: ఎందుకు వినమ్. అయినా ఎప్పుడూ వేణు నీ పక్షమేగా.

దుర్గ: అంతే నాన్నా అంతే. అమ్మా, పట్నం చదువు చదివితే పల్లెటూళ్ళో పని చెయ్యకూడదని లేదమ్మా. మనం పుట్టి పెరిగిన గడ్డ. దానికి సేవచేయడంలోనే వుందమ్మా ఘనత.

ల: యీ ధర్మ పన్నాలు నాదగ్గిరేం వల్లె వెయ్యనక్కర లేదు. ఆ కట్టుకోబోయే వాడిదగ్గిర వల్లిద్దుగాని.

దుర్గ: (నవ్వుతూ) సరేనమ్మా.

ప్ర: దుర్గా వేణు కూడా స్నానం చేశాడేమో చూడు.

(దుర్గ లోపలికి వెడుతుంది.)

(దుర్గ: (లోపలి నుంచే) రా నాన్న వడ్డించేశాను.

ప్ర: రా లక్ష్మీ, (అంటూ లోపలికి దారితీస్తాడు లక్ష్మీ దేవమ్మ కూడా బొంత మడిచిపెట్టి లోపలికి వెడుతుంది.)

(కొంచెం విరామం.)

(వేణు పత్రిక ఒకటి చేత పట్టుకుని యివతలకి వస్తాడు. వాలు కుర్చీలో కూర్చుంటాడు. అంతలోనే రామారావు కేక విన్పిస్తుంది.)

వే : రా, రా. యిప్పుడే అయింది భోజనం .

రా : మూడు గంట్లకా?

వే : మీరంతా వెళ్ళేక అక్కడ సామాన్లన్నీ వెంకన్న కాపుకి జమచెప్పి వచ్చేసరికి రెండు దాటింది.

రా : దుర్గ చూశావురా? ఎంతపని చేయించిందో ! నిజం సుమా, ఎవ రేనా పురికొలి పే వాళ్ళుంటే ఉత్సాహంతో ముందుకి పోవచ్చు, ఒరే వేణూ, యీపని ఇంక ఒక కొలికికి వచ్చినట్టే కదా. మన తరవాతి కార్యక్రమం ఆలోచించావా?

వే : ఇది కానీరా.

రా : అలా అనకురా బ్రదర్, యిది పూర్తి కావడంతోటే ఈ వూరుకీ పక్క వూరికీమధ్య రోడ్డు వేద్దాం అంటున్నారు కుర్రాళ్ళు. సాధ్యం అంటావురా?

వే : దుర్గ విందంటే యీపాటికి విసుక్కున్ను. అసాధ్యం ఏమిటిరా? యీ నుయ్యి బాగుచెయ్యడం, గోడ కట్టడం సాధ్యం అనుకున్నారా? యిప్పుడు చూడు— అంతా మన భుజం తట్టేవా రే.

దుర్గ : (ప్రవేశిస్తూ) అదేవిటన్నాయి, నీ భుజం నువ్వే తట్టుకుంటున్నావు ! ఓ మీరూ వచ్చారా? యింక నేం, వాయించండి సొంత బాజాలు.

రా : (నవ్వుతూ) వినేవాళ్ళు లేకపోతే బాకావాడికి దవడల నెప్పే మిగులుతుంది.

దుర్గ : యింతకీ తమరన్న మాట ఆ బాకావారు ! (అంతా నవ్వుతారు)

రా : దుర్గా, యీ కార్యక్రమం ముగిసే లోపున యింకో ప్రణాలిక వెయ్యాలి, లేకుంటే మా వాళ్ళ కింకేం పని వుండదు.

వే : దుర్గా, పక్క పల్లె వాళ్ళు కూడా సహకరిస్తారుట. యీ పల్లెకీ ఆ పల్లెకీ మట్టి రోడ్డు ముందు వేద్దాం అంటాడు రామం.

రా : మనవాడు పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు అవగానే దాన్ని కంకర చేయిస్తాడు !

దుర్గ : (వేళాకోళంగా) ఏం ఉడుకుబోత్తనంగా వుందా?

రా : నా కెంత సంతోషంగా వుందో నీకు తెలియదు. నాన్నగారు కూడా....

వే : (మధ్యలోనే ఆపేస్తూ) ఆ గోడపకేం గాని ఏ దుర్గా, రెండు రోజుల్లో నూతి పని అయిపోతుంది యిక ఓ పదిహేను రోజుల పాటు ఆరనిస్తే ఆ భా నీళ్లు వాడుకోవచ్చు.

దుర్గ : అవునన్నాయి, మా సమితి తరఫున చిన్న పండు చేద్దాం ఆ నుయ్యి ప్రారంభించడానికి ముందు అ కుంటున్నాం.

వే : అవును దుర్గా, బాగుంటుంది. ఏం రామం.

రా : అమోఘంగా వుంటుందోయ్. దుర్గ ప్లాను వేయడ అది అడ్డం తిరగడం వుంటుందా?

వే : (నవ్వుతాడు)

దుర్గ : (నవ్వుతూ) సరే, నన్ను గురించి నాకే చెప్పార కనుక, యిక పెద్ద ప్లానే వేస్తాను.

రా : ఓ దానికీ తిరుగుండదు. నే హామీ యిస్తున్నాను గా (అంతా నవ్వుతారు. దుర్గ లోపలికి వెళ్ళిపోతుంది.)

రా : వేణూ, నాన్నగారు నిన్నోసారి తీసుకురమ్మన్నారు

వే : (సీరియస్‌గా) ఎందుకుట. రామం?

రా: నాకెలా తెలుస్తుందిరా, అయినా యీ పెద్ద వాళ్ళంతా కలిసి ఏదో పెద్ద ప్లానుమీద వున్నట్టు తోస్తుంది.

వే : వాళ్ళేం తలపెట్టినా మన మంచికీ, మన వూరు మంచికీ అనుకోవాలి. ఎటొచ్చీ వాళ్ళకి ముందు జాగ్రత్త ఎక్కువ కావడంతో ప్రస్తుతావసరాలని అంతగా పట్టించుకోరు. ఆ పని తలపెట్టి పట్టుపట్టితే మనం చేస్తాం, చేయగలం అని వాళ్ళకీ నమ్మకం కుదిరింది.

రా : ఎవరిదాకానో ఎందుకూ, నాన్నగారు అమ్మతో అంటున్నారోయ్, కూతు రే లేకపోయింది లేకుంటే ఆ వేణుని యిల్లరికం తెచ్చుకోకపోదునా అని.

వే : అలాంటి వాళ్ళ అభిమానం వుండాలిరా బ్రదర్. అప్పుడే ఏ ఆటంకాలూ లేకుండా తలపెట్టిన పనులు కొనసాగుతాయి. చేయడానికి మనకీ ఉత్సాహంగా వుంటుంది.

రా : ఎప్పుడొస్తావో చెప్పవోయ్.

వే : యీ సాయంత్రం వస్తానులే యింకేం పనిలేదు.

రా : అయితే సాయంత్రం యింకా ఎప్పుడు అవతుందా ఏం? యిప్పుడే నడు.

వే : (నవ్వుతూ) సరే పద. (వెనక్కి తిరిగి) దుర్గా వీధి తలుపువేయి, నే బయటికి పోతున్నా.

(నిష్క్రమణ.) తెర.

4

(రాత్రి ఏడుగంటలు దాటిన సమయం. దీపం వెలుగుతూ వుంటుంది. హాల్లో. వాలు కుర్చీలో పడుకుని వుంటాడు వేణు. కాలికి కట్టుకట్టి వుంటుంది. ఇంతలో మందుసీసా దూదీ, బట్టా, పట్టుకుని దుర్గ వస్తుంది. అన్నగారి కాళ్ళ పక్కగా అన్నీపెట్టి దీపందగ్గిరకి తీసుకు వస్తుంది)

దుర్గ: అన్నయ్యా, కాలికి కట్టుకడతాను.

వే: వుండనీ దుర్గా. ఆ వున్నకట్టు చాలు. పొద్దుటికి నెప్పి తీసేస్తుంది.

దుర్గ: అయినా ఆ రాముం మరీ హడావిడి. గునపం నేలలో దిగేసేదీ ఎదుటి వాడి పాదంమీద దిగేసేదీ కూడా తెలియకపోతే ఎలా?

వే: (నవ్వుతూ) రాముం అంతే దుర్గా. ఉత్సాహం వస్తే ఒళ్ళు తెలియదు. ఆవేశం వస్తే ఒళ్ళు తెలియదు.

దు: అయితే చెడ్డచిక్కే. (కాలి కట్టువిప్పి తిరిగి మందు అదీ వేస్తూనే మాట్లాడుతుంది) ఎందుకేనా మంచిది. రేపుడాక్టరికి చూపెట్టు.

వే: (నవ్వుతూ) యీ మాత్రం దానికి డాక్టరెందుకే. అమ్మ ఏదో వైద్యం చెప్పను. కాని దానికిష్టం లేనిపని చేసి కదా యీ దెబ్బ తగుల్చుకుంట!

దు: అన్నాయి, అమ్మ కోపం కాదురా అది లోపల అభిమానం దెబ్బ తింటూంది పిల్లలిలా బరి తెగించి నా మాట కాదంటున్నారే అని. కాని ఓ పక్కనుంచి గర్వంగానూ వుందిరా, నిన్న లేదూ.... నీకు తల దువ్వి ఎన్నాళ్ళయిందే దుర్గా, రా వచ్చి కూచో అని కూర్చోపెట్టి తల దువ్వింది.

వే: సరే యిక నువ్వూ అమ్మ మాట విని తలపెట్టిన పని మానేస్తావా ఏం?

దు: అది కాదురా, తల దువ్వుతూ (ఆప్యాయత ధ్వనిస్తూ) దుర్గా రవణమ్మగారి మీనాక్షి కూడా వస్తూందిటగా మీ సమితికి అని అడిగింది. అవునే, కుట్టు పని నేర్చుకుంటూంది. మొన్న నూతికి మా అందరి కంటే ఎక్కువ సున్నం అదేమోసిందే అన్నాను. అవును టట. రవణమ్మ చెప్పింది ఆ పిల్ల తీరే మారిపోయిందే దుర్గా అంటూ ఏమేమిటో మాట్లాడిందిరా. ఇదే సమయం అనుకుని. సమితి చేస్తూన్న కృషి అలా చేయడం మనకే కాకుండా మన పల్లెకే ఎంత గౌరవమో అన్నీ చెప్పేశానురా.

వే: కీలెరిగి వాత పెట్టమన్నారు! రామారావుకేం చేశావో గాని వూరంతా నన్ను ఎన్నుకోమని చెప్పుకొస్తున్నాడు.

దు: (సిగ్గుపడుతూ) అతనికి నేనెందుకు వేస్తానన్నాయి. మీరూ మీరూ స్నేహితులు.

వే: అంతేలే, నా అమ్మాయిలు! దుర్గా. నూతి పని అయిపోయింది కనుక, పక్క వూరి వాళ్ళంతా కలిసి వస్తామంటున్నారు. రోడ్డుపని ప్రారంభించుదాం.

దు: అలాగే దాన్ని మా సమితిలో చర్చకి పెట్టాను, పంచాయితీ ఎన్నికలు కాగానే మొదలుపెడితే ఉత్సాహంగా వుంటుంది అన్నారు.

వే: అవును గాని దుర్గా, పెద్దవారు నాన్నగారు వుండగా, రామారావు తండ్రిగారు వుండగానే పంచాయితీ ఎన్నికలకి నిలబడితే ఏం బాగుంటుంది చెప్పు? పదవి అలంకరించకుండా యీ పనులు చక్కపెట్టవచ్చుగా?

దు: అది కాదు అన్నాయి, పదవిలో వుండి చేయడం వేరు. యిలా ఎంత చేసినా సాంఘిక సేవగా వుండిపోతుంది. పల్లె వాతావరణంలో అధికార ముద్రలేని పనికి ఆదరణ తక్కువ.

వే: రామారావు అదేఅంటాడు కాని నేనేఎటూ తేల్చుకోలేకుండా వున్నాను రచ్చబండ దగ్గిర మాట్లాడుతూ నాన్నగారు అన్నారట కుర్రాడు నించుంటాడు యీ మాటు అని. అక్కడ వాళ్ళ మాటలు విన్నవాళ్ళు చెప్పిందేమిటంటే-

దు: (మాట మధ్యలో అడ్డువస్తూ) నేనూ విన్నానన్నా అందరూ ఎంతో బాగుంది అన్నారట. మా కామాక్షి అంది కదా- బాగుందంటే, యింకోళ్ళ పేరు ఎత్తక్కర్లేదు అని. అంటే పోటీ లేకుండా నిన్ను ఎన్నుకుంటారన్న మాట.

వే: ఇదంతా నాకంత యిష్టంలేదు దుర్గా, అనవసరపు బాధ్యతలన్నీ బుజాల మీదకి వస్తాయి.

దు: అలా అంటావేమిటి? యీ నుయ్యి బాగుచేయడం మనకి అవసరం అనుకుంటే వూరికి ఉపకారం అవదూ అలా అనకన్నాయి. నాన్నగారు చెప్పినట్టు యుక్తి శక్తులున్న వాళ్ళు, యింగిత జ్ఞానం వున్నవాళ్ళూ, మారే కాలానికి అనుగుణంగా మారుతూ తమతో పాటు తమతోటి వారినీ తీసుకుపోయే వాళ్లూ దేశానికి

కావాలి. సంఘానికి కావాలి. మాకు కావాలి. ఏమో ఎవరు చూడొచ్చారు. నువ్వు పంచాయితీ బోర్డు ప్రెసిడెంటువి అయితే మన వూరికి ఆడపిల్లల హైస్కూలు రావొచ్చు. ప్రభుత్వంతో పోటీ పడి గ్రామ పునర్నిర్మాణాన్ని కొనసాగింపవచ్చు: యింకా ఎన్నెన్నో జరగవచ్చు.

వే : (నవ్వుతూ) అన్నీ జరగవచ్చు దుర్గా కాని, జరుగుతాయా? అని.

దు : అలా అనకన్నాయి. జరగాలి అంతే. సరేగాని. నూతికి ప్రారంభోత్సవం ఎవరిచేత చేయిద్దాం?

వే : మీరే చూసుకోండి.

దు : పో అన్నాయి. మా మెంబర్లంతా అమ్మ చేత చేయిద్దాం అంటున్నారు. వెళ్ళి అడుగుతే తిడుతుందేమో కూడా.

వే : ఏం తిట్టదు. అయితే దుర్గా యిప్పుడే చెప్పకు. సరిగ్గా ఆరోజు తీసుకుని వెడుదురుగాని.

దు : ఆదే నేనూ అనుకుంటున్నాను.

వే : రామం వస్తానన్నాడు యింకా రాలేదెందుకో?

దు : (చిన్నగా) ఏముందీ వాళ్ళమ్మదగ్గిర కూర్చుని కబుర్లు చెప్తూ మరచిపోయాడేమో.

వే : (నవ్వుతూ) యీ సంగతి నీకెవరు చెప్పారు దుర్గా.

దు : అతనే.

వే : (సాదరంగా) అవును దుర్గా, రామాని కస్తమానం నిన్నుగురించి చెప్పడమే పని. ఈ ఎన్నికల హడావిడి అయిపోయాక అసలు సంగతి బయట పెడతాడులే.

దు : (మాట్లాడకుండా కూర్చుంటుంది)

వే : (చిరునవ్వు నవ్వుతూ) ఏం? ఆసంగతేమిటా అని ఆలోచిస్తున్నావా?

దు : ఫో అన్నాయి, నీ కన్నీ వేళాకోళమే అమ్మతో చెప్తానుండు. (లేస్తుంది.)

వే : చెప్పు చెప్పు. నీలా బరితెగించిన ఆడ పిల్లల్ని సహితం కోరి పెళ్ళి చేసుకునే బడుద్ధాయి వున్నాడనేగా ఆ చెప్పేది! (నవ్వుతాడు. దుర్గ లోపలికి ఒక్కపరుగున పోతుంది.)

తెర

5

తెర తీసేసరికి రామారావు వేణూ యిద్దరు పెద్ద మనుషులూ కూర్చుని వుంటారు.)

రా : నేనూ అదే అంటున్నానండీ, వేణులాంటి ఉత్సాహి ప్రెసిడెంటు అయితే, మన వూరు స్వర్గంలా తయారవుతుంది. అందుకు సందేహం అక్కరలేదు.

1 పె. మ : నిజమే. బాబూ. కాని నాన్నగారు రెండు సంవత్సరాలుగా ప్రెసిడెంటుగా వుంటున్నారు. ఈ సంవత్సరంకూడా లాంఛన ప్రాయంగా వారినడగడం వారు కాదంటేనే యింకో అభ్యర్థిని నిలపెట్టడం మనకి గౌరవం— ఏమంటావు బాబూ.

రా : నిజమేనండీ నాన్నగార్ని నేను సంప్రదించాను. ఆయిన ఆరోగ్యంకూడ అంత బాగాలేదు. విశ్రాంతి కావాలి. వారు తిరిగి ఎన్నికకి నిలవరు సరికదా వేణుని హృదయ పూర్వకంగా ఆమోదిస్తారు. ఆదే నాతో అన్నారు కూడా.

2 పె. మ : అయితే యింక ఆలస్యం ఎందుకూ ఈ సాయింత్రం వారి అనుమతి తీసుకుని వూళ్ళో పెద్దలతో సంప్రదిద్దాం. అయినంత వరకూ పోటీలేని ఎన్నిక జరుపవచ్చు.

వే : అంతా బాగానే వుందికాని, నాలో యీ బాధ్యతలు మోసే శక్తివుందా అని? లోకానుభవం తక్కువ నాకు.

రా : రంగంలోకి దిగుతేగాని అనుభవం గడించడం ఎలాగోయ్.

1 పె. మ : అంతే బాబూ, చదువుకున్నావు. వూహలు వున్నాయి. దానికితోడు ఉత్సాహం వుంది. పెద్దల ఆశీర్వాదం వుంది. యింక జంకెందుకు బాబూ?

2 పె. మ : అయితే రామారావు. మేం వెడతాం. రేపు మళ్ళీ కలుస్తాం. యీ రోజే సభ్యులందరం నాన్నగార్ని కలుసుకుంటాం. ఏసంగతీ నిర్ణయిస్తాము.

వే : నమస్కారం అండీ, మళ్ళీ కలుసుకుందాం. (పెద్ద మనుషులు తిరిగి నమస్కరించి వెళ్ళిపోతారు)

రా : అమ్మయ్య! (అంటూ గోడకి జేరపడతాడు)

వే : ఏమిట్రా మహా కష్టపడ్డ వాడిలా నిట్టూరుస్తున్నావు?

రా : కదురామరీ? వేణూ, ఆ ప్రక్కలకి వెళ్ళి అందరూ చూసివస్తున్నారురా, అందరూ దిగుడు బావిని గురించి మాట్లాడేవాళ్ళే. రవణమ్మగారే చూడముచ్చటగా వుందందిట. యింక చూసుకో మరి. ఇక ఆ నాటు రోడ్డుకూడ ఒక కొలిక్కి తెచ్చామంటే.-

వే: అది పంచాయితీ ఎన్నికల తరవాతే అంటుంది దుర్గ.

రా: (నవ్వు కుంటాడు)

వే: ఏమిటోయ్ ఆ నవ్వు?

రా: అబ్బే. ఎన్నిక లయ్యాక అంటే నవ్వొచ్చింది. వేణూ, నువ్వు పోటీ లేకుండా ప్రెసిడెంటు పైతే నాకేం బహుమతి యిస్తావో చెప్పు.

వే: దుర్గనిచ్చి పెళ్ళి చేస్తానురా.

రా: ఓ. అంతకు మించి నేను ఏంకోరను. అయితే విను నిన్నరాత్రే నాన్నగారు మాటల సందర్భంలో అమ్మతో అన్నారు యీసారి వేణుని ప్రెసిడెంటు గిరీకి నిలబెడుతున్నాం అని. దాని అర్థం అంతేగా.

వే: ఏమోరా, యిదంతా ఎందుకొచ్చిన గొడవ.

(ఇంతలోన్లో లక్ష్మీదేవమ్మ వస్తుంది)

రా: (నిల్చుంటూ) నమస్కారమండీ.

ల: కూచోవోయ్. నేనొస్తే లేవడం బాగుండదు నాకు. మా అబ్బాయి ఒకటీ నువ్వొకటీనా? అమ్మగారు కులాసా ఏనా? వద్దామంటే పడదుకదా నాయనా. అనకూడదుగాని, యీ పిల్లలిద్దరూ పిల్లలు కాదు. తిండికి కూడా ఎప్పుడొస్తారో తెలియదు.

రా: (నవ్వుతూ) మా అమ్మ నన్నూ యిలాగే అంటుం దండీ.

వే: (నవ్వుతూ) అంతేలేరా, అసలు తల్లులంతా అలాగే మాట్లాడుతారు.

ల: ఏరా వేణూ నాన్నగారేరీ?

వే: చాలాసేపయిందమ్మా ఎక్కడికో బయటకి వెళ్ళారు

ల: అయితే భోజనం వేళదాకా రారన్న మాట. ఏవోయ్ రామం, ఏమిటీ విశేషాలూ, చూడు నాయనా, వాళ్ళ నెంతో యిదిగా అడుగుతానా? "చూస్తూ వుండమ్మా, నీకే తెలుస్తుంది" అంటారు. యేదో పాత కాలపు మనిషినని వీళ్లకి వేళాకోళం.

రా: (చిన్నగా నవ్వుతూ) అలా అంటారు గాని వేణుకి మీరంటే ఎంత అభిమానమో చెప్పలేం.

ల: యిక మా దుర్గమ్మ సరేసరి, నీకేం తెలియదు లేవే, అనేస్తుంది.

రా: (నవ్వుతాడు).

ల: అవునోయ్, నీకూ యిలాంటి పెళ్ళీడు చెల్లెలు వుంటే వేణులా ఏ మాత్రం బాధ్యతా లేకుండా తిరగగలవా? నీ వాళ్ళు తిరగనిస్తారా?...మా వారు వాళ్ళకి వంతపాడాతారాయె!

రా: (నవ్వుతూనే) అప్పుడే కుటుంబంలో హాయిగా వుంటుందండీ. అదిగో వారూ వస్తున్నారు.

(ప్రసాదరావు వస్తాడు.)

ఏమోయ్, ఏమిటీ విశేషాలు? స్నేహితులు మళ్లీ గూడు పుఠాణీ చేస్తున్నట్లుందే,

రా: ఏం లేదండీ. ఏదో లోకాభిరామాయణం.

వే: అమ్మ మామీద అన్నీ చెప్తోంది నాన్నగారూ.

ప్ర: (నవ్వుతూ) మీ అమ్మకి అలవాటే గాదురా. ఏం లక్ష్మీ, కబుర్లు చెప్తున్నావే గాని రామానికి మంచి నీళ్ళయినా యిచ్చావా?

ల: (నొచ్చుకుంటూ) అయ్యో నాతెలివి. మరిచేపోయాను.

రా: యిప్పుడేం వద్దండీ యింటికి వెళ్ళి భోజనంచేసే టైము కదా?

వే: మీరెక్కడికి వెళ్ళారు నాన్నా.

ప్ర: ఏముందీ. కొడుక్కు పట్టాభిషేకం చేద్దామని!

రా: మీరు రిటైరుమెంటులో ప్రవేశించరుకదా కొంపతీసి!

ప్ర: ఏముందోయ్, చేతి కొచ్చిన మీలాంటి కుర్రాళ్లుంటే హాయిగా కృష్ణా రామా అనుకుంటాం.

ల: అయితే మీరూ వేణు పంచాయితీలో పని చేయడానికి ఒప్పుకున్నారన్న మాట. హుఁ యిన్ని వేలూ గుప్పించి పట్నం చదువెందుకూ ఈ మాత్రం దానికి!

ప్ర: అక్కడే పొరబడుతున్నావు లక్ష్మీ. పట్నం చదువు చదివిన ప్రతి వాడూ కలక్టరైతే యింక. పల్లెలూ పంచాయితీలూ ఏంగాను?

రా: బాగా చెప్పారు; వేణూ ఆదర్శం కూడా అదే, పల్లెల్లో సేవ చేయాలని, మరి నేవస్తానండీ, మళ్ళీ కలుసుకుందాం. వెడతారా వేణూ, నా బహుమతి సంగతి మటుకు మరిచిపోకు. (వెళ్ళిపోతాడు.)

వే: (నవ్వుతూ) పెంకి ఘటం!

ప్ర: ఏమిటిరా ఆ బహుమతి?

వే: (నవ్వుతూనే) ఏం లేదు నాన్నా, పోటీ లేకుండా పంచాయితీ ప్రెసిడెంటుని చేయిస్తే ఏం బహుమతి

యిస్తావు అని అడిగాడు యిందాకా? దుర్గనిచ్చి పెళ్ళి చేస్తానన్నాను. అదీ. జ్ఞాపకం చేస్తున్నాడు.

ప్ర : హోరి పిడుగా, విన్నావుటే?

ల : ఏమిటీ దుర్గని చేసుకుంటాడా? వాళ్ళమ్మ ఒప్పు కుంటుందీ?

వే : ఆఁ ఆపక్క అంతా ఎప్పుడో నిశ్చయించుకున్నారు. ఇక మనమే తరువాయి.

ప్ర : యీ ఎన్నికలు గానీ-

ల : నా చిట్టి తల్లేదీ, యింత మంచి సంబంధమే, ఆస్తికి ఆస్తి! చదువుకి చదువు! అందానికి అందం వున్న కుర్రాడు!

ప్ర : వెర్రిదానా, పైగా మనసులు కలసిన మనువే!

ల : వెళ్లండీ, మీ వేళాకోళానికి వేళాపాళాలేదు. రా రా. వేణూ, రండి భోజనాలకి లెండి.

తెర.

6

దుర్గ చాలా వుత్సాహంగా కూనిరాగాలు తీస్తూ జడ అల్లుకుంటూ వుంటుంది. ఒక పక్కనుంచి అప్పుడే వచ్చిన లక్ష్మీదేవమ్మ కూతుర్ని చూసి మురిసి పోతూ ముందుకు వస్తుంది)

ల : దుర్గా, ఇలారామ్మా.

దు : (ఎంతో అభిమానంతో తల్లిదగ్గరకి వచ్చి కౌగలించు కొంటూ) అమ్మా!

ల : ఏమిటే తల్లీ అంత కులాసా? ఇలా కూర్చో. నే అల్లుతాను ఆజడ. ఉన్న జుట్టుకాస్తా అలా చిక్కు పడేసి పీకేస్తున్నావు!

(తల్లి కూతురూ కూర్చుంటారు. తల్లి జడవేస్తూవుంటుంది)

ల : చూడుదుర్గా నువ్వు అదృష్టవంతురాలివమ్మా నేనేదో అనుకున్నాను గాని.

దు : నువ్వేమనుకున్నావే? నే పెంకిదాన్ని అనుకున్నావు ఇప్పుడుకానుకనకనా? అమ్మా, పోనీలే యిప్పటికేనా నే అదృష్టవంతురాల్ని అనుకున్నావు. (గోముగా) బిరితెగించి తిరిగే నన్ను చూస్తే కోపంలేదుకా అమ్మా.

ల : నా తల్లి? నీమీద నాకు కోపం ఏమిటే! ఏదో తల్లి మనసు ఉట్టినే ఆరాటపడుతుంది. పిల్లల పచ్చని జీవి తాలని వూతగా పెట్టుకొని వుంటాయమ్మా మా ప్రాణాలు. రేప్పొద్దుట నువ్వూ ఒక తల్లివి అయితే గాని యీ బాధలు అర్థంకావమ్మా!

దు : పో అమ్మా, నువ్వు మరీను. నేనంటే నీ కెంత అభిమానమో నాకు తెలియక పోతేకదూ! అమ్మా. డబ్బుండనీ, ఉండకపోనీ, మన పని పాటలు మనం చేసుకోవడం, చేతనయినంత సహాయం ఎదుటివారికి చేయడం మానవ ధర్మం అమ్మా, అది నిర్వర్తించ డంలో సిగ్గుపడ నక్కరలేదు.

ల : మా కాలంలో అలాకాదమ్మా, కలవారింటి పడుచు కాలుమీద కాలువేసుకుని పురమాయించి పనిచేసుకోవ డమేగాని, యిలా నడుముపంచి పనిచేస్తే అంతా బుగ్గలు నొక్కుకునేవారు.

దు : పోనీలేమ్మా, ఎవరికాలపు అలవాట్లు వాళ్ళవిగాని, కాలంతోపాటు వాటిలో మార్పు చేసుకుంటూవుండాలి అది ఇంగితజ్ఞుల లక్షణం. నువ్వు చూడు మొదట్లో అంత పట్టుపట్టావు—నే అలా తట్టాబుట్టా చేత పట్టు కొని పనిచేయకూడదని. నా పట్టుదల సడలలేదు. నువ్వు దాల్లోని మంచి చెడ్డలని గ్రహించావు. ఫలి తాలు నువ్వే చూశావా అమ్మా!

ల : ఏదోలేవే. తెలియనిరోజులు పోయాయి- నాగుండెలు కుదుట పడ్డాయి. ఇక ఆ మూడు ముళ్ళూ పడితే.

దు : (నవ్వుతూ) అంత త్వరగా ఒదుల్చు కోవాలని చూస్తున్నావా అమ్మా నన్ను?

ల : (దుర్గ ముఖం తనవైపు తిప్పుకుంటూ) నా చిట్టి తల్లిని వదుల్చుకో చూస్తానుటే? వూళ్ళో సంబంధం నా కళ్ళ ముందు వుంటావు నువ్వు.

దు : అదిగో అన్నయ్య వస్తున్నాడు.

(వేణు, అతనితో కూడా రామారావు ప్రవేశిస్తారు. వస్తూనే రామారావు హాల్లోవున్న వాలుకుర్చీలో కూర్చుం టాడు. దుర్గా. లక్ష్మీదేవమ్మ లేచి నిల్చుంటారు)

రా : కూర్చోండి. నేనేమంత పెద్దవాణ్ణి కనుక.

వే : (నవ్వుతూ) ఒరేయ్ యిప్పుడిలాగే అంటావు ఇంటి అల్లుడివయావంటే యివన్నీ గుచ్చెత్తి దెప్పుతావు మా అమ్మకి ఆమాత్రం తెలియదనుకోకు.

ల : (నవ్వుకొంటూ) కూర్చోండి. కాఫీలు తెస్తాను. (లోపలికి వెడుతుంది. దుర్గకూడ వెళ్ళబోతుంది)

రా : దుర్గా మాట మరి యీరోజు దిగుడు బావికి దిష్టి తీయిస్తారటగా?

దు : అవును సాయంత్రం అక్కడ చిన్న వేడుక జరిపిస్తాం. మీరూ వస్తారుగా.

రా : ఆజ్ఞవేస్తే ఎందుకురామూ, ఏరా వేణూ?

వే : ఒస్తాం దుర్గా. అమ్మని అడిగావా?

దు : యింకా దానికి టైము రాలేదు అన్నాయి అమ్మ ఎంత మారిపోయిందో చూశావా!

వే : అంతే దుర్గా. అలా మార్చడం మనలోవుంది. అభ్యుదయం పేరిట, ఆధునికత పేరిట స్వైర విహారం సాగిస్తే అంతా ఏవగించు కుంటారు. కుర్రకారు అంతే అంటూ తోసి పుచ్చుతారు. ఏం రామం?

రా : అక్షరాలా అంతేరా. ఒరే వేణూ, అసలు సంగతి యింకా చెప్పవేంరా?

దు : ఏమిటన్నయ్యా అది?

రా : ఏం లేదు దుర్గా, అన్నయ్య యిక పంచాయితీ బోర్డు ప్రెసిడెంటు అయినట్టే. పెద్దలంతా నిశ్చయం చేశారు.

దు : అవునా అన్నా?

రా : నే చెప్తే నమ్మకం లేదన్న మాట!

దు : నాకెంతో నమ్మకం వుంది. అయినా వాడే ఎందుకు చెప్పకూడదు?

వే : అవును దుర్గా, నాన్నగారొచ్చి చెప్తారు. అప్పుడు వింటావని వూరుకున్నాను. పోయి అమ్మకి కూడా చెప్పు. నేనూ రామం కాస్సేపు అలా తిరిగి వస్తాం.

దు : ఎంతసేపు ఎక్కడ తిరిగినా సరేగాని యింకో గంటన్నర కల్లా నూతి దగ్గిరకి రండి.

రా : అవస్యం అలాగే నండీ.

(యిద్దరూ వెళ్లిపోతారు. దుర్గ ఏదో ఆలోచిస్తూ వాలు కుర్చీలో కూర్చుంటుంది. కాఫీ గ్లాసులతో లక్ష్మీదేవమ్మ గారు వస్తారు.)

ల: ఏరే వాళ్ళు? కాఫీ తెచ్చేలోగా ఎక్కడికి వెళ్లిపోయారే?

దు : (నవ్వుతూ) అలా తిరిగి వస్తాం అన్నారమ్మా, యిలాతే అగ్లాసు. నువ్వూ నేనూ తాగేద్దాం.

(కుర్చీ దగ్గిరసా లక్ష్మీదేవమ్మ కూర్చుంటుంది.)

దు : అమ్మా యివాళ నాకెంతో సంతోషంగా వుంది. నా చిన్న కోర్కె ఒకటి తీరుస్తావా?

ల : అడగవే తల్లీ దానికింత యిదేమిటే.

దు : ఏం లేదమ్మా, నూతికి దిష్టి తీద్దాం యీవాళ. నువ్వు వచ్చి పెద్దరికం వహించాలి.

ల : ప్రెసిడెంటుగారి భార్యని పిలవ్వే, నాకేం తెలుస్తుంది చెప్పు— యీ గొడవ?

దు : ఆవిడే నిన్ను ఒప్పించ మన్నారమ్మా? ఆవిడింకా ఏమన్నారో తెలుసా? వనితా సమితిలో మా పెద్ద వాళ్లని కూడా చేర్చుకోరాదూ అన్నారు.

ల : బాగుంది తల్లీ, నాకెంతో సంతోషంగా వుంది. నువ్వు పిలుస్తే నే కాదనను. తప్పకుండా వస్తాను.

దు : మరి అయితే త్వరగా తెములు. నేను చేర్చవలసిన సరంజాం చాలా వుంది. (దుర్గ లోపలికి వెడుతుంది; లక్ష్మీదేవమ్మగారూ వెడతారు. కొద్దిక్షణాల తరువాత పళ్ళెంలో పూలూ పళ్లూ కొబ్బరికాయీ, అన్నీ పట్టుకుని దుర్గ, వెనుక తల్లీ వస్తారు.)

ల : అదిగో నాన్నగారు వస్తున్నారు. రండి, మీకోసమే చూస్తున్నాం. చూశారా దుర్గా నాచేత ఏం చేయిస్తూందో?

ప్ర : (దగ్గిరగా వచ్చి ఆప్యాయంగా దుర్గ తలని నిమురుతూ) అంతకంటే నీకు కావలసినదేముందే, నడవండి, నేనూ వస్తాను.

దు : (సంతోషంతో) నాన్నా, పల్లెంతా పచ్చతోరణాలతో కను విందుగా వుందికదూ? యీ పల్లెలో యిక నిత్యకళ్యాణం, పచ్చతోరణం. కలిమిలేములని సమన్వయించి అంతా పాటుపడుదాం, అంతా సుఖిద్దాం. రామ్మా, రా నాన్నా. (అంటూ ముందుకి నడుస్తుంది.)

ప్ర : కొడుకు పంచాయితీ ప్రెసిడెంటు అయాడు. కూతురు వెలుగునిచ్చే తారక అయింది. నీ జీవితం కూడా పచ్చతోరణం లక్ష్మీ-నడు.

ల : (ఉద్రేకంతో ఉత్సాహంతో) నడవండి, అంతా యిక ముందుకే నడవండి, దేశాన్ని ముందుకి నడిపించండి. ఇంటింటా వూరూరా పచ్చతోరణాలు కట్టండి.

(ముగ్గురూ నడిచి వెళ్లిపోతారు.)

తెర.

ఇల్లాండ్ల సంక్షేమం

కేంద్ర సాంఘిక సంక్షేమమండలి సూచన ప్రకారం దేశంలో మొత్తం ఐదు నిప్పుపెట్టెల తయారీ కేంద్రాలు ఏర్పర్చారు. విజయవాడ, ఢిల్లీ, పూనాలలో ఒక్కొక్కటీ, హైదరాబాదులో రెండూ వున్నాయి. వీటిలో 725 మంది స్త్రీలకు ఉపాధికల్పిస్తున్నారు. వీటిలో 500 మంది విశ్రాంతివేళలో ఇళ్ళలో పనిచేస్తారు. తక్కిన వారు ఫ్యాక్టరీలలో పనిచేస్తున్నారు. నెలకి వీరు రు. 25 లు|| సంపాదిస్తున్నారు. ఇతర ప్రదేశాలలోకూడా ఇటువంటి ఉత్పత్తి కేంద్రాలు ఏర్పర్చాలన్న ఆలోచనలున్నాయి కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి వారి నగర, కుటుంబ సంక్షేమపథకం క్రింద యీ కేంద్రాలు ఏర్పరుస్తున్నారు.

♦ ♦ ♦

నగర కుటుంబ సంక్షేమపథకం లక్ష్యం, నగరాలలో వున్న పారిశ్రామిక ప్రాంతాల్లో నివసించే క్రిందితరగతి, మధ్యతరగతి కుటుంబాల సంక్షేమం చూడడం. ఈ తరగతి కుటుంబాల్లో చాలా వరకూ గుమాస్తాలూ, దుకాణాలలో గుమాస్తాలూ, ఉపాధ్యాయులూ, పోలీసు జవానులూ, కార్మికులూ అయివుంటారు. వీడి ఆదాయం ఏమంత చెప్పదగ్గది కాదు. అందువల్ల వారికి ఖర్చు జాస్తి. ఇటువంటి కుటుంబాల్లో గృహిణులకి గనుక ప్రయోజనకరంగా మరికొంత పనిపాటలువుంటే అదనంగావచ్చే యీ రాబడితో వారి కుటుంబ పోషణ కొంత తేలిక అవుతుంది. కాగా, ఏదో కొన్ని నిర్ణీత వేళలలో ఫ్యాక్టరీలలో పని చేయడంకన్నా విశ్రాంతి వున్నప్పుడు ఇంట్లోనేవుండి యీసంపాదన చేయగలిగితే వారికి మరింత సౌఖ్యం.


ఈ పథకం సరిగ్గా ఇటువంటి స్త్రీలకు ఇలాంటి అవకాశం ఇవ్వడానికి ఉద్దేశించబడింది. ఎదేనా సరే యీ పథకం క్రింద ఉండే పరిశ్రమకి ఒక సహకార సంఘం ఏర్పడుతుంది. దీంట్లో స్త్రీలు ఒక చిన్న ప్రవేశ రుసుముచెల్లించి కొద్దిగా షేర్లు కొనడంద్వారా సభ్యులుగా చేరవచ్చు. ఇలాంటి సహకారసంఘం ఎక్కడైనా ఏర్పరచేముందు దీంట్లో ఆ ప్రాంతంనుంచి ఎంతమంది సభ్యులుగా చేరగలరన్న విషయం తెలుసుకుంటారు. ఆటు పిమ్మట సభ్యులైనవారికి యీ పారిశ్రామిక సహకార సంఘంలో నిర్వహించబోయే ఆ ప్రత్యేకమైన, పరిశ్రమలకుగానీ, చేరి పనిలోగాని తగిన శిక్షణ ఇస్తారు. శిక్షణ పూర్తి అయిన తర్వాత వీరికి ఆ పరిశ్రమలో ఉపాధి కల్పిస్తారు.

ఈ నగర కుటుంబ సంక్షేమ పథకం క్రింద ఇంతవరకూ కేవలమూ నిప్పుపెట్టెల తయారీకేంద్రాలు మాత్రమే నెలకొల్పారు. ఎందువల్లనంటే యీ పరిశ్రమలో స్త్రీలు ఇళ్ళలోవుండే అనేకమైన పనులు పూర్తిచెయ్యవచ్చు. అంటే నిప్పుపుల్లలు తయారుచేసే కార్యక్రమంలో సన్నాహచర్యలన్నీ వీరు పూర్తిచేయగలరు. చివరిదశలో మిగిలేకొద్ది పనులు మాత్రమే ఫ్యాక్టరీలో ముగించాల్సి వుంటుంది.

ఈ పథకాన్ని వాణిజ్య పరిశ్రమల మంత్రిత్వశాఖ సహాయంతోనూ, సహకారంతోనూ అమలు జరుపుతున్నారు. సాంకేతికశిక్షణ, వస్తువుల అమ్మకం, పారిశ్రామిక కేంద్రాలకి కావలసిన ఆర్థిక సహాయం ఇదంతా దీనిద్వారా వస్తుంది. శిక్షణకీ, కావలసిన సహాయం పెట్టుబడిసొమ్ములో సగంపైచిలుకు యీ మంత్రిత్వశాఖ గ్రాంటుల రూపంలో ఇస్తోంది. తక్కిన సొమ్ము వడ్డీ లేకుండా ఋణాల రూపంలో యిస్తోంది.

మునుముందుగా రాష్ట్రప్రభుత్వం ఒక సాంకేతిక పథకాన్ని తయారుచేయించి కేంద్ర వాణిజ్య పారిశ్రామిక మంత్రిత్వశాఖ ఆమోదానికి పంపుతుంది. సహకార సంఘం యొక్క మేనేజింగు కమిటీలో సంఘ సేవికలూ, రాష్ట్ర ప్రభుత్వోద్యోగులూ, కేంద్ర ప్రభుత్వోద్యోగులు ఉంటారు. కేంద్ర వాణిజ్య, పారిశ్రామిక మంత్రిత్వశాఖ వీరిని నామినేటు చేస్తుంది. ఈ సహకారసంఘం ద్వారా కేంద్ర మంత్రిత్వశాఖ ఇచ్చేటటువంటి గ్రాంటులూ ఋణాలూ రాష్ట్రప్రభుత్వానికి అందుతాయి.

పటిష్టమైన ఆర్థిక ప్రాతిపదిక లేనిదే సాంఘిక సంక్షేమ పథకాలన్నవి ఏవి గాని ప్రజల్ని ఉత్సాహపరచలేవు. సఫలం కాలేవు. అందుచేతనే కేంద్ర సాంఘిక సంక్షేమ మండలి యీపథకం విషయంలో ఉత్పత్తి కేంద్రాలు అత్యంతమైన ప్రాధాన్యమిచ్చారు. ఇందులో ఉద్దేశ్యం ఏమిటంటే సహకార సంఘాలని ఏర్పరచేటటువంటి స్వచ్ఛంద సేవకులు, యీ పారిశ్రామిక కేంద్రాలలో పనిపాటులు చేసే తల్లులకుగాను శిశుపోషణాలయాలు, బాల, వయోవిద్యాకేంద్రాలలో ఏర్పరుస్తారని ఆశ. ఇటువంటి కార్యకలాపాలకి గాను యీ సంస్థలకి కేంద్ర సాంఘిక సంక్షేమమండలి సొమ్ము గ్రాంటు చేస్తారు. ★



బాలలకు క్రీడా వినోద మందిరాలు

మధ్య ప్రదేశ్‌లో బస్తర్ జిల్లాలో మూరియా జాతి ప్రజలు బాల బాలికల కోసం "గోతుల్" లనే క్రీడా వినోద మందిరాలను నిర్మించడం పరిపాటి. గ్రామంలో ఒక వీధి కొసను వీటిని నిర్మిస్తారు. ఈ మందిరాల చుట్టూ వుండే ఆవరణలో బాల బాలికలు, ఆటలు ఆడుకుంటారు; లేదా నృత్యాలు చేస్తారు.

ఈ క్రీడా వినోద మందిరాలలో 10 ఏళ్ళకు పైబడ్డ అవివాహితులైన బాల బాలికలు రాత్రి భోజనానంతరం సమావేశమవుతారు. కథలు గాథలలో, ఆటలు నృత్యాలతో యిక్కడ కాలక్షేపం చేస్తారు. వీటికి వెళ్ళే బాలుల్ని చెలిక్ లనీ, బాలికల్ని మోతియారీ లనీ అంటారు. వీటికి వయస్సు వచ్చిన ఒక కుర్రవాడు నాయకుడుగా వుంటాడు. బాలబాలికలు పని పాటలకుగాని పొరుగూళ్లకుగాని వెళ్ళేటప్పుడు, క్రీడా వినోదమందిరాలతోను క్రమ శిక్షణ కాపాడటం ఇతని పని, మూరియా గ్రామాలలోని బాల బాలికల శిక్షణకు విద్యకు ఇవి చాలా ఉపయోగ పడుతున్నాయి. ఇక్కడ సాంఘిక వ్యవస్థ, కులాచారాలు, వ్యవసాయ పద్ధతులు మొదలైన వాటిని గూర్చి నేర్చి వారిని సమాజానికి అక్కరకు వచ్చేటట్టుగా చేస్తారు.

సమాజ వికాస కార్యక్రమం క్రింద యీ మందిరాల ద్వారా మేలిరకం వ్యవసాయ విధానములూ, పారిశుద్ధ్యం బాల బాలికలకు నేర్పుతున్నారు. ఇట్టి కొండ జాతికి చెందిన బాల బాలికలు ఒక విందుకోసం ఆకు దొన్నెలు తయారు చేయడం పైచిత్రంలో చూడవచ్చును.



ఆంధ్ర మహిళా సభ

మైలాపూర్ - మద్రాసు

మహిళా విద్యాలయము	: హిందీ కాశీవిశ్వవిద్యాలయపు ఎడ్మిషన్, ఇంటర్మీడియెట్, ఆంధ్ర మెట్రిక్, ఇ.ఎస్.ఎల్.సి., పరీక్షలకు శిక్షణ.
పారిశ్రామిక విద్యాలయము	: కుట్టు, ఎంబ్రాయిడరీ ఊలు అల్లికలు, నూలు వడకుట, చేనేత, అచ్చుకూర్పు, ముద్రణ, బైండింగ్ ఇత్యాది పరిశ్రమలలో గవర్నమెంటు పరీక్షలకు శిక్షణ. బీద విద్యార్థినులకు ఉచితము.
పారిశ్రామిక శిక్షణ కేంద్రము	: 7-వ రోజరీ చర్చిరోడ్డులో ఆంధ్ర మహిళాసభ పారిశ్రామిక భవనములో వస్త్రములపై అద్దకపుపని, మిషనుకుట్టు, మిషను అల్లిక, చేనేత, బుక్‌బైండింగు, ఎంబ్రాయిడరీ మొదలగు పరిశ్రమలలో శిక్షణ ఇవ్వబడుచున్నది.
టెక్నికల్ ఇన్‌స్టిట్యూట్	: స్త్రీలకు టైపు.—గవర్నమెంటు పరీక్షలకు శిక్షణ.
మహిళా మందిరము	: స్త్రీ విద్యార్థినులకు వసతి గృహము.
ఆంధ్ర మహిళ	: స్త్రీలలో విద్యా వ్యాప్తికై స్త్రీలచే నడుపబడుచున్న సచిత్ర మాస పత్రిక
నర్సింగ్ హోమ్	: స్త్రీ శిశు సంరక్షణశాల, ప్రసూతిశాల, ఉచిత వైద్యశాల, కుటుంబ నియంత్రణశాఖ, దంత వైద్యశాఖ—అడయారులో నిర్మించబడినది. భారత ప్రభుత్వ ఆరోగ్య శాఖవారి విధానాన్ని అనుసరించి, సంక్షిప్త నర్స్ ఎయిడ్—మంత్రసాని పనులలో శిక్షణ యివ్వబడుచున్నది.
ముద్రణాలయము	: ఆంధ్ర మహిళా సభ వారిచే స్వంతంగా స్థాపించబడినది. విద్యార్థినులకు అచ్చుకూర్పు, బైండింగ్, ప్రూఫు రీడింగు, మొదలైనవి ఉచితంగా నేర్పబడును.
నాగేశ్వర శిశువిహార్	: పిల్లల విద్యా వినోద కేంద్రం.
వనితా బాలవిహార్	: స్త్రీలకు, పిల్లలకు, పార్కు, ఆటస్థలం.